ఆంధ్రసచిత్రవార

పత్రిక

17-5-63





నిర్మాత డి.మధుసూదనరావు B.A. దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు సంగీతం రాజేశ్వరరావు

శ్రీ సారథీ స్టూడియోస్ హైదరాబాద్ నవయుగ విడుదల



ANUPAMA
అనుపమ చిత్రం
ఈడూ జోడూ
REVATHI
పూర్ణా రిలీజ్
STUDIO SARAGAM.
నిర్మాత: దర్శకుడు: తిలక్
సంగీతం: పెండ్యాల

హార్లిక్స్ చేసే మంచికి ఒక ఉదాహరణ:




మా అబ్బాయిని, కోడలు సీతను చూసి రెండేళ్లు అయిందేమో, వాళ్లను చూడడానికి వస్తు రమ్మని వ్రాసిన ఉత్తరము అందగానే ఎంతో సంతోషించేను. కొన్నాళ్లయినా సుఖంగా కాలక్షేపం అవుతుందనుకొన్నాను. కాని వాళ్ల యింట్లో కాలు పెట్టగానే నా కోర్కెలు పటాపంచలయేయి. సీత పూర్వంలా చురుకుగా లేదు. ఇల్లంతా చిందరవందరగా కనిపించింది. పిల్లలు చింపిరి జుట్టులతో ప్రత్యక్షమయేరు. నాకు యిక్కడా పనిచేయడము తప్పలేదురా భగవంతుడా అనుకొన్నాను!

ఒక రోజున మా అబ్బాయిని పిలిచి అడిగేను "అబ్బాయ్, మన సీతకు ఏమయిందిరా?" వాడు ఏమీ చెప్పలేదు. కాని కొన్ని రోజులు పోయేక సీత నాతో యిలా అంది "అత్తయ్యా, నాకేమీ పాలుపోకుండా ఉంది. ఒంట్లో ఓపిక లేక ఏ పనీ చేసుకోలేకుండా ఉన్నాను. నాకు ఏమి చేయాలో తెలీకుండా ఉంది." పాపం, దాన్ని చూస్తే జాలివేసి "పదమ్మా, నిన్ను డాక్టరు దగ్గరకు తీసుకువెడతాను." అన్నాను.




డాక్టరు దగ్గరకు మేము వెళ్లడము మంచిదే అయింది. ఆయన అన్నీ కనుక్కొని యిలా అన్నారు. "పరవాలేదండి. ఒంట్లో జబ్బు ఏమీ లేదు. ఈమెకు కావలసినంత పోషణ లభించడములేదు. అందుకనే ఈమె త్వరగా అలసిపోతోంది. రోజూ హార్లిక్స్ త్రాగితే బాగుంటుంది."





హార్లిక్స్ త్రాగి కొన్ని వారాల్లో సీత మళ్ళీ ఉత్సాహముగ కనపడింది. గోధుమ పిండి, మాల్టెడ్ బార్లీల పోషణతో కూడిన శ్రేష్ఠమైన డెయిరీ పాలతో హార్లిక్స్ తయారవుతుంది. మా అత్తగారి చిన్నతనమునుండే రోగులకు, రోగమునుండి కోలుకొంటున్న వారికి బలాన్నిచ్చే హార్లిక్స్‌ను డాక్టర్లు వాడమనడము నాకు తెలిసినదే. హార్లిక్స్ తప్పకుండా పనిచేస్తుంది!



హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!


రోజంతా సొగసుగా కనపడుటకు
జనుల అభిమాన నటుడు
సుదేశ్ కుమార్
వేసలిన్
హెయిర్
క్రీమ్
తలకు రాసుకొనును!
Vaseline
TRADE MARK
HAIR
CREAM
CHESEBROUGH-POND'S INC.
NEW YORK — BOMBAY
MADE IN INDIA
మీరు ఫిల్మ్ స్టారులా హాయిగా, సొగసుగా కనపడగలరు!
వేసలిన్ హెయిర్ క్రీమ్ రాసుకొని సుదేశ్ కుమార్ వలె సొగసుగా
కనపడండి! అది తేమ కలిగినది. విటమిన్లు చేర్చబడినది.
మీ శిరస్సును అది చల్లగా, ఆరోగ్యవంతముగా ఉంచుతుంది!
వేసలిన్ హెయిర్ క్రీమ్ — సినీమా స్టార్లు వాడే
కేశ శృంగార సాధనము!
జనుల అభిమాన నటుడు సుదేశ్ కుమార్ జెమినీవారి 'గృహస్థి'
చిత్రములో నటించేరు.
చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

ఉత్తరాలు

ముఖచిత్రం

మా అభిమాన నటుడు 'శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు'గారి ముఖచిత్రం మమ్ములనెంతో ఆనందపరచింది. 'తెరమీద — తెరవెనుక'లో శ్రీమతి సావిత్రిగారిని పరిచయం చేస్తారని ఆశిస్తున్నాము.

అడవి కమల, అడవి కాంత (కలిదిండి)

* * *

తెలుగు—చిత్రసీమ అనుమాన నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావుగారి ముఖచిత్రం అత్యాకర్షణీయంగా ఉన్నది.

హెచ్. రామన్‌గౌడ్ (గుంటకల్)

కథ

శ్రీ న్యాయపతి రాజగోపాలంగారు వ్రాసిన "సత్యం వద(ధ)" అనేకథ చాలా బాగుంది. కానీ, కథ—చివరన నిర్మల ఇన్ని కష్టాలుపడిన సత్యంను "పచ్చి అబద్ధాల—మనిషి" అని చేసుకోనంటుంది. నిజంగానా ? నిజంగాఅయితే పాపం! సత్యం—వధ మమండీ! నా ఈ చిన్న సందేహాన్ని తీరుస్తారా ?

సంకురాత్రి శ్రీనివాసరావు (గుంటూరు)

* * *

గుమ్మడి ముఖచిత్రంగా గల 3—5—63 తేదీ ఆంధ్ర వారపత్రిక చదివాము. అందులో న్యాయపతి రాజగోపాలం గారి "సత్యంవద (ధ)", నాకు చాలా నచ్చింది. కథంతా మంచి సస్పెన్సుతో, డిటెక్టివ్—కథలా ఉంది. కథ చదువుతున్నంతసేపు డిటెక్టివ్—కథ చదువుతున్నట్టే ఫీలయ్యానంటే నమ్మండి. రచయిత గారికి నా అభినందనలు.

బడేటి నాగేశ్వరరావు (పెద్దాపురం)

తెరమీద—తెరవెనుక

ఈ వారం (26—4—63) సంచికలో నా అభిమాన హాస్య నటులు శ్రీ రేలంగి వెంకట్రామయ్య గారి పరిచయం నా కెంతో సంతోషం కలుగ చేసింది. ఫొటోలు చాలా ఆకర్షణీయముగా ఉన్నాయి. పత్రికలో ప్రచురించిన ఫొటో దయతో వారు నాకు పంపించారు. వారికి పత్రిక ద్వారా నా కృతజ్ఞతను తెలియచేసుకుంటున్నాను.

పారుపూడి సుబ్బారాయుడు (రాజోలు)

* * *

హాస్య రసాల పుట్ట—గుబులు గుబులుగా నవ్వు తెప్పించగల నట—హాస్య—చక్రవర్తియైన నా అభిమాన— తప్పు, తప్పు కసా, పిసా, మసా జంబలకిడింబా— పీసు, పీసు మనశ్శాంతి, మనశ్శాంతి అంటూ, కాలుషీటు, షీటు వచ్చినంత కల గాయాలి— నిర్మాణం వద్దు. నాకు ఉన్నది, పలు గురు తిన్నది—ఇవే నాకు తృప్తిపడే నా తిక్క శంకరయ్య జీవితగాథను ప్రచురించినందులకు మీకు నా హృదయపూర్వక అభినందనములు.

వి. గోపాలకృష్ణరావు, ఆర్. బసవరాజ్
(బండిఆత్మకూరు)

"తెరమీద—తెర వెనుక" లో తెలుగు హాస్య నటుడు "రేలంగి"ని పరిచయముచేసినందులకు మీకు మా అభినందనములు. తెలుగు చిత్రాలలో ఇంతటి హాస్య నటుడుండుట మన తెలుగుబిడ్డలకే గర్వింపదగిన విషయము కదా!

పూటుకూరు వెంకట్‌రామారావు (హైదరాబాదు)

వ్యాసం

3—5—63 తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురితమైన వి. యస్. అవధానిగారి "చరిత్రధోరణి" ప్రస్తుతపు రాజకీయాలలో అతిముఖ్యమైన ప్రాథమిక సూత్రాలను విశదము చేస్తున్నది. శ్రీ అవధానిగారు సమదృష్టితో గత రాజకీయ చరిత్రను పరిశీలనచేసి, అందులో ఉత్పన్నమయ్యే ప్రశ్నలకు సూటిగా కమ్యూనిస్టు నాయకుల మాటలద్వారానే సమాధానములు చెప్పినారు.

ఒక ముఖ్యమైన ప్రశ్న— ఇప్పుడు అధికార వర్గములో ఉన్న మన రాజకీయ నాయకులకు ప్రజాస్వామ్యములోను, ఆ విధానములలోను "నిజంగా" నమ్మకము ఉన్నదా ? ఏ విధంగానైనా ప్రజాస్వామ్యమును రక్షించుకోవలెననే ఉద్దేశ్యము ఉన్నదా ?

ప్రజాస్వామ్యమునకు, మార్క్సిజం— కమ్యూనిజంకు ఘర్షణ ఏర్పడిన ఈ సమయములో శ్రీ అవధానిగారి వ్యాసము ఎంతో ముఖ్యమైనది. రాజకీయ నాయకులే గాకుండా, సామాన్య పాఠకులు గూడా నేర్చుకోవలసిన విషయాలు అనేకం ఉన్నవి.

గుళ్ళపల్లి కృష్ణదాసు (తెనాలి)

సీరియల్ కథ

"కుమారి రాణిగారు ఎం. బి. బి. ఎస్. చదువుతున్న మరిదిని ఏకవచన ప్రయోగం ఏ వదిన గారూ చేయరు" అని వ్రాశారు. నాకు పెళ్ళయి నప్పుడు మా మరిదికి 12 ఏళ్ళ వయస్సు. ఇప్పట్లో నాకు పెళ్ళయి 11 సంవత్సరాలు. మా మరిది ఎం. బి. బి. ఎస్. చదువుతున్నాడు. నేను అతనితో ఏకవచనమే ప్రయోగిస్తాను. మా పెద్ద తోటికోడలికి పెళ్ళయినప్పుడు మా వారికి 12 ఏళ్ళు. ఇప్పుడు మా వారు డాక్టర్—39 ఏళ్ళు. కాని, ఆవిడ ఇప్పటికీ రా బాబూ, కూచో బాబూ అనే అంటారు. మామూలుగా పెళ్ళయినప్పుడు చిన్నగా ఉన్న మరదులను ఏకవచనముతోనే పలుకుతారు. పెళ్ళప్పటికి మరిది పెద్దవాడయితే బహువచనం ప్రయోగిస్తారు అని కుమారి రాణిగారిని గమనించ కోరుతాను. అందరూ నాతో ఏకీభవిస్తారని ఆశిస్తాను."

ఒక పాఠకురాలు.

* * *

26—4—63 ఉత్తరాలలో కుమారి రాణి కళ్యాణిగార్ని క్రిటిసైజు చేశారు డైలాగ్సువద్ద. బహుశా వారికి అనుభవంలేదు కాబోలు. 5, 6 గురు అన్నదమ్ములున్న పెద్ద ఇళ్ళలో పెద్ద వదిన చిన్న మరిదిని చాల వయస్సు తేడా ఉంటే, పేరు పెట్టి ముద్దుగా ఒరే! బాబూ అనుటకద్దు. మా వదినకు నాకు 18 ఏండ్లు తేడా(ట). ఆవిడ కాపరానికి వచ్చిన సంవత్సరం పుట్టాను. అప్పుడు నన్ను పెంచి పెద్ద చేసింది. ఒరే! అని పిలవడం తప్పా!

రామకృష్ణ. వి. (దక్షిణ విజయపురి టౌన్) ★

బొంబాయి సినిమా తారల వ్యాసాలు త్వరలో ప్రారంభం!

ఆక్సిలరీ నర్సు-మిడ్‌వైఫ్స్ శిక్షణ

భారత ప్రభుత్వముచే, కమ్యూనిటి డెవలప్‌మెంటు ప్రోగ్రాము క్రింద ప్రతిపాదింపబడి, ఆంధ్ర మహిళా సభ, నర్సింగ్ హోమ్, మద్రాసు-28నందు తెలుగులో బోధింపబడు రెండు యేండ్ల ఆక్సిలరీ నర్సు—మిడ్ వైఫ్స్ శిక్షణ కోర్సునందు ప్రవేశము గోరు వారినుండి నిర్ణీత ఫారములో స్త్రీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. నెలకు రు. 60 స్టయిఫండ్ ఇవ్వబడును. అర్హతలు· III వ ఫారము పరీక్ష అయి వుండవలెను. తేదీ 31-7-1963 నాటికి 17 యేండ్లు నిండియుండాలి/35 ఏండ్లకు పైబడి వుండరాదు. ప్రాస్పెక్టస్ మరియు నిర్ణీత దరఖాస్తు ఫారము కావలసినవారు మెడికల్ సూపరింటెండెంటు, ఆంధ్ర మహిళా సభ నర్సింగ్ హోమ్, మద్రాసు-28.వారినుండి సెట్టు ఒకటికి రు. 2/- ఎం. ఓ. ద్వారా చెల్లించి పొందవలెను. నిర్ణీత ఫారములో దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరుతేదీ 30-6-1963

షరా: 1—7—1963 తేదీనగాని ఆ తర్వాతగాని నిర్ణీత ఫారములో దరఖాస్తులు పంపినా గమనింపబడవు.

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 17—5—63
శోభకృన్నామ సం॥ వైశాఖమాసం॥ బహుళ॥ అష్టమి
సంపుటము : 55 సంచిక : 37
స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా : రూ. 13.00 ఇతర దేశాలు : ఓడమీద Sea Mail రు. 20.00. (విమానం ద్వారా (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా 135.00.)

విడిప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13-0-0.

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1



నవ వధువు రాజసులోచన. ఫొటో: (ప్రభాకర్)

మనలో మాట

పోయినవారం శ్రీమతి సావిత్రి గణేశన్ గురించిన 'తెరమీద - తెర వెనుక' వ్యాసంలో ఒక బొమ్మ



బదులు మరొక బొమ్మ ముద్రించటం జరిగింది! తప్పిపోయిన బొమ్మ ఈ పేజీలోనే వేస్తున్నాము...

* * *

'నా అనుభవంలో కెల్లా పెద్ద పరిశోధన' వ్యాసాలు ఈ వారం తిరిగి ప్రారంభం అవుతున్నాయి.

* * *

రూపాలలోనే నామాలు కనిపించే 'శీర్షిక' ఒకటి ఈ సంచికలో ప్రారంభిస్తున్నాము - 9 వ పేజి చూడండి! ప్రతి వారం ఒక తెలుగు సినిమాతార 'నామం' కల 'రూపం' వేస్తాము...

* * *

చాలామంది రచయితలు తమ రచనలతో సరియైన చిరునామాలు పంపకపోవటంవల్ల పత్రిక కాపీలు సక్రమంగా అందించే అవకాశం కలగటం లేదు. రచనల వెనుక ప్రక్కన వారైన చిరునామా ఉన్నప్పుడే రచనలను ప్రచురణకు తీసుకోనటానికి వీలౌతుందని గమనించ గోరుతున్నాము.

* * *

చాలామంది పాఠకులు రచయితల చిరునామాలు తెల్పమని ఉత్తరాలు వ్రాస్తున్నారు. చిరునామాలు తెల్పుటకు వీలుపడదు. కనుక, 'కేరాఫ్' మా చిరునామాకు పంపితే వాటిని రచయితలకు త్రిప్పి పంపుతాము.

* * *

కొన్ని అనివార్యకారణాల వల్ల ముఖచిత్ర పోటీ ఫలితాలు 24-5-53 సంచికమీద ప్రచురించటం లేదు. ఎప్పుడు ప్రచురించేది తర్వాత తెలియ పరుస్తాము. పాఠకులు ఈ మార్పును గమనించ గోరుతున్నాము. ★

విషయానుక్రమణిక

మండు వేసవి పగటి కలలు



రక్షణ చర్యల పేరుతో దుబారా:
పనికిమించి పెరుగుతున్న కేంద్ర సచివాలయం

శ్రీ కృష్ణ

పార్లమెంటు బడ్జటు సమావేశం ఇప్పుడిప్పుడే చిన్నగా ముగింపుకు వస్తున్నది. నిర్బంధ పొదుపుబిల్లు, అధికారభాషబిల్లు ఈ సమావేశంలో ముఖ్యాంశాలు.

కాంగ్రెస్‌లోని సభ్యులుకూడా పలువురు ఆక్షేపిస్తున్నా, ప్రభుత్వం నిర్బంధపు పొదుపును ప్రవేశపెట్టటం నిజంగా విచారించతగ్గ విషయం. మొండితనం, దురుసుతనం మాత్రమేగాక, ప్రజల సాధక బాధకాల విషయంలోకాంగ్రెసు మంత్రులు పెడమొహం పెట్టటం ప్రస్తుత ప్రభుత్వానికి లక్షణాలైపోయాయి. తన జాతి—స్వేచ్ఛను కాపాడుకోటానికి ఏలాంటి త్యాగానికైనా వెనుదీయదని భారతదేశం ఏనాడో ఋజువుచేసింది. కానీ, ఈనాడు భారత స్వాతంత్ర్య సంరక్షణ పేరుతో ఎన్నో కోట్ల ప్రజాధనాన్ని దుబారా చేయుటం జరుగుతున్నది!

ఒక విషయాన్ని ఉదాహరణగా తీసుకుందాం. మద్యనిషేధం విషయమై ఒక సంఘాన్ని ప్రభుత్వం నియమించింది. మద్యనిషేధాన్ని బలపరచటం కాకుండ, మద్యనిషేధం ఎందుకు విఫలమైందన్న విషయాన్ని చర్చించేందుకుట ఈ సంఘాన్ని నియమించింది! ఒకప్రక్క ప్రభుత్వం గ్రంథాలయ భవనాల నిర్మాణంకోసం ఉదారుల పైపు అర్రులు చాస్తూఉంటే, ఇంకో ప్రక్కన సాంఘిక సేవాసంస్థ (సోషల్ సర్వీస్ బోర్డు) తన కలాపాలకు సాలీనా రు 10 కోట్లకు తక్కువ కాకుండ ఖర్చు పెడ్తున్నది. ఇంకో అతి ముఖ్యమయిన విషయం సమాజాభివృద్ధిశాఖ అనే ఐరావతం తన పని మర్చిపోయి, శ్రీ యస్. కె. డే. నాయకత్వంలో గ్రామ రక్షక దళాలు ఏర్పరచటంలో మునిగి తేలుతోంది. ఇదంతా కథలో ఒక భాగం.

ఇంక రెండో భాగమేమిటయ్యా అంటే, ఊరికే ఉబ్బిపోతున్న సచివాలయం. 1937లో భారత ప్రభుత్వంలో వో శాఖ ఉండేది. 'ఆరోగ్య, భూ, విద్యాశాఖ,' అనేవాళ్ళు దాన్ని. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, అటవీ వనరులు, విదేశాల్లోని భారతీయుల వ్యవహారాలు ఈ శాఖ చూసేది. దీనికి ఒక సభ్యుడు, ఒక కార్యదర్శి, ఇద్దరు సంయుక్త కార్యదర్శులు, కొంత సిబ్బంది ఉండేవాళ్ళు. మరి ఈనాడు వ్యవసాయానికి ఓ శాఖ, కాబినెట్ హోదా మంత్రి, సహాయమంత్రి ఉన్నారు. నీటివనరుల, (ఇరిగేషన్)కు వేరే శాఖ, ఓ కాబినెట్ మంత్రి, సహాయమంత్రి ఉన్నారు. సమాజ వికాసాభివృద్ధి, పంచాయతీరాజ్‌లు ఇంకో సహాయమంత్రి చేతుల్లో ఉన్నాయి! ఇంకా ఆరోగ్యశాఖను సురక్షితం చేసేందుకు ఓ సహాయమంత్రి, ఉపమంత్రి ఉండనే ఉన్నారు. విద్యా, సాంస్కృతిక సంబంధాల పరిశీలనకై ఇద్దరు కాబినెట్ మంత్రులు పనిచేస్తున్నారు. ఆఖరికి, మునిసిపాలిటీలు నిర్వహించాల్సిన ప్రాథమిక విద్యకోసం కూడా కేంద్రమంత్రి వర్గంలో ఓ ఉపశాఖ, సిబ్బంది!

'పొదుపు' బాజా వాయించేకన్నా, కేంద్ర ప్రభుత్వంలోని మూడోవంతు జనాన్ని తగ్గిస్తే, చాలా డబ్బు మిగలటమేగాక పరిపాలనా సామర్థ్యం కూడా పెరుగుతుంది. అయితే ఇలాంటి పథకం వల్ల రెండు పెద్ద ఇబ్బందులున్నాయి.ఒకటి నిరుద్యోగ సమస్య పెరగటం; రెండోది, ఇలాంటి పథకం అనుసరిస్తే, నిరుద్యోగ నివారణలో తన లక్ష్యాన్ని చేరుకో గలిగానని శ్రీ గుల్జారీలాల్‌నందా గొప్పలు చెప్పుకోటానికి వీలుండదు!

ప్రభుత్వంలో పాటవం తగ్గిపోవటానికి శ్రీ లాలాజీ గుల్జారీలాల్‌నందాయే కారణమని చెప్పాలి. సచివాలయాల తృతీయ శ్రేణి ఉద్యోగుల నియామకానికి ఏదో పరీక్షలో ఉత్తీర్ణతే అర్హతగా కాక, 'ఎంప్లాయిమెంటు'ఎక్స్‌ఛేంజిద్వారా జరుగుతున్నాయి. ఇక ఈ 'యెక్స్‌ఛేంజీల' విషయం కూడా అలాగే ఉంది. వీళ్ళు అర్హతలను బట్టి ఉద్యోగాలను నిర్ణయించరు. ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజీ వాళ్ళ ఉద్యోగాలకు సిఫార్సు చేయడం వ్యక్తుల శక్తినిబట్టి కాదు; వరుసవారీగా జరుగుతుందా పని.

సెక్రటేరియట్ గుమాస్తాల్లో వార్తా పత్రికలను కూడా సరిగా చదవటం రానివారు చాలా మంది ఉన్నారు. అయితే మన దేశానికి విరివిగా వచ్చే విదేశీ ప్రతినిధులను అతిథులనూ ఆహ్వానించడానికి అవసరంగా అటూ ఇటూ బారులుతీరి నిల్చునే ప్రేక్షక సమూహంగా వీరు బాగా ఉపయోగపడతారు.

వాస్తవానికి గౌరవనీయులైన విదేశీ ప్రతినిధులు ఎక్కువగా వస్తూంటారు. ఆరోజుల్లో ఇంచుమించు ఈ ప్రభుత్వోద్యోగు లందరికీ సగం సగం శలవుగానే గడుస్తుంది. వీళ్ళ అటూ ఇటూ బారులుగానిలబడి అతిథిని ఆహ్వానించాలిగా మరి! ఆ విధంగా మన దేశం హోదానే పెంచుతున్నారు వీళ్ళు.

గాంధీయిజం పేరు చెప్పుకునే మంత్రిసత్తముల బ్రతుకులీరు, కార్యకలాపాల తెన్నూ గమనిస్తే, ఆ మహాత్ముడి ఆత్మ ఆక్రోశిస్తుందనే చెప్పాలి. వీరి విద్యుత్ బిల్లు, నీటి ఖర్చూ పెరగడం—మాట అటుంచి వీరికి తల ఒక్కంటికి ఒక బలగమంత సిబ్బంది ఉంటారు. ప్రయివేట్ సెక్రటరీలు, అసిస్టెంటులు మొదలగు బృందం ఒక్కొక్క మంత్రికి ఒక్కొక్క బలగమంత ఉంటుంది. పైగా ఈ బృందమంతా ఇళ్లల్లో సైతం టెలిఫోను ఉంచుకోగాని, గడపలేరు.

ఇక కారుల సంగతి. ఈ మంత్రి సత్తములవారి బలగానికి గల కారుల—కారు సాధారణంగా మంత్రిగారి కారు—డ్రైవరుగారి బంధువులను రైలుబండికి అందించడానికి ఉపయోగిస్తాయి. మంత్రుల పర్యటనకు హద్దూ, వారి టెలిఫోను ట్రంక్‌కాల్స్‌కి పద్దూ మితంగాలేదు.

ఈ ఔదార్య మూర్తులు, త్యాగధనులు, దేశంలోని సామాన్య ప్రజను "మీరు మీ జీవన ప్రమాణాన్ని తగ్గించుకుని, దైనందిన అవసరాలను వదలుకొని, చైనా దురాక్రమణ నెదుర్కొనవల్సింది అని కోరుతారు!

ఈ బిల్లును బలపరుస్తూ అటార్నీ జెనర శ్రీ దఫ్తరీ లోక్‌సభలో చెప్పినది ఎవరి తలకీ గా మనసుకు గాని ఎక్కనేలేదు. ఆయన న్యాయశా ప్రసక్తిని ఈ విషయంలోనికి తేనేలేదు. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమనే వాదానికి ఎక్కువ బల ఇచ్చి వాదించిన శ్రీ ఏ. కే. జెయిన్, ఈ యంలో సుప్రీంకోర్టులో దావా—వేస్తారని కూ అనుకుంటున్నారు.

* * *

అధికారభాష ఐన హిందీబిల్లు హిందీ భాషేత పాలిట వారికి యిచ్చిన వాగ్దానాల నెత్తిన గొ పెట్టు—ముఖ్యంగా ప్రధానమంత్రి ప్రసంగం ఆయన పార్లమెంటులో ఇన్నాళ్ళ వ్యక్తిగత

—51 వ పేజీ చూ

సరాగమాల

వి ఎ కె రంగారావు

ఖా...కులకు అప్పారావు : పులివెందుల బ్రహ్మచారి—త్రయం: "సీతారామ కల్యాణం"లో "కౌసల్యా సుప్రజా రామం," "లక్ష్మీ క్షీరసముద్రరాజ తనయా" శ్లోకాలు పాడినది ఎమ్మెస్ రామారావు. ఆ రికార్డు నంబరు N 69638. "భక్త రామదాసు"లో మహమ్మద్ రఫీ పాడిన కబీర్ హిందీ భజనలే విడుదలైనవి. వాటి నంబర్లు N 69439–40–41. వీటికి వరుసలు చేసింది అశ్వత్థామ. నాగయ్య రామదాసుగా పాడిన పాటలు ఇంకా రాలేదు. చిత్రం త్వరలో విడుదల కానున్నది కాన రికార్డులూ త్వరలోనే వస్తాయని ఆశిద్దాము. నాగయ్య తమ స్వంత కంఠంతో పాడిన పాట 'సవాలు' లోనిది, విన్నారా ?

పిఠాపురం రాం, శ్యాం ఎండ్ రత్నాకు : మీ మొదటి ప్రశ్నకు సమాధానం ఇంతకు ముందే ఇచ్చాను. 'బండరాముడు'లోని 'రాధామోహన' అనే రికార్డు కాన్సిలయింది.

జగపతినగరం భానుమతిగారికి : మీరు వ్రాసిన ప్రశ్నలన్నిటికి పత్రికా ముఖాన జవాబివ్వడం సాధ్యం కాని పని. వేరే వ్రాసి యిరవై అయిదు నయా పైసల తపాలాబిళ్ళలు జతపరిచితే నేరుగా మీకే వ్రాయటానికి వీలవుతుంది.

కర్నూలు యామినీ సరస్వతిగారి సందేహాలు . "మనసే నందన వనమే" పాటలో మొదట్లో అదే పాట లీలగా వినపడటం రికార్డింగ్ దోషమే. "విప్రనారాయణ"లో శ్లోకాలు చదివింది రాజా. భానుమతి నిజంగా ఆ చిత్రానికి నేపథ్య సంగీతం నిర్వహించిందా అని వ్రాశారు. త్రిభాషా చిత్రానికి దర్శకత్వం వహించగా — లేనిది, 'చక్రపాణి' చిత్రానికి స్వయాన వరసలు కూర్చగా — లేనిది, అనుపమమైన శైలిలో స్వరరచనలు సాగించగా లేనిది, పద్మావతే ప్రాణం పోసుకొని వచ్చినట్లుగా "నా విరహ తవ దీనా" పాడగా—లేనిది, లకుమే లాస్యం చేసినట్లుగా "పిలచిన బిగువటరా"కు అభినయం చేయగా—లేనిది, ఈ అనుమానం ఇంత చిన్న విషయంలో మీకు ఎందుకు వచ్చింది ? మీకు రావలసిన సందేహం అదికాదు. భానుమతి తలిస్తే చేయలేని పనంటూ ఒకటి ఉంటుందా అని సందేహించండి. ఆమె మనస్సుపెట్టి సాధించలేనిది ఒకటి ఉంటుందా అని అనుమానించండి. అంతే గాని, నేపథ్య సంగీతం గురించికాదు.

విశాఖపట్టణం నుంచి కె. వి. ఎ. నాయుడుగారు ఈ విధంగా వ్రాశారు : కొటేషన్లలో ఉన్న వాక్యాలు వారివి. తరువాత మన్నవి నావి.

"విజయవాడ పద్మావతిగారికి మీరిచ్చిన సమాధానం శోచనీయంగా ఉంది ! ప్రారంభంలో అతి వినయం నటించి తుదకు దర్పం, దాంబికం, పెరిగించి, ముగించారు. ఆ సమాధానంలో గర్వం తొంగి చూస్తోంది. (?)...!" నాకున్న గర్వం దేని గురించి అయిఉంటుందని మీ ఉద్దేశం ? మంచి పాటకుడినా, చక్కని సంగీత — దర్శకుడినా ? ఆ రెండు పనులు నా చేతకానివే. మరొక దాని యందు నాకు గర్వముండినా, ఆ ప్రసక్తి సమాధానంలో అప్రస్తుతమే అవుతుంది కదా ?

"ఒక పాటలో అశ్లీలత ధ్వనిస్తే, అది స్వరకారుని దోష మెందుకవుతుంది ? అది రచయిత దోషం." ఆ మాట నేనూ ఒప్పుకుంటాను. "ఆ తప్పులన్నీ పాడేవారికే అంటగట్టటం అన్యాయం" అన్ని తప్పులూ నేను వారికే అంటగట్ట ప్రయత్నించా ననుకోవటం కేవలం మీ భ్రమ. నేను వారికి అంటగట్టిన దోషం గాయకులుగా వారి కుండవలసిన బాధ్యతను వారు మరిచారనే. "పద్మశ్రీ బిరుదు పొందిన శ్రీద్వారంవారు 'అప్పప్పు నోడివప్పు' వయొలిన్‌లో వినిపించటం నేను స్వయంగా విన్నాను. ఆయన చేతిలో ఆపాట స్వచ్ఛమైన అక్షరాలు పలుకుతుంటే ఊగిపోని శ్రోతలుండరు ! మీ నిర్ణయం ప్రకారం చూస్తే, ఆయన విద్వాంసుడు కాదనటానికి మీరూ సిద్ధంగానే ఉన్నట్లున్నారు." శ్రోతలు ఊగింది ఆ పాట స్వచ్ఛమైన మాటలకని మీ ఉద్దేశం. వారు మెచ్చింది శ్రీద్వారం నాయుడుగారి స్వర మాధురినని నా ఊహ. అదీగాక 'మరు వేలి తెలియంచరా' అను జావళికి భరతశాస్త్ర ప్రకారం తగిన ముద్రలు చూపి అభినయం పట్టవచ్చును. అంత మాత్రాన రతిక్రీడ రంగస్థలంపై జరగవచ్చునా మీ అభిప్రాయం ? లేకపోతే నోటి మాటల వినబడే పాటకు, వాయులీనంపై వినవచ్చే స్వర పల్లవికీ సామ్యం చూపారు.

"మీకు తెలియదేమో గాని, మొదటి తెలుగువారూ బూతుపాటలు పాడారు ! అది సత్యనిజం. పేర్లూ నంబర్లూ చెప్పటం నా వృత్తి కాదు కాని, సాక్షాత్తూ ఘంటసాల—వారినే అడిగి చూడండి. నిజం మీకే తెలుస్తుంది." ఆరోపణ చేసింది మీరే కనుక ఆ నేరాన్ని రుజువు—చేసే బాధ్యతకూడా మీ మీదనే ఉంటుంది. నంబర్లు యిచ్చే వృత్తి నాది కాదని మీరనటం ఈ బాధ్యతను తప్పించుకోవటమే అవుతుంది. రుజువులు చేయలేని ఆరోపణలు చేయటం నా వృత్తి కాదు.

"మరో విషయం: తెల్లవారితే సినీ పత్రికను బూతులపర్వ దొంబారాలాడుతుంది. అది చదివితే గ్రంథం వ్రాయొచ్చు." సినీ పత్రికను గురించి చాలా తక్కువ తెలిసినవారూ, 'విష్‌ఫుల్ థింకింగ్' మనస్తత్వం ఉన్నవారూ సాధారణంగా అనే మాటలివి. మీవంటి సామాన్యులనదగ్గవి కావు. అయినా ఈ విషయానికీ, నేను వ్రాసినదానికీ యేమిటి లింకు ?



'కానిస్టేబుల్ కూతురు'లో కాంతారావు, కొత్తనటి జయలలిత.

"ఫలానావారు ఫలానా బూతపాటు పాడారు— కనుక చెడ్డవారు అని యెప్పుడూ అనుకోకండి." ఆ సంగతి నాకు తెలుసన్న సంగతి; మీకూ తెలిసేది పద్మావతిగారికి నేనిచ్చిన సమాధానం జాగ్రత్తగా చదివి ఉంటే; అర్థం చేసుకొని ఉంటే. "ఎదుటి వ్యక్తిని కించపరచే ఉద్దేశం మనలోనుండి తొలగి పోలేదనే మాట అప్పుడప్పుడూ ఇలా రూపందాల్చి కనుపిస్తున్నది. ఇది అందరకు తలవంపు తెస్తుంది." మీ సంగతేమో కాని, నా రచనలు నాకు తలవంపులు తేలేదు. నేను విమర్శించిన రెండవ తెగ—వారికే, మీరు తెలుసుకోవాలనే కోర్కె ఉంటే, నేరుగా వ్రాసి కనుక్కోండి. వారి సహృదయతతో బాటు, నా సద్విమర్శనా దృష్టి, నా నిష్పక్షపాతం, మీకే తెలియవచ్చును.

* * *

కె. ఎస్. రాశి పేరు మీలో ఒకరుకూడ విని ఉండరనే నా అంచనా. త్వరలోనే ఆ పేరు మీకు సుపరిచితం కాబోతున్నదని కూడ నా అంచనా. రాశి నేపథ్య గాయకులు. 1945 నుంచి 52 దాకా బొంబాయి సినిమా పరిశ్రమలో ఉన్నవారు. అప్పట్లో పండిట్ హనుమాన్ ప్రసాద్ సంగీత దర్శకత్వంలో "జీనా సీఖో," "భక్త ప్రహ్లాద", తక్కిన సంగీత దర్శకుల అధ్వర్యాన "పరివర్తన" "షో హ్రత్", "జాసూస్", "నా ముమ్కిన్", "హమారీ కిస్మత్", "సిప్కియా" "ఖోర్ భఖా" చిత్రాలలో పాడారు. వారి పాటలలో మిక్కిలి ప్రజాదరణ పొందినవి రెండు యుగళ గీతాలు. "సిప్కియా"లో ఈ నాటి మోటా తార ఉమాదేవితో పాడిన దొకటి. "దో భాయ్" చిత్రంలో గీతాదత్‌తో పాడిన దొకటి. ఈ రెండవదానికి సంగీత రచన చేసింది ఎస్డి వర్మన్. కీర్తిశేషులు అమియ చక్రవర్తి చిత్రాలు "పతిత" "దాగ్" లలో చిన్నచిన్న భూమికలను కూడా వీరు ధరించారు.

52 లో అవసరార్థం వరంగల్ వెళ్లటం, పదేళ్లపాటు అక్కడే ఉండిపోవటం జరిగింది. ఈ మధ్యనే మద్రాసు వచ్చారు. కొలంబియా కంపెనీ రెండు తెలుగు—ఖవాలీలు దాశరధి రచనలు, పాడారు. వీటికి ఎస్.రాజేశ్వరరావు వాద్యగోష్ఠి అమర్చారు. ఆ రికార్డు త్వరలోనే విడుదల కాగానే విపులంగా సమీక్షిస్తాను.

* * *

"కొంచెము తలపై పింఛము కదిలినా, పంచభూతములు ప్రపంచమంతా సంచలించునని పజ్ఞనులందురు" అనే చరణం ఒక పాత ప్రఖ్యాత సినిమాగీతం లోనిది. ఆ పాట పల్లవి ఏమిటి ? పాడిన దెవరు ? పాత్ర పేరేమిటి ? సంగీతం ఎవరు నిర్వహించారు ?

స్వర సమీక్ష

ఈడూ— జోడూ జి. ఇ 35337

"ఇదేమి లాహిరి" వినండి. విన్న తరువాత ఈ ప్రశ్నకు జవాబివ్వండి. ఈ పాట ఇంత అందంగా ఉన్నందుకు కారణం "కోరుకున్న చిన్నదాని నవ్వులా కోటికోటి పరిమళాల పువ్వులా" ఊరిస్తున్న పెండ్యాల వరుస, వాద్యరచనల మేళవింపా ? "చిన్ననాటి సన్నజాజి చెలిమిలా కన్నులందు దాచుకున్న కలిమిలా" అనురాగా లందిస్తున్న సుశీల ఘంటసాలల కంఠాల కలయికా ? "రామచిలుక పలికిన ప్రేమ మనుకులా, కొసరి—కొసరే కన్నెపడుచు పిలుపులా" మనసులు దోచుకుంటున్న ఆరుద్ర రచనా ? ఈ ప్రశ్నకు జవాబు చెప్పగలాడు నిజాన మొనగాడు. నన్నడిగితే ఈ కళాకారులందరికీ, శ్రోతలకు ఇంత చక్కని బహుమతి ఇచ్చినందుకు ప్రతిఫలంగా ఈ పాటను హృదంతరాళాలలో దాచేసుకోవాలి. ఈ కళాదేవతలకు మనం పట్టగలిగే ఆరవి హారతి అదే. ఈ పాట రాణింపుకి రికార్డింగ్ సొంపుగా కూడా తోడ్పడింది.

పై పాటకు పూర్తిగా విరుద్ధమైన పాట రెండవ ప్రక్కనున్న "పంచర్"పాట పాడింది శ్రీనివాస్ బృందం. పై పాట వినకుండా, ఈ పాట వింటే తమాషాగానే ఉంది; ఆరుద్ర రచనే. అందరిపైనా విట్ను హిట్లు ! వర్తించేవార హో రుద్రా ! అనుకొనక మానరు. ★

నా మ రూ పా లు - 1



పై రూపం జాగ్రత్తగా చూస్తే అందులోని వ్యక్తి నామం-అంటే పేరు-కూడా కనిపిస్తుంది. స్టిల్ 'వారసత్వం' చిత్రం లోనిది వ్యక్తి ఎవరో వేరే వ్రాయనక్కర లేదు.....

వ దం తు ల ను వి న కం డి
వ దం తు ల ను ప్ర చా రం చే య కం డి

అవీ - ఇవీ - అన్నీ

రాజలక్ష్మి చిత్రం

ముసుగు—మనిషిని చంపాము కదా ! ఇక మన శక్తికి తిరుగు లేదని ప్రగల్భాలు పలుకుతుంటాడు శూరసింహుడు. హఠాత్తుగా ముసుగు—మనిషి ప్రత్యక్ష మవుతాడు. శూరసింహుని అనుచరులు షాక్ చెందుతారు. వా రందరినీ శూరసింహునితో సహా ముసుగు మనిషి మెత్తగా చితుకకొట్టాడు. సాళువ వీరనాయకుని ఎందుకు చంపించావని శూరసింహుణ్ణి ముసుగు మనిషి అడుగుతాడు. నే చంపించ లేదని సమాధాన మిస్తాడు శూరసింహుడు. "సర్వే నివే అని ఋజువైన రోజున నడివీధిలో కుక్కను చంపినట్లు చంపుతానని ప్రతిజ్ఞ చేసి వెళ్ళిపోతాడు ముసుగు—మనిషి.

ముసుగు మనిషిగా ఎన్. టి. రామారావు, శూర సింహుడుగా రాజనాల నటించిన ఈ సన్నివేశం రాజలక్ష్మివారి తాజా చిత్రం వీర శృంగార జానపద చిత్రంలోనిది. వాహినీ స్టూడియోలో వేయబడ్డ శూరసింహుని భవంతిసెట్టులో ఈ సన్నివేశం చిత్రీకరించబడ్డది. ఇంకా ఈచిత్రంలో గుమ్మడి, కృష్ణకుమారి, మీనాకుమారి మొదలగు వారు నటిస్తున్నారు.

నిర్మాతలు : సుదరులాల్ నహతా, డూండీ; దర్శకుడు : బి. విఠలాచార్య; రచన : మహారధి; సంగీతం: ఘంటసాల; కెమేరా: రవికాంత్.

కానిస్టేబుల్ కూతురు

చిత్రకళావారి "కానిస్టేబుల్ కూతురు" పిక్చరు పూర్తి కావస్తోంది. కానిస్టేబుల్ ధర్మయ్య—ఇల్లు

53—వ పేజీ చూడండి



"పెంచిన ప్రేమ" లో జానకి

కథ కాని కథ

మీ గొడుగు వయస్సెంత?

మా ఇంటి ప్రక్కన ఆనంద్ అనే అబ్బాయి ఉన్నాడు వాడికి 8 సంవత్సరాలుంటాయి. ఎప్పుడూ మాఇంట్లోనే ఆడుకుంటుంటాడు. అవతారం మాత్రం వామనావతారమే. ఒకరోజు మా ఇంటికి మాకు తెలిసి నాయనొకరొచ్చారు. మా ఇంట్లో ఆ అబ్బాయిని ఎప్పుడూ చూడలేదు కాబట్టి ఆ అబ్బాయి ఎవరని అడిగాడాయన. నేను మా పక్కింటివారబ్బాయని చెప్పాను. ఆయన 'నీ పేరేమి' టని అబ్బాయిని పలకరించాడు. వాడు "ఆనంద్" అని గట్టిగా చెప్పాడు. "నీవు ఏ క్లాసు చదువుతున్నా"వని ఆయన మరి అడిగెను. "నాల్గవ తరగతి" అని జవాబిచ్చాడు ఆఅబ్బాయి. ఆయనఆశ్చర్య పోతూ, "నీ వయస్సెంత?" అని అడిగాడు. "ఎనిమి దేండ్లు" అని జవాబిచ్చాడు నసుగుతూ. "అయితే నీవు నా గొడుగు ఎత్తుకూడా లేవే"అన్నాడాయన. ఆ అబ్బాయి తడుముకోకుండా 'మీగొడుగువయస్సెంత?' అని అన్నాడు. వాని ప్రశ్న విని మేము నవ్వలేకుండా ఉండలేక పోయాము. ఆ అబ్బాయి మాత్రం బిక్క—మొగం—పెట్టి మా వైపు చూచాడు.

బి. జగన్నాథరావు (రాజపాళెం)

* * *

కాలు గిచ్చు


దసరా పండుగలకు మా అన్నయ్య, వదినా బిడ్డలు తాడిపత్రినుంచి వచ్చారు. ఇంకా వారు గడప త్రొక్కుతుండగనే మా అక్కయ్య కొడుకు మెదురేగి, "మామయ్యా, ముక్కాలు గిచ్చులో అర్ధ గిచ్చుపోతే ఎంత?"అంటూ చిలిపిప్రశ్న వేశాడు. అన్నయ్యపరధ్యానంలోనో లేక తెలియకనో, "కాలు గిచ్చురా!"అంటూ సమాధానం చెప్పుతుండగనే, చిట్టి తమ్ముడు గట్టిగా తొడగిచ్చివేశాడు. అన్నయ్య 'అమ్మయ్యో' అన్నాడు. ప్రయాణిక బడలిక ఎక్కడో పారిపోయింది. మేమంతా మా చిట్టి తమ్ముడి తెలివికి విరగబడి నవ్వాము.

పి. వి. కృష్ణ (ధర్మవరం)

కందకు లేని దురద...

అవి నేను మూడవ ఫారం చదువుతున్న రోజులు. నైజాం స్టేటులో బళ్ళల్లో చదువుఅంతా ఉర్దూభాష ద్వారా ఉండేది. మా తరగతికి క్రొత్తగా ఒక సాయిబుగారు మాస్టారుగా వచ్చారు. వారిది బందరు. ఆయనకి తెలుగులో మాట్లాడాలని ఉబలాటంగాఉండేది. ఒకరోజున ఒక సందర్భంలో ఈ క్రింది సామెత ఉపయోగించారు : "కందకు లేని దురద పెండ్లానికి ఎందుకు"అన్నారు. నాకు బోధపడలేదు. "కందకు, పెళ్లానికి ఏమి సంబంధం అండి" అని అడిగాను అందుకు ఆయన "అరే, వందుకునే పెండ్లమయ్యా"అన్నారు. కాసేపు ఆలోచించి "ఒహో, పెండలమా సార్" అన్నా. "అదే; అదే పెడ్లం" అన్నాడు. అప్పుడు తరగతిలో ఉన్న ఇతర విద్యార్థులకు అర్థమయి గొల్లుమన్నారు. ఇప్పటికీ కూడా ఆయన కళపడ్డప్పుడు "మూడవ ఫారం పెండ్లాం సంగతి గుర్తుందా సార్" అంటూఉంటాను.

ఇ. రామారావు (హైదరాబాదు) ★



తామర కొలను

కన్నడమూలం: త్రివేణి
అనువాదం: శర్వాణి

జరిగిన కథ

ఆఫీస్ ఉద్యోగి కృష్ణమూర్తి, అతని తమ్ముడు రమేశ్ వైద్యవిద్యార్థి. భార్యపేరు శాంత. బాగా పెరిగిన చనువువల్ల రమేశ్ వదిన శాంతను వేళాకోళం చేయటం, కపటంలేని దురుసుతనంతో కూడిన అతని మాటలకు శాంత ఒక్కొక్కప్పుడు నొచ్చుకోవటం అలవాటు. శాంతకు తలనొప్పి బాధకలుగుతుంది. ఎన్నిమందు లిచ్చినా తగ్గదు. చివరికి ఆమె ఆస్పత్రిలో మరణిస్తుంది. రమేశ్ పిచ్చిపట్టినంతగా ఆవేదన పొందుతాడు.

6

"ఈ అలవాటు ఎప్పటినుండి?"

"ఏదో చికాగ్గా ఉన్నపుడు మాత్రమే."

"సరే గానీ, ఇహ లే వెడదాం" అంటూ బలవంతాన రమేశుడిని బయలుదేర తీశాడు కాంతరాజ్.

పరీక్షలు ఇంకా పదిహేను రోజులన్నాయనగా రమేశ్, తండ్రితో చెప్పాడు:

"ఈ మారు నేను పరీక్షకు వెళ్ళదలచుకోలేదు నాన్నా."

ఆ మాట విని శేషగిరిరావుగారు ఆశ్చర్యపడ్డారు.

"ఏం ?"

"నే నింతవరకూ పుస్తకాలు తెరవనైనా తెరవలేదు. ఇప్పుడు పరీక్షకు చదివేంత ఏకాగ్రత కూడా నాకు లేదు. వెళ్ళినా నేను పాసవను."

"సంవత్సరమంతా వృధా కదురా" అని ఇంకా ఆయనేదో చెప్పబోతుండగా కృష్ణమూర్తి కల్పించుకుని:

"అలాగే కానీ, వచ్చే సంవత్సరం వెడుదువుగానీ. ఒక్క సంవత్సరమే కదా. పోతే పోతుంది" అన్నాడు.

రమేశ్ కృతజ్ఞతతో అన్నయ్యవైపు చూశాడు.

కాంతరాజ్ సుశీలమ్మగారికి ఇచ్చిన మాట ప్రకారం ఆమెకు ఉన్న సంగతంతా వివరించాడు:

"మీరు కొద్దిరోజులపాటైనా అతడిని ఎక్కడికైనా పంపడం మంచిది. ఈ వాతావరణం

నుండి తప్పుకుంటేనైనా, ఈ బాధను మరిచి మనిషిగా కాగలడేమో !"

"ఎక్కడికి పంపుదామంటావ్ ?"

"ఎక్కడికైనా సరే. అలా తిరిగి రానివ్వండి. ఈ సంవత్సరం చదువు పాడయినా నష్టంలేదు. రమేశ్ మామూలు—మనిషి కావటమే ముఖ్యం."

సుశీలమ్మగారికీ ఆ మాట నిజమే ననిపించింది. భర్తతోనూ, కృష్ణ మూర్తితోనూ చర్చించి కూడా ఏ నిర్ణయానికి రాలేక ఊరుకున్నారు.

శాంత పోయి మూడు నెలలు కాకుండానే, కృష్ణ మూర్తికి మళ్ళీ సంబంధాలు రాసాగినాయి.

మొదటివారు ఎవరో పిల నివ్వటానికి వచ్చి నపుడు సుశీలమ్మగారు శాంతను తల్చుకుని వాళ్ళ ఎదుటనే కంట—నీరు పెట్టుకున్నారు.

కాని, చనిపోయిన భార్యను తల్చుకుంటూ ఇంక చిన్నవయసులో ఉన్న కృష్ణమూర్తి ఎన్ని రోజులు సన్యాసిలా ఉండగలడు ?

తన సంసారాన్ని కష్టంలేకుండా గడుపుకో గలిగిన సంపాదన ఉంది, చిన్నవయస్సు. వచ్చే పిల్ల సవతి తల్లి అవుతుందేమోనన్న భయమూ లేదు.

కృష్ణ మూర్తి మళ్ళీ పెళ్ళిచేసుకోవటంలో తప్పేమిటి ?

సుశీలమ్మగారు, రావుగారు ఆలోచించుకుని ఓ రోజు కృష్ణ మూర్తి దగ్గర ఆ విషయాన్నెత్తారు.

"ఒబ్బాయ్! చిత్రదుర్గంనుండి ఎవరో వచ్చారు. వాళ్ళింట్లో పెళ్ళి కెదిగిన పిల్ల ఉందట జాతకం అదీ సరిపోతే...."

కృష్ణ మూర్తి అదిరిపడ్డాడు. ఇంత త్వరగా తన పెళ్ళి ప్రస్తావన వస్తుందని అనుకోలేదతడు. అలా అన్నంత మాత్రాన తన పెళ్ళి గురించి అతడు ఆలోచించనే లేదనికాదు. మళ్ళీ పెళ్ళిచేసుకోకుండా జీవితాంతం ఉండి పోలేడన్న సత్యం అతడికీ తెలుసు. కేవలం భావుకతకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే మనిషికాదు కృష్ణమూర్తి. మానవుడికి భావుకత అనేదే లేకపోతే జీవితం నరకం అనిపించే మాట నిజమే. కాని, లౌకికానికన్నా భావుకతకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే వయసు దాటిపోయిందతడికి.

తండ్రిమాటకు కృష్ణమూర్తి జవాబు చెప్పలేదు. కొడుకు మౌనాన్ని చూసి, తండ్రి తన మాటలవల్ల అతడికి బాధ కలిగిందని అర్థంచేసుకుని:

"ఎన్ని రోజులని ఇలా ఉండగలవు చెప్పు ?" అన్నారు.

"ఇంత త్వరగా నా పెళ్ళి విషయం ఎత్తకండి. నాకింకా కొంతకాలం అవకాశం కావాలి."

"ఎప్పుడైనా పెళ్ళిచేసుకోల్సిందేగా. ఎప్పుడో కావలసింది ఇప్పుడే అయితేనేం ?"

"నిజమే; పెళ్ళిచేసుకోనని నేననను. కాని ఇపుడే వద్దంటున్నానంతే."

ఇంకా కొంచెం నొక్కిచెపితే ఒప్పుకుంటాడని తలిదండ్రులకు అనిపించింది. కాని, ఒక్కరోజే ఇంకా బలవంతం చేయటం మంచిదికాదని ఊరు కున్నారు.

కృష్ణమూర్తి అప్పటికి తన పెళ్ళి విషయం మరిచిపోయాడు.

ఇది జరిగిన వారంలో ఇంకెవరో ఆడపిల్ల—తండ్రి వాళ్ళింటికి వచ్చారు. కాఫీ, ఫలహారాలయ్యాక వచ్చి నాయన శేషగిరి రావుగారితో:

"మా అమ్మాయికి ఇరవై నాలుగు ఏళ్ళు నిండాయి. మీరు ఆలోచించుకుని మీ పెద్ద బ్బాయికి మా అమ్మాయిని తప్పక చేసుకోవాలి" అంటున్నారు.

"చూద్దాం. మా అబ్బాయేమో ఇప్పుడే వద్దంటున్నాడు....."

ఈ మాటలన్నీ గదిలో కూర్చున్న రమేశుడి చెవిలో పడ్డాయి. అతడికి ప్రపంచమంతా గిర్రున తిరుగుతున్నట్లనిపించింది.

అన్నయ్యకు ఇంకో పెళ్ళి ! అంటే తనకు ఇంకో వదిన !

ఈ జన్మలో ఇది సాధ్యమా ! ఇప్పుడే వద్దు అంటే కొన్ని రోజులు పోయాక చేసుకుంటా డనేగా !

అదెలా సంభవం ? ఇంకో స్త్రీని తను వది నగా స్వీకరించటం సాధ్యమయ్యే విషయమేనా ?

రమేశుడి రక్తం పొంగింది. గబుక్కున లేచి బయటకు వచ్చి ఆయనముందు నిల్చుని ఆవేశంగా:

"వదిన చావాలని ఎన్ని రోజులుగా కోరు కున్నారు మీరు ? తను ఎప్పుడు చనిపోతుందానని కాచుకూర్చున్నారా ? వదిన చనిపోవాలని దేవుడికి మొక్కుకున్నారా మీరు ?"

తండ్రి కొడుకుని వారించడానికి ప్రయత్నించి విఫలు లయ్యారు.

"వెళ్ళిపొండి, మళ్ళీ మా గడప తొక్కకండి. వదిన చనిపోయి మూడు నెలలు కాలా. అప్పుడే ఈ ఇంటిని పెళ్ళింటిగా చేద్దామని వచ్చారా మీరు ? మీ అమ్మాయికి ఎక్కడా సంబంధం దొరక్కపోతే, నూతిలో పడమనండి. అంతే గాని...." అంటూ తండ్రివైపుకు తిరిగి :

"నాన్నా! ఇకమీదట ఇలాంటివాళ్ళను ఇంట్లోకి అడుగుపెట్టనివ్వకండి. ఇలాంటివాళ్ళ ఉసుర తగిలే వదిన చనిపోయిందేమో !" అంటూనే గబ గబా వెళ్ళి పోయాడు.

ఆ వచ్చినవారికి ఈ గడబిడంతా ఏమిటో అర్థం కాలేదు. కాని తమ రాక అతడి కయిష్టమన్న విషయం మాత్రం అర్థమయింది.... రావుగారు:

"కొంచెం దుడుకు స్వభావం వాడిది. మీరేమీ అనుకోకండి" అన్నారు.

"ఆ అబ్బాయి యెవరు ?"

"మా చిన్నబ్బాయే."

"ఏమంటున్నా రాయన ?"

"ఏం లేదులెండి. అతడి స్వభావం కొంచెం విచిత్రం; అంతే. కృష్ణమూర్తికి ఇప్పుడప్పుడే పెళ్ళి చేసుకునే అభిప్రాయం లేదు. మీ అడ్రసు ఇచ్చి వెళ్ళండి. చేసుకుంటానంటే మీకు కబురు చేస్తాను."

అలాగే అని అడ్రసు ఇచ్చి వెళ్ళిపోయా రాయన.

రాత్రి పెద్దకొడుకుతో, జరిగిన విషయమంతా చెప్పారు రావుగారు:

"కృష్ణా ! వీడు ఇలా మాట్లాడితే ఎలా ? సంసారమన్న తర్వాత నలుగురూ వస్తారు; వెళ తారు. నోటి కొచ్చినట్లు మాట్లాడితే బావుం టుందా ? వచ్చేవాళ్ళ తప్పు మాత్రం ఏముంది చెప్పు. నీకు పిల్లనిద్దామని వచ్చారు. అది విని రమేశ్ అనరాని మాట అన్నాడు. ఇదేమన్నా బావుం టుందా ? ఈరోజు కాకపోతే రేపయినా నీ పెళ్ళి జరగాల్సిందేకదా ?"

తండ్రి మాటల్లోని సత్యం అతడికి మాత్రం తెలియనిదా ?

"పరీక్షక్కూడా వెళ్ళకుండా కూర్చున్నాడు. వాడికి మాత్రం ఏం తోస్తుంది చెప్పు. కాంతరాజ్ అన్నాడు: 'కొద్ది రోజులు వేరే ఊరు వెళ్ళివస్తే బావుంటుం'దని. నాకూ అదే మంచిదనిపిస్తోంది" అన్నారు సుశీలమ్మగారు.

"ఎక్కడికి పంపుదామంటావ్ ? ఎక్కడికి వెళ్ళినా, మళ్ళీ ఇక్కడికే కదా రావాలి ?" అన్నారు శేషగిరిరావుగారు.

"నిజమే; కాని కొన్ని రోజులయినా మార్పు ఉంటే, తేరుకుంటాడేమో."

43 వ పేజీ చూడండి



''...మనం కూడా ఢిల్లీ పోదామా? పార్లమెంటు ఆవరణలోనే సాధువులకి సౌకర్యా లున్నాయట...!''

పొదుపుకోసం అమృతాంజన్ అట్టపెట్టెల్లో వస్తోంది

నేడు మన దేశపు ఆదాయము రక్షణ కొరకు అవసరము. సాధారణంగా పరిచితమైన అమృతాంజన్ డబ్బా తయారుచేయడానికి కావలసిన టిన్ రేకు నేడు జాతీయ అత్యవసరాలకు కేటాయింపబడినది. కాబట్టి దీనికిబదులు మేము క్రొత్త రకం పొదుపైన అట్ట పెట్టె వాడుతున్నాము. ఇంతేగాకుండా సీసాలో నమ్మకమైన అమృతాంజన్ అందజేయడానికి మోసంచేయడానికి వీలులేకుండా 'అలు'కాప్ ('Alu'-cap) తో సీసా సీలు చేయబడింది ■ పూర్వం ఎప్పటికంటే కూడా ఇప్పుడు మీకు అమృతాంజన్ ఎక్కువ అవసరము కండల నొప్పులు, బెణుకులు, గుండె జలుబులు, కీళ్ళ నొప్పులు, ఆరోగ్యం చెరచి నీరసపరచి అధికంగా కావలసిన ఉత్పత్తులను తగ్గించే రోగాలు నిర్మూలించడానికి సహకరిస్తుంది.

అమోఘమైనది, మిత వ్యయంతో కూడినది, అనేక విధాల ఉపయోగపడేది.

అమృతాంజన్ అమోఘంగా పనిచేసే నొప్పుల నివారణిని మీరు కొనవచ్చు. ఇటువంటి మందులన్నిటికంటె దీనిలో గుణావహకమైన ఔషధాలు అధిక పరిమాణాల్లో ఉంటాయి. ■ దీనిలో ఏకమైయున్న మందులు బాధలను నివర్తించి వెంటనే ఉపశమనం కలిగించడానికి శరీర చర్మంలో అతి శీఘ్రంగాను లోతుగాను ప్రవేశిస్తాయి. ప్రతీసారి మీకు ఏ నాలుగు వడ్లగింజల ఎత్తో అమృతాంజన్ కావలసి ఉంటుంది. ఇంట్లో ఇంటిల్లిపాదీ ఉపయోగించినా ఒక బుడ్డి నెలల తరబడి ఉపయోగానికి వస్తుంది.



అమృతాంజనము

ఆరోగ్యం ఇస్తుంది

అమృతాంజన్ లిమిటెడ్ 14/15 ఐజ్ చర్చి రోడ్, మద్రాసు-4



గుండె జలుబు | కీళ్ళ నొప్పులు | తల నొప్పులు

JWT-AM-2225a

వంటా - వడ్డనా

సి. సావిత్రి.

వంటా— వడ్డనా గురించి వ్రాయాలని నాకు చాలారోజులనుండి కుతూహలంగా ఉంది. కాని "వండటం—వడ్డించటం, ఎవరికి రాదు? ఆడదై పుట్టింతరువాత!" అంటూ సోదరీమణులు నా మీద విరుచుకు పడతారేమోనని ఇన్ని రోజులూ భయపడ్డాను. గాని, చివరికి ధైర్యం చేసేశాను.

సామాన్యంగా ప్రతిస్త్రీకి వండటం వచ్చినంత తేలిగ్గా వడ్డించటంరాదు. నేను వ్రాసే విషయం గూడా వడ్డనమీదే ! ఒక్కో అమ్మ సునాయసంగా వందమందికి వండి వార్చేయగలదు. కాని ఆమెనే పదిమందికి వడ్డించమనేటప్పటికి, కాళ్ళు చల్లబడి వతికిలబడుతుంది. ఎవరిదాకానో ఎందుకు ? మా అమ్మే ఉన్నారు. ఇంట్లోఉన్న పాతికమంది జనాభాకి ఎంతో రుచిగా వండి పడేస్తారు. కాని వంటపిల్ల కంచంలో అన్నంగూడాపెట్టటంచేతకాదు. "నైగా బాబోయ్ ! వడ్డనే ? నావల్ల గాదమ్మా !" అంటూ భయపడిపోతారు. ఆ.... సింగినాదం ? వడ్డించటం గూడా పెద్ద పనేనా ఏమిటి ? వండింది ఆకులో గుమ్మరించడమేగా ? అంటారు చాలా మంది ! కాని, ఆ ఆకులో గుమ్మరించడంలోనే ఉంది ఓర్పూ. నేర్పూ అన్న సంగతి తెలుసుకోరు. వంటచేయుటంలో ఎంత నేర్పుండాలో, ఆ వండిన పదార్థాలు వడ్డించటంలో గూడా అంత నేర్పూ, ఓర్పూ ఉండాలి. వండటం ఒకఎత్తు. ఒడ్డించటం ఒక ఎత్తు !

ఒక్కరికి గానీండి, వందమందికి గానీండి, ఎంతో ఒబ్బిడిగా వడ్డించిన నాడే, తినేవారికి ఆకును చూడంగానే అందంగానూ, ఆనందంగానూ ఉంటుంది. ఇంట్లోవారికి గాని, అతిథులకు గాని ఎంతో ఓపిగ్గా వంట చేస్తేనే గదా? భోజనం తయారయేది. శుభ్రంగా, ఓ పచ్చడి, పులుసు, వేపుడు, ఛారు, కూరలు తయారు చేసేటప్పటికి, వంటతోపాటు, ఓర్పుకూడా పూర్తైపోతుంది కొంతమంది స్త్రీలలో ! ఇంట్లోవాళ్ళు భోజనాన్కి వచ్చేటప్పటిగ్గాని, అతిథులని తీసుకొని హడావుడిగా భర్త వచ్చేటప్పటిగ్గాని, రుసరుసలాడుతూ, ఉదయంనుండీ, ఎంతో శ్రమపడి చేసిన వంటకాలవన్నీ, విసుగ్గా ఆకులేసి అందులో గుమ్మరిస్తుందా ఇల్లాలు. మాసిన చీరెతో, చెమట కారే మొహంతో, రుసరుసలాడుతూన్న ఆ ఇల్లాలిని చూస్తేనే, వచ్చినవారి ఆకలి సగం చచ్చిపోతుంది. ఇహ కాళ్ళు కడుక్కొని, ఆకుదగ్గర కొచ్చేసరికి, మరిహ ఆకలే ఉండదు. జల్లేసినట్లు ఆకునిండా చిందర వందరగా పడున్న అన్నం, అన్నంలో సగం కలసిపోతూన్న కూర, ఓ మూలనుండి క్రిందికి కాలువకడుతూన్న ఊరగాయలోని నూనె, మూలగా వడ్డించిన ఉప్పుతో సమ్మేళనమైన వేపుడుకూర.

ఇలా ఉంటుందా వడ్డించిన ఆకు పరిస్థితి ! ఇహ పీటమీద కూర్చున్న ఆమె గానీండి, అతను గానీండి, ఆ నిండు విస్తర్ని ఎలా ఖాళీచేయాలో తెలీక తికమక పడుతూనే అటూ ఇటూగా కతికి లేచిపోతారసంతృప్తిగా ! అయితే, ఆమె ఉద్దయుం మండీ వండిన వంటకేమైనా విలువ ఉన్నదా ? ఆధరువులన్నీ ఎంతో రుచిగా చేసి ఉండవచ్చు ! అయితేనేమి ? వడ్డన సరిగా లేకపోవడంవల్ల, వచ్చిన వారు అసంతృప్తిగా లేచిపోవడం జరిగిందిగదా ? అందువల్లే వంట ఎంత విసుగుతో చేసినా, వడ్డన కొచ్చేటప్పటికి ఎంతో సహనముండాలి !

వంట పూర్తికాగానే చేసిన వంటకాలన్నీ శుభ్రమైన గిన్నెల్లోకెత్తి పొయ్యివారగా ఉంచితే, చేతికి మసికాకుండా, తినేవారికి వేడివేడిగానూ ఉంటాయి. చెత్తా చెదారం ఎత్తి బైటేసి, వంట గది శుభ్రంచేసి, వంటచేసిన ఇల్లాలు గూడా శుభ్రపడాలి ! ఉదయంనుండీ, పొయ్యిదగ్గరనే ఉండి, మసి, మన్ను పులుముకొన్న చీరను మార్చుకొని, మొహం కడుక్కొనో, స్నానంచేసో, ఏదో ఒకటి చేసి, ముందా ఇల్లాలు వంటచేసిన శ్రమను పోగొట్టుకొని, అతిథులొచ్చేసరికి కళకళలాడుతూండాలి. భోజనంచేసేవారిహ వస్తారనగా, వడ్డించే స్థలాన్ని శుభ్రంచేసి, పీటలేసి, ఆకులు గాని, కంచాలు గాని పరచి, ఆకు కొకమూలగా, మెత్తని ఉప్పు, తోలు తీయకుండా మధ్యకు కోసిన అరటిపండు ముక్కలు రెండు; పులుపు ఇష్టపడేవారు పిండుకోటాని కనువుగా ఓ నిమ్మబద్ద, పెట్టి ఉంచుకోవాలి. మంచి నీళ్ల గ్లాసులు, మజ్జిగ పోసే గ్లాసులు, మంచినీళ్ళ చెంబు మొదలైనవన్నీ ముందుగానే అమర్చుకొంటే, వాళ్ళొచ్చేటప్పటికంత కంగారు పడ నవసరంలేదు.

అతిథులు రాగానే వాళ్ళతో రెండు కబుర్లాడి, నిముషంలో వడ్డించేస్తా; అందాకా, అలా కూర్చోండంటూనే, వంటగదిలోకి చొరబడి చకచకా వడ్డించేయాలి. ముందుగా, వండిన పదార్థాలన్నిటిని ఆకుల్లో కొద్దికొద్దిగా వడ్డించి, చివర్న, అన్నం, మరీ తక్కువ గాకుండా, అలా అని, అమ్మవారి కుంభంలా గాకుండా, మామూలుగా మనిషి తినే అన్నమెంతో ఊహించుకొని, ఆకు మధ్యగా, అందంగా ఒక్కమెతుకైనా చెదిరిపోకుండా వడ్డించాలి. వేడిపొయ్యి ప్రక్కగా పెట్టిన నేతిగిన్నె, పెరుగు, లేక మజ్జిగ గిన్నెలు, మారు వడ్డించే అన్నం, పులుసుగిన్నెల నన్నిటిలోనూ, గరిటెలున్నవో లేవో చూసుకొని, అందరి ఆకుల్లోనూ అన్నీ, వడ్డించామా, లేదా ? అని మరోసారి పరికించి, "ఇహ భోజనం చేయండి ! ఇప్పటికే చాల ఆలస్యమైంది" అని నవ్వుతూ, వార్నాహ్వానిస్తే, ఆ ఇల్లాలి మాటలకీ, చేతలకీ, వచ్చినవారి కడుపులు నిండిపోతాయ్.

ఇహ ఆకులదగ్గర కొచ్చేటప్పటికి ఆ వడ్డించే తీరులోనే ఆమె ఓర్పూ— నేర్పు పూర్తిగా తెలుసుకొంటారు.... తృప్తిగా భోజనమూ చేస్తారు ! ముఖ్యంగా వడ్డించేటప్పుడు తొందర పనికిరాదు ! కంగారున్న మనిషి అన్నీ సమంగా వడ్డించనేలేరు.... అందువల్ల సావకాశంగా అన్ని పదార్థాలూ వడ్డించాలి ! అప్పడాలు ఆరిపోకుండా మూతఉన్న పాత్రలో ఉంచి భోజనం చేసేవారు ఆకుల దగ్గరకు రాగానే, ఆకుల్లో ఒక్కో అప్పడంవేస్తే, మెత్తబడకుండా, కరకరలాడుతూ ఉంటై. అలానే, నేతి గిన్నెను పొయ్యిమూలగాని, వేడి పాత్రపైగాని, ఉంచితే పేరుకుపోదు !

ముందుగానే చేతులు తుడుచుకునే టువలూ, సబ్బూ, రెడీగా ఉంచితే, అప్పటికప్పుడు, గడబిడ పడ నవసరంలేదు. ఆకూ, వక్కా ఇవ్వదల్చుకొన్నవారు, అప్పటికప్పుడు అంగడికంపి అవి తెప్పించేకన్నా, ముందుగానే అవన్నీ సిద్ధపర్చుకొని, వారు విస్తళ్ళ దగ్గర నుండి లేవగానే హాల్లోనో, మరింకోగదిలోనో ఆసీనులైంతరువాత ఇస్తే, వారికి మరింత, తృప్తిగా ఉంటుంది.... ఉదయంనుండీ, ఆ ఇల్లాలు వంటలో పడి, నలిగిపోయిన శ్రమకి సార్థకమూ ఉంటుంది: కాబట్టి వండేదానికన్నా, వడ్డించేదానికే ఎక్కువ నేర్పూ, ఓర్పూ ఉండాలి ! ★

వనితావాణి

అందాలకు చిట్కాలు

వైరాణిగారు వ్రాసిన "అందాలకు చిట్కాలు", వాటిపై పాఠకులు వ్రాసిన విమర్శలూ, వారికి రాణిగారిచ్చిన సమాధానమూ చదివాను. ఇవన్నీ చదివాక యీ వ్యాసం వ్రాయాలనిపించింది.

అలంకరణకి ఉపయోగించే సాధనాలు సనాతనమైనవైనా, అధునాతనమైనవైనా కృత్రిమములే. అసలు అలంకరణే కృత్రిమమైనది. కాని, అలంకారాలు సహజ సౌందర్యాన్ని మరింత యినుమడింప చేస్తాయన్న మాట మనం ఒప్పుకోక తప్పదు. తాటాకు బొమ్మకైనా తగరం పూస్తే తళతళలాడుతుందని మా అమ్మమ్మ అంటూంటుండేది. ఈ అలంకారణాభిలాష ఈనాటిదికాదు. ఆది మానవులు కూడా వారివారికి తోచిన రీతిని అలంకరించుకునేవారు. ఈనాటి కొండజాతులవారు పక్షి ఈకలు, గవ్వలు, గురివిందలు మొదలైన వాటిని అలంకరించుకోవడం మనం చూస్తూనే ఉన్నాం. ఇంటినీ, ఒంటినీ అలంకరించుకొనటం మనకి పూర్వంనుండీ అలవాటే. మరి యిల్లు అలికి రంగ వల్లులు తీర్చేదెందుకు ? మన కురులకు నూనె రాసి, దువ్వి, జడను వేసుకోడందేనికి ? అలాగే విరబోసుకుని తిరిగితే సహజంగానే వుంటుందికదా. కదా !

ఈ కేశాలంకరణ, దేహాలంకరణ మొదలైన వాటిని గురించి పురాణాలలోనూ, చరిత్రలలోనూ చదువుతూనే ఉంటాం.

అనసూయ (అత్రి మహాముని పతి) శాశ్వతంగా ఉండే అంగరాగాలను సీతాదేవికి ప్రసాదించిందట,

కాల్గేట్ వాడి నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం రాకుండాకూడా కాపాడుకోండి!




ఎందుకంటె: ఒక్క సారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85% వరకు తొలగించును.

కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే ఆపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతితో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని, దంత శాస్త్రచరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియనేయనంతటా శాస్త్ర పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది!

ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమంతప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని చురుకైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి చేరి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లిపోతున్న ఆహారపు తునకలను తీసివేస్తుంది!

పిల్లలు కాల్గేట్‌తో పళ్లుతోము కొనుటకు యిష్టపడతారు. ఎందుకంటె చాల సేపు ఉండే దాని పిప్పరమెంటు వంటి రుచి అంటే వారికి ప్రీతి!



కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్లు తోముకొంటే

- ✔ నోటి దుర్వాసనను పోగొట్టును
- ✔ దంతక్షయమును నిరోధించును
- ✔ పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును

మీకు పౌడరు కావాలంటే, ఈ లాభములన్నిటిని మీరు కాల్గేట్ టూత్ పౌడరు ద్వారాపొందగలరు ...ఒక డబ్బా నెలలు వస్తుంది!

నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ యితర పళ్లు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు

వనితా వాణి

అంటే ఋషిపత్ని, పెద్దముత్తయిదువ అయిన ఆ మహాసాధ్వికి కూడా సౌందర్య రహస్యాలు (అందాలకి చిట్కాలు) తెలిసేవన్నమాట. రెండు జడలు, మూడు జడలు వేసుకోకపోతే, ఆనాటి స్త్రీలకి ద్విజట, త్రిజట అనే పేర్లు యెందుకుంటాయి? (ఈ పేర్లు మనకి రామాయణంలో అగుపడ్తాయి) అంటే, రెండు జడలు వేసుకోవడం అన్నానుండీ వచ్చిందన్నమాట! అజంతా, ఎల్లోరా మొదలైన గుహలలో మనం యెన్నో రకాల కట్లూ, బొట్లూ, ఆభరణాలు, కేశాలంకరణాలూ చూస్తున్నాం. మరి, అవి ఈనాటివి కావుకదా. వత్సరాజు పట్టమహిషి న వాసవదత్త అనేక రకములైన పుష్పాలను, పత్రాలను తన సవతి అయిన పద్మావతి ముఖం పైన చిత్రించేదట.

ఆనాటి అంగరాగాలు కూడా సామాన్య స్త్రీలకి అందుబాటులో ఉండేవని యెలా చెప్పగలం? పుష్పాడిని నేటి పౌడరుకి బదులుగా వాడేవారు. రాణివాసపు రమణులకీ, గొప్పింటి పడుచులకీ మాత్రమే అందుబాటులో ఉండేవి. సామాన్య స్త్రీలు పసుపు రాసుకునేవారు.

దేశ కాలపరిస్థితుల ననుసరించి మన అభిరుచులూ అలంకరణ విధానాలూ మారుతూంటాయి. మనమూ మారక తప్పదు. అలంకరణ యందభిలాష, ఆహార్యము (Make-up) నందు అభిరుచీ సువాసినీ లక్షణాలు. అంతే కాని, భారత స్త్రీ సాంప్రదాయానికి ఎంత మాత్రం విరుద్ధములు కావు.

ఆనాడు యెంత దూరమైనా నడిచివెళ్ళేవారు మరి యిప్పుడు కార్లలోనూ, రైళ్ళలోనూ, విమానాలలోనూ మనం ప్రయాణం చేయడం లేదా? అలాగే అలంకరణ విషయంలోనూ, ఆనాటి పసుపు, పుష్పాడీ స్నానే, యిప్పుడు స్నో, పౌడరూ ఉపయోగిస్తున్నాం, ఆ కాలంలో. పెదవులు ఎర్రగా వుండడానికి అస్తమానం తాంబూలం సేవించేవారు. కానియిప్పుడు లిప్‌స్టిక్ (Lip-stick) వాడుతున్నాం. (అస్తమానం తాంబూలం వేసుకోవాలంటే కష్టమే మరి) ఆ కాలంలో గోళ్ళకి గోరింటాకు పెట్టుకునే వారు (ఇప్పుడూ కొంతమంది పెట్టుకుంటున్నా రనుకోండి), కాని, గోరింటాకు అందరికీ (ముఖ్యంగా పట్టణాలో వుండేవారికి) లభ్యమవుతుందా? అదీగాక అంత ఓపిక యిప్పుడ ఎవరికి ఉంది? అందుకే క్యూటక్సు రాసుకుంటున్నాం; అంతే.

అభావ విరక్తి వల్లగాని, ఈ అలంకరణ వస్తువులందు అభిలాషలేని ఆధునిక యువతులు వున్నారని మనం గుండెలమీద చెయ్యివేసుకుని చెప్పగలమా? చెప్పలేం.

కనుక వైరాణిగారు చెప్పిన చిట్కాలు అందుబాటు, అభిలాష ఉన్నవారికే గాని, అవకాశం లేనివారు ఉపయోగించాలని వారేం నిర్బంధించలేదుగా? వారు చెప్పిన చిట్కాలను అంత విమర్శించవలసిన అవసరంలేదనే నా అభిప్రాయం.

ఆరాధ్యుల లక్ష్మి (చెన్నూరు)

* * *

'ఆలసట – ఆప్యాయత'

ఆప్యాయత అలసటను మరపింప చేస్తుందని "ప్రేమ"గారు వ్రాసిన దానితో నేను ఏకీభవిస్తాను. సాధారణంగా గృహిణి దినమంతా అనేక పనులతో సతమతమయి సాయంత్రమయ్యేటప్పటికి బాగా అలసిపోతుంది. అటువంటి సమయంలో భర్త అనునయ వాక్యాలతో ఆప్యాయత కనబరుస్తూ మాటలాడితే నిజంగా ఆమె తనను, తన అలసటను మరచి ఆనందంగా ఉంటుంది.

ఇ. ఉషాహేమచంద్ (హనుమకొండ)

* * *

అలసట లేదనుకోకుండా చేసినా, సానుభూతి లేకపోగా, బాధపడే మాటలతో కించపరచడం వల్ల నిరాశా నిస్పృహలే ఆవరిస్తాయి. యింకా కొందరున్నారు. "ఎవరికోసం చేస్తావు! తింటున్నావేమో చేస్తున్నావు. ఊరికే చేస్తున్నావా!" యిలా ఆప్యాయతా, ఆదరణా లేకపోగా మాటలతో బాధిస్తుంటే మనుష్యులపైనే గాక, తినే తిండిపైన కూడా అసహ్య మేర్పడుతుంది. వారికి యెముకలు విరిగేటట్లు చాకిరి చేయించుకోవడ మొకటే తెలుసు ఆప్యాయతతో మాట్లాడటం కానీ, మనస్సు నర్థం చేసుకొని, వారికి నిత్యజీవితములో కావలసిన ప్రవర్తించడం గానీ తెలియదు. తెలియకపోగా చాకిరి చేస్తున్నాము కదా మనకు కావలసిన దడిగితే తప్పేముందని అడిగితే "మాకు తెలియదా! మేము తెచ్చి యిచ్చేవరకు ఉండాలిసిందే. నోరు మూసుకొని చాకిరి చేయి" అని అంటారు. యిలాంటి వ్యక్తులను నా కళ్ళతో నేను చూశాను. వారంతా కూడా పత్రికలు చదువువారు కనుక ఈ వ్యాసం చదివిన తరువాతకైనా వారి మనస్సు మార్చుకుంటారేమో!

కుమారి దేవరాజు పూర్ణ (తిరుపతి)

* * *

భార్యా భర్తలలో నిజంగా ఒకరినొకరు అర్థం చేసుకొని ఒకరి కష్టాలు ఇంకొకరు గమనించితే జీవితం చాలా హాయిగా గడిచి పోతుంది. ఎంత కష్టపడినా, ఇంకా వేధిస్తే చిరాకు తప్పక కలుగుతుంది. ఈ కాలములో ఇటువంటి ఉదాహరణములు కూడా చాల యున్నవి. ఆడదాని హృదయము చాలా సున్నితము అని తెలుసుకొని కూడా కొందరు భర్తలు తమ భార్యలను అనవసరపు మాటలతో వేధిస్తుంటారు.

కె. లీలావతి (గోపాలుపేట)

పెద్దల జోక్యం

ఏ అత్తగారూ, మామగారూ ఆ విధంగా అల్లుడి దగ్గర ఉండటం సామాన్యంగా ఎక్కడా జరగదు. తల్లి, తండ్రి కూతురికి, అల్లుడికి ఉన్న పోట్లాటలు సర్దుతారు గాని, పెంచరు.

పి. వి. భారతలక్ష్మి (గుంటూరు)

అనుమానం

అనేక రకాల అనుమానాలను రచయిత్రిగారు వ్యక్తపరచారు. కాని, కొందరు భార్యా భర్తలు ఒకరిపై ఒకరులేనిపోని అనుమానాలను కల్పించుకొని బాధపడతారు. ఈ రకం అనుమానాన్ని రచయిత్రిగారు ఎందుకు ఉదహరించలేదో?


ఆర్. కమల (శ్రీకాకుళం)



"పెద్దవాడని అడుగుతున్నానేమి అనుకోకు! నీ పేషంట్లందరూ బతికే ఉన్నారా..."

ఆమె కథ

ఎమ్. వెంకట్రావ్



ఐదారు నెలల క్రితం కాబోలు—మొదటిసారిగా ఆమెను చూశాను. రైల్వే స్టేషన్‌కి వెళ్ళేతోవలో కొండమీది పెంకుటింటిముందు కూచుని ఉందామె. రోడ్డుమీంచి అట్టే ఎత్తుగాలేదు ఆ ఇల్లు. ఆ ఇంటి తలుపులు ఎప్పుడూ తాళంవేసే ఉండేవి. నాకు తెలిసినంతవరకూ అందులో ఎవరూ నివసించటంలేదు. మరి ఈమె ఎవరు? ఆ పెంకుటింటికి కొన్ని గజాలు అవతలగా ఏడెనిమిది పాకలున్నాయి. వాటిల్లో ఎవరో కూలీ నాలీ చేసుకునే జనం ఉంటున్నారు. ఆమె వాళ్ళ తాలూకు కావటానికి ఆస్కారం లేదు. ఆమె ఎవరో గాని, శ్రామిక వర్గానికి చెందినది కాదని మాత్రం చెప్పగలను.

ఆరోజున ఆమెను గురించి అంతకన్నా ఆలోచించలేదు. ఆ అవసరం మాత్రం ఎలా ఉంటుంది గనక? ఆ తర్వాత చాలా రోజులు గడిచాయి. దాదాపు ప్రతిరోజూ ఆమె నాకక్కడ కనిపిస్తూనేఉంది. ఒంటిమీదఉన్న బట్టలు నానాటికీ పీలికలై పోతున్నాయి. అందర్లా గాక, 'ఎవరో అభాగ్యురాలు' అని జాలిపడేవాణ్ణి. ఆమెను పలకరించాలన్న ఊహే కలిగిందికాదు. ఎందుకు కలగలేదంటే—సమాధానం చెప్పలేనేమో? జాలిపడటానికీ, దాన్ని తెలిసిన వాళ్ళ దగ్గర ప్రదర్శించటానికి ఉత్సహించినంతగా, కార్యరూపంలో పెట్టటానికి ప్రయత్నించక పోవటం—లేక ఆ ఆసక్తి లేకపోవటం అనే గుణం నాలో ఉండటమే కావచ్చు కారణం. ఏమైనా చివరికి జరిగిందిమాత్రం ఆమే నన్ను పలకరించటం.

ఆరోజున, నేను అంతదూరంనించే ఆ పెంకుటింటివేపు చూస్తూ, (మామూలు ప్రకారం) అక్కడికి చేరుకున్నాను. ఆమె అక్కడ కనిపించలేదు. మనం రోజూ చూడటానికి అలవాటుపడ్డ దృశ్యం—దాంతో మనకి అవసరం, సంబంధం లేకపోయినా—ఒకనాడు చూడ్లేకపోతే మనసు వెలితిగా ఐపోతుంది. నాకప్పుడు అలాగే ఐంది. ఆమె ఏమైందో, ఎందుకు కనిపించలేదోనన్న ఆరాటం కలిగింది. ఒక్కక్షణం ఆగి, పెంకుటింటివైపు పరీక్షగా చూశాను. ఊహూ! ఆమె యెక్కడా లేదు. రోడ్డుమీద నడుస్తున్న ఒకరిద్దరు నన్ను చూసి ఆగి, "ఏమిటా?" అన్నట్లు చూడటం గమనించి సిగ్గుపడి ముందుకు కదిలాను. నాలుగైదు అడుగులు వేశానో లేదో ఆమె ఎదురుగా, స్టేషన్ వైపునించి వస్తూ కనిపించింది. అప్రయత్నంగా నా నడక వేగం తగ్గింది.

అంత దగ్గరగా ఆమెను చూడడం అదే మొదటిసారి. ఆమె అప్పటి అవతారం మరింత బాధాకరమైంది. బట్టలు చిరిగి, మాసి, కంపుకొడుతున్నాయి. సంస్కారం లేకుండా పోయిన జుట్టు అట్టలు కట్టుకుపోయింది. బాహ్యంగా అలా ఉన్నా, ఆమె ఒకనాడు చాలా అందంగా ఉండేదన్న విషయాన్ని లోతుకుపోయినా, మినుకు మినుకుమంటున్న నేత్రాలూ, ఎండిపోయినా రంగు చెడని అధరాలూ చాటి చెప్పాయి. వయస్సు కూడా ముప్పై అయిదుకి

మించిఉండదు. మెడలో ఏవో పిచి పూసల దండలూ, చెవులకి దుద్దుల తాలూకు చిల్లులూ కనిపించాయి. నా పాదాలు ఆగిపోయాయి. ఆమె నా వంకచూసి నవ్వి, "ఒక అణా ఉంటే ఇస్తావా?" అన్నది ఆ నవ్వు చూడగానే, పీడ కలలో ఉలిక్కిపడిన వాడిలా అయిపోయింది నా మొహం

జేబులోంచి అణా తీసి ఆమె కిచ్చాను. ఆమె అది తీసుకుని చరచరా వెళ్ళిపోయింది దూరంగా రావిచెట్టు దగ్గర మొక్కజొన్న పొత్తులు కాలుస్తున్న ముసలమ్మ దగ్గరకుపోయి ఒకటి కొన్నది. అది తింటూ, కొండెక్కి ఆ పెంకుటింటిముందు కూచుంది. నేను ముందుకు సాగినా, ఆలోచనలు మాత్రం మరింత బలవత్తరమైనాయి. ఎవరామె? ఆ సంగతి ఎవర్ని అడిగేట్లు?

మరికొన్ని రోజులు గడిచాయి. ఆరోజున రాఘవరావూ, నేనూ కలిసి స్టేషన్ కొస్తున్నాము ఆమె కనిపించగానే "ఇదింకా బతికే ఉందే?' అన్నాడు రాఘవరావు నా కదో ఆధారం దొరికినట్లైంది "ఆవిడ నీకు తెలుసా?" అన్నాను.

"ఆవిడేమిటోయ్ ఆవిడ!" అన్నాడు తను విరసనగ

ఏదో గాథ ఉంది కాబోలు ననుకున్నాను. "ఎవరేమిటి?" అన్నాను.

రాఘవరావు తన సహజ ధోరణిలోనే, "ఒక మహా తల్లిలే! పెళ్ళికీ, ప్రేమకీ విడి విడిగా ఏర్పాట్లు చేసుకున్న పతివ్రత" అన్నాడు

కొంత అర్థమైంది దనుకున్నాను. "మరి ఇలా గెందుకైంది?" అన్నాను.

"కర్మ పరిపక్వం పొంది"

అతను అంత విసురుగా సమాధానం చెప్పటంతో, వివరాలు తెలుసుకోవాలన్న కాంక్షను అణుచుకున్నాను. రాఘవరావును బతిమలాడవలసిన అవసరం కనిపించలేద. ఆమె మాత్రం ఆ పెంకుటింటిముందు నిశ్చలంగా కూచుని ఉంది. మేం ఇద్దరం మౌనంగానే రైల్ ఓవర్ బ్రిడ్జి దాటాం. మరి నాలుగడుగులు వేశాక, రాఘవరావు తనంతట తానే చెప్పాడు: "దాన్ని మొగుడు వదిలేశాడ. బాధ్యత లేదుకదా అనే భరవసాతో ప్రేమ కలాపాలు సాగించిన బావగాడు చల్లగా జారుకున్నాడు. కొన్నాళ్లపాటు పుట్టింటిలో గడిపింది. ఆ తర్వాత ఎందుచేతనో మతి చలించిపోయి అలా తయారైంది."

"పిచ్చిదానిలాగా కనిపించదే?" అన్నాను.

"పిచ్చివాళ్ళంటే ఇరవై నాలుగ్గంటలూ వెధవ్వేషాలు వేస్తూంటారనా? రణపిచ్చి పట్టినా కొంతసేపు మామూలు తెలివుంటుంది."

"అదన్నమాట ఆ అమ్మాయి కథ?"

"అమ్మాయి, ఆవిడ అని పెద్ద పదాలు ఉపయోగిస్తున్నావేమిటోయ్? దాని గ్రంథం తెలిశాక కూడా?"

రాఘవరావు చెప్పిందాన్ని కొట్టిపారెయ్యలేక పోయినా, ఆమెను గురించి చాకగా మాట్లాడలేక పోయాను. పూర్తిగా నిజం తెలియకుండా ఎవరికైనా? ఇతను చెప్పేది కొంతవరకూ నిజంకావచ్చును. అంతమాత్రంచేత ఆమెను దూషించాలా?

"వాళ్లాయన్ని చూశావా?" అన్నాడు రాఘవరావు తిరిగి.

"ఈ ఊరేనా?"

"ఆ కొండమీది పెంకుటింట్లో ఉండేవాళ్ళు. పెళ్ళాన్ని వదిలేశాక గాంధీనగరంలో ఉంటున్నాడు. మనిషి చాలా మంచివాడు.'

ఆయనకి రాఘవరావు ఇచ్చిన కితాబు నాలో ఏ సంచలనమూ కలిగించలేకపోయింది. ఆ తర్వాత చాలాసేపు ఆయన—మంచితనం గురించి చెప్పాడతను అందులో అసహజం ఏమీలేదు. మంచీ, చెడుల ప్రసక్తి వచ్చినప్పుడు, వ్యత్యాసం కోసం రెంటినీ భూతద్దంతో కొలవడం అందరికీ అలవాటైన పనే. అన్నింటికన్నా తేలికైన పని సానుభూతి వచనాలు పలకటం కనక, ఆ భూతద్దం మరి కాస్త పెద్ద సైజులో ఉండటమూ సహజమే. అంతా చెప్పటం అయినాక, "అయినా, ఏమిటి నీ కింత ఇంటరెస్టు?" అన్నాడు రాఘవరావు.

ఆ ప్రశ్నకి సమాధానం నా దగ్గర సిద్ధంగా లేదు. ప్రతి పనికీ వెనకాతల ఏదో ఒక కారణం ఉండి తీరాలన్నది ఒక సిద్ధాంతం అది సర్వే సర్వత్రా జమే నేమో కూడా. కాని, కొన్ని కారణాలు నమ్మశక్యంగా ఉండవు. ఆమెయందు ఒక రకమైన ఆసక్తి కలగటానికి మనః ప్రేరణే కారణం. అతి సామాన్యమైన దానినే ప్రత్యేక పరిస్థితుల్లో చూసినప్పుడు మనకి దానియందు ఆసక్తి కలుగుతుంది. అందుకు పునాది మనసు. మనసు తర్కానికి నిలువనిది. బుద్ధి దాన్ని నమ్మదు హేళన చేస్తుంది. అందుకని మౌనం వహించక తప్పలేదు. రాఘవరావు రెట్టించి అడిగితే, "ఏం లేదు. ఊరికినే" అన్నాను

రెండు—మూడు రోజుల తర్వాత ఒకరోజున రాఘవరావే ఆమె భర్త సేతుమాధవరావును చూపించాడు. అతన్ని చూడంగానే ఎవరికైనా కలిగే అభిప్రాయం ఒకటే ననిపించింది. ఆ మనిషి దుర్మార్గుడు కాదు. అతను బక్కపల్చగా చామనచాయలో ఉన్నాడు నుదుట గంధం—తిలకం ఉన్నది. మనిషి కాస్త ఆచార పరాయణుడూ, సౌమ్యుడైన [illegible] కనిపించాడు. "ఆయన నీకు బాగా తెలుసా?' అన్నాను.

"చాలా బాగా తెలుసు. వాళ్లింట్లో మనిషిలాగా మెదుల్తాను నేను" అన్నాడు రాఘవరావు.

"ఐతే అతని అనుమానం అదీ నీకు బాగానే తెలుసన్నమాట?"

రాఘవరావు నావంక ఏదో వింత—జంతువును చూసినట్లు చూసి, "మరి మొన్న చెప్పిందంతా ఏమిటి?" అన్నాడు.

"కోపగించుకోకు రాఘవరావు! నువ్వు కాస్త అతిగా చెప్పావేమో ననుకున్నాను."

"ఆయన్ని పిల్చి, అడుగుదామా?"

ఆ మాటలో అతని కోపం స్పష్టంగా ధ్వనించి, "వద్దులే పోనీ" అన్నాను

ఆ తర్వాత పోయి, పార్కులో కూచున్నాము ఇద్దరం సిగరెట్లు కాల్చుకుంటూ. కొంచెం సేపటికి మూర్తి వచ్చాడు. రావడమే "నా కొక సలహా చెప్పాలిరా మీరు'" అన్నాడు కూచుంటూ.

"ఏమిటో?" అన్నాను నవ్వుతూ.

"ఒక దౌర్భాగ్యుణ్ణి తన్నాలి. ఎలాగ?"

వాడి దూకుడికి మరింత నవ్వొచ్చింది. "ఏం జరిగింది?" అన్నాను.

"సేతుమాధవరావని మా మేనత్తగారింట్లో అద్దె కుంటున్నాడు. ఇందాక రోడ్డుమీద కనిపించాడులే. వాళ్లమ్మ మళ్ళీ పెళ్ళి చేసుకోమని పోరపెడుతోందిట. మొదటి పెళ్ళాన్ని నానా హింసలూ పెట్టి, లేనిపోని అభాండాలన్నీవేసి, ఇంట్లోంచి వెళ్ళగొట్టాడు. ఆమె ఏమైందో అతీగతీ తెలీదు. ఇప్పుడు

40 - పేజీ చూడండి

సరాగం

రాజశ్రీ

ఎవరోయి పిలిచింది
ఎవరోయి పలికింది
ఏమిటో ఈ మూగ రాగం
దేనికో ఈలా సరాగం...


చిగురుగాలి సాగింది
విరి బాల ఊగింది
నిశి రాణి పాడింది
శశి పొంగి ఆడింది...

కోనేటి చెంతలోన
కుముద కుసుమ మంది;
పిక భామ గొంతులో
పీయూష మొలికింది...

కడలి శిబిరాన
కలలు వినిపించు
సంధ్యా విపంచినే
ప్రకృతి సారించె...

జలరాశి కెరటాలు;
జాలువారు కిరణాలు—
నింగి నేలల సుధా
వీచికల నించె...

విశ్వానికే అది—
వింత మేల్కొలుపు
ప్రకృతి వినోదాల
క్రొత్త కలగలుపు...



జరిగిన కథ

బెలూన్‌లో ప్రయాణం విధానం కనిపెట్టిన ఫాన్ ఎగ్‌బర్గ్, ఆయన మిత్రుడు పాల్ టెర్ షెల్గ్, అతని బావమరిది మారిస్ స్పేడార్, పని మనిషి ఫిలిప్పిన్‌లు బెలూన్‌లో ధ్రువయాత్రకు బయల్దేరుతారు. గ్రీన్‌లాండ్‌కు తూర్పుగా ఉన్న ద్వీపం చేరాక ఒకరోజుపాటు నీటిమీద ప్రయాణం చేస్తారు. వారిని నీటి సింహాలు ఎదుర్కొంటాయి. వాటిని జయించి కొన్ని రోజులకు ధ్రువం చేరుకుని తిరుగు ప్రయాణం ప్రారంభిస్తారు.

4

గుమ్మటం తూర్పువైపుగా కదిలి వెళ్లి పోయింది. కొన్నిగంటలు ప్రయాణం చేసిన తర్వాత, ప్రయాణికులు ఇక ఫరవాలేదనుకుంటూ ఉండగా బెలూన్ ఆగిపోయింది. వారందరూ విసుక్కున్నారు, చిరచిరలాడారు కాని లాభంఏమీ కనిపించక పోయేసరికి బెలూన్‌ని క్రిందకి దింపివెయ్యడం మంచిదనుకున్నారు.

అనుకున్నంతపనీ, ఆలస్యం లేకుండానే చేశారు. బెలూన్ క్రింది పెట్టె తిరిగి మంచుగడ్డమీద వాలింది. పరిసరాలు చూసినతర్వాత ప్రయాణికులకు నిజంగానే భయంవేసింది. ఆ ప్రదేశంలో ఎక్కువ కాలం మజిలీ వెయ్యడం ప్రమాదకరం అనిపించింది. అయితే, ఇంతట్లో గాలి వియ్యడం ప్రారంభించింది. గంటలో ఈ గాలి పెనుగాలిగా మారిపోయి నేలకి కట్టివేసి ఉన్న బెలూన్ త్రాటిని తెంచుకుని పోతుందా అనిపించింది!

పాల్ తన కత్తి తీసి కట్టుత్రాటిని తెగగొట్టాడు. బెలూన్ శీఘ్రంగా పైకి ఎగసి వెళ్ళిపోయింది. మిగతా ప్రయాణం ప్రమాదంఏదీ లేకుండానే సాగిపోయింది.

సుమారు పదకొండుగంటలయినదనగా ఫిలిప్పిన్ అనాలోచితంగా కిటికీలోనుంచి బయటికి చూశాడు. భూమ్యాకాశ మధ్యరేఖమీద పెద్ద

వెలుగు ఒకటి కనిపించింది. "హోయి టర్' సరిగ్గా ఆ వెలుగుమధ్యకేసి వెళ్ళిపోతున్నది!

ఈ వెలుగు పెద్ద పెద్ద మంటల వల్ల ఏర్పడినట్లు తెలిసింది. అప్పుడప్పుడు మంటలు పైకి ఎగసినప్పుడు ఉరుము గర్జించినటువంటి శబ్దాలు వినిపించేవి.

"ఒక ... అగ్ని పర్వతం !... అగ్ని పర్వతం !" అన్నాడు మారిస్ భయంగా "మన పని ఐపోయింది!"

"భగవంతునికి మన ప్రార్థన లర్పిద్దాం !" అన్నాడు వాన్ ఎగ్ బర్గ్ గంభీరమయిన కంఠస్వరంతో.

అందరూ మోకరిల్లారు. నిజంగానే వారందరూ మృత్యువుకి గురి అవటం దైవసంకల్పమా అనిపించింది. అగ్ని జ్వాలలు ఇంక అయిదు వందల మీటర్లను మించి లేవు. అప్పటికే వాటి వేడిమి వారికి తగులుతోంది. బెలూన్ వాటి పక్కనుంచి తప్పించుకుని వెళ్ళే అవకాశం కనిపించలేదు. దిగుదామా అంటే వారి గమన వేగం మరిఅధికంగా ఉంది. క్రిందికి దిగేలోపలే మంటలని చేరుకునేట్లు ఉన్నారు.

ఎవరూ ఏమీ మాట్లాడలేదు. అందరూ కళ్లుమూసుకుని ఏక్షణంలో అగ్నికి ఆహుతి అవుతామా అని ఎదురుచూస్తున్నారు.

హఠాత్తుగా అగ్ని పర్వతం గర్జనలు అధికం అయ్యాయి. కొన్ని వందల ఫిరంగులు పేలుతున్నట్లుగా ఉన్నదా శబ్దం. కొంత సేపు తర్వాత ఒక పెద్ద ప్రేలుడు శబ్దంతో ఆకాశమంతా దద్దరిల్లి పోయింది. అగ్ని పర్వతం, ముఖద్వారంలోనుంచి ఏదో వాయువు అతివేగంగా బయటికి వచ్చినట్లయింది. మంటలు మాయమయి పోయాయి. అయ్యింద్ర జాలికు డెనడయినా చేసిన పని అన్నట్లుంది ఇదంతా!

అయితే ఆ ప్రేలుడువల్ల బెలూన్ అల్లల్లాడిపోయింది. కల్లోలంగా ఉన్న నీటిలో తేలే పాత్ర ఎగిరినట్లు ఎగిరి పోయింది. ఈ కుదుపులకి ప్రయాణీకులు స్థిరంగా ఉండలేక దొర్లి పడ్డారు కాని త్వరలో లేచి నుంచుని బెలూన్‌కి ఏ ప్రమాదమూ సంభవించ లేదని తెలుసుకున్నారు.

ప్రయాణం తిరిగి కొనసాగించిన కొంత సేపటి తర్వాత తాము సముద్రం మీదుగా వెడుతున్న సంగతి గమనించారు ప్రయాణీకులు. అంతే కాక, తూర్పుగా కొంత భూభాగం కనిపించింది. దానిమీద దిగాలని నిశ్చయించుకున్నారు. దగ్గరకు వెళ్లగా అది సుమారు ఒక మైలు పొడవూ, ముప్పావుమైలు వెడల్పూ గల ద్వీపం అని తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండడం మంచిదని బెలూన్‌ని నీటిమీదకు దింపి తెడ్లు వేసుకుంటూ అరగంటలో ద్వీపాన్ని చేరుకున్నారు. బెలూన్ క్రింది పెట్టెని తీరంమీద కట్టివేశారు.

ఇంతలో ప్రయాణీకులకి ఉత్తరంగా పదిమైళ్ల దూరంలో ఒక నావ కనిపించింది. కాని, అప్పుడే ఏర్పడిన పొగమంచువల్ల అంత బాగా పరిశీలించలేకపోయినా దూరదర్శిని సహాయంతో పొగమంచు తెరలగాం మధ్య దాని రూపాన్ని పరికించ గలిగారు. అది ఒక స్టీమర్. దాని పొగ గొట్టంలోనుంచి పొగ దట్టంగా వస్తోంది.

ఆ నావ ద్వీపం ఉత్తర తీరం మీదుగా తూర్పు దిక్కువైపు ప్రయాణం చెయ్యడం గమనించారు. శీఘ్రంగా కనుచూపుమేర దాటిపోతుందని మన ప్రయాణీకులు ఊహిస్తూ ఉండగానే దాని పొగగొట్టంలోనుంచి పొగ రావటం ఆగిపోయి, నావ కూడా అమాంతంగా ఆగిపోయింది.

అప్పటికి దాని స్వరూపం మరికొంత స్పష్టంగా కనిపించింది. అదొక చిన్న నావ. నిర్మాణం చాలా చక్కగా ఉంది.

పావుగంట గడిచింది. నావ కదలలేదు. కారణం ఏమయివుంటుంది? మన ప్రయాణీకులు ఊహించలేకపోయారు. కాని, కొన్ని సెకండ్లలోనే ఆ నావ 'ఇంజన్' పని చెయ్యడం ప్రారంభించింది—పొగగొట్టంలోనుంచి వచ్చే పొగ, నావ వెనుకభాగంలో నీటిలో దాని 'ప్రొపెలర్' తిరగటంవల్ల కలిగిన నంచ

–49 వ పేజి చూడండి

"మా పాప"

టి. రామకోటేశ్వరరావు

చిన్నారి పాపాయి పుట్టిందిలే రత్నాల రాసులే
మా యిల్లు స్వర్గమై వెలిగిందిలే నిలిచేనులే. ॥చిన్నారి॥

ఉయ్యాలలో పాప
ఊగొట్టుతూ ఉంటె
హృదయాన సంతోష
ముప్పొంగులే. ॥చిన్నారి॥

అందాల మా పాప
ఆడుకొంటుంటేను
జోగాడుతూ పాప
పారాడుతుంటేను

బోసి నవ్వుల పాప
వెన్నెలలు చిలికింప -
ముద్దు - పలుకుల పాప
ముత్యాల నొలికింప -
చిట్టి నడకల పాప
సింగార మొలికింప
గృహసీమ స్వర్గమై
వెల్గిందిలే. ॥చిన్నారి॥



అతను ఒంటరిగానే వచ్చాడు. మంచిపనే చేశాడు. అయిదు సంవత్సరాలకి పూర్వం "నాకు తొమ్మిదుగురు పిల్లలే పుట్టారనుకుంటాను. నువ్వు లేవనే తలకి అభ్యంగనం గావించుకుంటాను. నువ్వు మా ముఖాల్ని చూడకుండా ఉంటే అంతే చాలు. అదే నువ్వు నీ పుట్టినింటికి, నిన్ను కన్న ఈ పాపులకి చేయగలిగే ప్రత్యుపకారం" అని వ్రాసిన సింగారంపిళ్లై ఉత్తరాన్ని చూసి జవాబే వ్రాయక "సరే అలాగే కానీ" అన్నట్టు మౌనం వహించాడు రవి. అలాంటి రవికి అతని తల్లి చేసిన అఘాయిత్యంవల్ల, వెంటనే జయుబుడి రమ్మని ఉత్తరం వ్రాసి నిన్నటి నుంచి "వాడు ఒంటరిగానే వస్తాడా లేక ఆ దొరసాన్ని కూడా లాక్కొని వచ్చి, నా పరువు తీస్తాడా' అని మథనపడుతున్న సింగారంపిళ్లైకి బండిలోంచి రవి మాత్రం దిగడం చూసి, మనస్సు కొంచెం స్తిమితపడింది.

"రవి సాధారణ తెల్ల పంచ, షర్టు వేసుకుని పాత రవిలాగే వచ్చాడు .... ఐదు సంవత్సరాలలో, ఇరవై ఎనిమిది సంవత్సరాలు నిండగానే, చాలా పెద్దమనిషిగా మారిపోయాడు. తలమీద, ముందర వక్కన కొంచెం బట్టతల అయింది.... చూడ్డానికి అతని అన్న సుందరం కంటె వయస్సయినట్లు కనబడ్డాడు, రవి—అందం తగ్గలేదు. ఇంకా తెల్లబడ్డాడు. కొంచెం పుష్టి చేశాడు. అందానికీ, తెలివితేటలకీ ఏం కొరత ? చిన్న వయస్సులోనే తెలుసు ..... సుందరం ఊరు చుట్టి రావటానికే పనికివస్తాడు అని. వీడి తెలివి నమ్మి, పట్నానికి పంపి చదివిస్తే, చదువుకునే కుర్రాడి బుద్ధి ఆ దొరసానిమీద పోయింది కదా ! .... ఊఁ !"

"నాన్నా !"

చేతిలో సూటుకేసుతో తనని చూసి ముఖం తిప్పుకున్న తండ్రి వెనకనించి అతను మెల్లగా పిలిచాడు. ఆయన తిరిగి చూడలేదు. ఆయన కళ్లు మాత్రం చెమ్మగిలాయి, అది రవికి తెలియదు. అతడు ఆయన వెనకే తల్లొంచుకుంటూ మెల్లగా నడుస్తున్నాడు.

తర్వాత విచారంతో కూడిన స్వరంతో : "అమ్మ ఎలాగ ఉంది ? ఇలా ఎందుకు చేసింది ? ఈ వయస్సులో ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేయడానికి కారణం ఏమిటి ?" అని అతను ఒకటి తర్వాత ఒకటి మూడు ప్రశ్నలు వేయగా వాటన్నింటికీ అతని ముఖం చూడకుండానే "మధ్య హాలు గదిలో పడుకుంది. లోపలికెళ్లి చూసి దాన్నే అడుగు. ఈ యింట్లో ఒక్కొక్కరికీ ఏంటి పోతోంది..... ఊఁ. కర్మ" అని విసుగుతో ఒకే జవాబు చెప్పి పీఠరుగుమీద కండువా పరచుకుని కూర్చుని, లోపలి కెళ్లుతున్న కొడుకుని వెనకనించి చూశారు.

"కొడుకన్న పాశమే నాలో అంతరించిపోయింది. .... లేదు. అడుగంటి పోయిందని అనుకుంటున్నాను. కన్నతల్లి ఇలా అనుకుని సరిపెట్టుకు ఉండగలదా? అది వచే దాని అందుకోపద మని ఇలాంటి పని

లేయిచ్చా ? ....” అని పెళ్ళాంగూర్చి అనుకుని సింగారంపిళ్లై రెండు రోజులకు ముందు ఆవిడ గన్నేరు వేరు నూరుకుని త్రాగి ఆత్మహత్య చేసుకోడానికి యత్నించినదానికి కారణాల్ని ఎన్నింటినో అనేక పర్యాయాలకి తర్వాత ఇప్పుడు మళ్లీ ఒకసారి ఆలోచించి చూశారు.

సింగారంపిళ్లై భార్య అలమేలమ్మకి ఎన్నో కొరతలు .... పెద్దవాడు సుందరానికి పెళ్లి అయి పది సంవత్సరా లయ్యాయి. పిల్లలు లేరు. తన ముద్దుల రెండో కొడుకు పట్నంలో చదువు ముగించి వచ్చి పెళ్లి చేసుకుని ఇంటిపట్టున ఉండి ఘనంగా బ్రతుకుతా డనుకుంది. ఆ ఆశ కూడ నెరవేరలేదు. రవి, తనతోబాటు తనకు సీనియరుగా పనిచేస్తున్న డాక్టరు, ఒక యూరోపియన్ వనితను ప్రేమించి, ఆమెనే పెళ్లాడతానని ఇంట్లో చెప్పినపుడు సింగారంపిళ్లైకి, రవికి వాగ్వాదాలు జరిగినపుడు కూడా అలిమేలమ్మ మౌనంగానే ఉండింది.

ఆమె మౌనాన్నే అంగీకారంగా తండ్రీ కొడుకు లిద్దరూ అనుకుని వారి వారి ఉద్దేశాల్ని వారు బలపర్చుకుని బంధాల్ని తెంపుకున్నారు. ఇప్పుడు ఆ దొరసాని, రవీ కలిపి చెన్నపట్నంలో నర్సింగ్ హోమ్ నడుపుతున్నారు.

రవి పట్నానికి వెళ్లిపోయి, ఆమెని తను పెండ్లి చేసుకున్నా నన్న వార్త తెలియజేసినపుడు అలిమేలమ్మ సంతోషపడిందా అన్న విషయం ఎవరికీ తెలీదు. కానీ, ఆమె భర్త మాత్రం 'వాడు నా కొడుకు కాదు. నేను తలకి స్నానం చేసేశాను. నువ్వూ మరచిపో” అని చెప్పినప్పుడు విచారించిందా అనే విషయమూ ఎవరికీ తెలియదు. అలిమేలమ్మకి తెలిసిన భాష, మౌనమే!

ఈ అయిదు సంవత్సరాలలో, రవికి తెలియపర్చకుండా ఎన్నో కార్యాలు జరిగాయి! అతని తమ్ముళ్లయిన ముత్తయ్యకీ, సోముకీ, రెండు సంవత్సరాల క్రితం పెళ్లిళ్ల అయ్యాయి. అతని పెద్ద అక్కయ్య కామాక్షి, భర్త పోయినందున మామగారి యింట్లోనే ఉంటూ ఉండేది—భర్త ఆస్తిని తన పేర వ్రాయించుకుని, చేతిలో చంటిపిల్లతో పుట్టింటికి వచ్చేసింది. ప్రక్క ప్రక్క ఊళ్లలోనే ఉన్న పంకజం, ఇందిర రెండు సంవత్సరాల కొకసారి పుట్టింటికి వచ్చి ఇద్దరు పిల్లల్ని ఎత్తుకున్నారు. రవి ఎత్తుకు తిరిగిన ముద్దుల చెల్లెలు సుశీల, పమిట వేసుకుని పెళ్లికి ఎదురు చూస్తోంది ....

రెండు నెలల క్రితం సింగారంపిళ్లైకి షష్ఠిపూర్తి జరిగింది. అప్పుడే మౌనం వీడినట్టు, ఆహ్వానపత్రికల్లో విలాసాలు వ్రాస్తున్న భర్త దగ్గరకి వచ్చి “వాడికి .... రవికి....ఉత్తరం వ్రాశారా?” అని అడిగింది. కానీ, అతను ఆమెను విసుగుతో చూసారు. ఆమె “లేదు” అని అర్థం చేసుకుంది. ఆయన చూపుకు భయపడి మౌనంగా వెళ్లిపోతుంటేనే ఆయన ఆమె మనస్సుని అర్థం చేసుకున్నారు. ఆవిడ తన పక్షం కాకుండా, రవి పక్షమే మొగ్గిందని తెలుసుకున్నారు. అయినా కూడా ఆయన--రవిని గూర్చి ఒక నిర్ణయానికి వచ్చినందున, వాణ్ణి పిలవటంలేదని గట్టిగా పట్టుపట్టారు. షష్ఠిపూర్తి జరిగి రెండు నెల లయింది. అప్పుడంతా ఆమె సంతోషంగానే ఉంది. రవి లేని కొరతని గూర్చి ఎవరో ఒకరు అన్నప్పుడే తప్ప వేరే సమయాల్లో ఎవరూ పట్టించుకోలేదు. అలమేలమ్మ కూడా అంతే .... ఆమె మౌనాన్ని చూసి ఆమె భర్త అలాగే అనుకున్నారు.

ఇలాంటి సమయంలో, ఏభై ఏళ్లయినా నిండని ఆవిడ అన్నింటినీ వద్దనుకుని రెండు రోజుల క్రితం గన్నేరు—వేరుని నూరుకుని త్రాగి, చావడానికి ఎందుకు ? ప్రయత్నించింది రవి దూరమయ్యాడని బెంగా ? లేదా కామాక్షి చిన్న వయస్సులోనే భర్తని పోగొట్టుకుందని దుఃఖమా ? పెద్దవాడికి పిల్లలు లేరే అని బెంగా ? లేక ఇవన్నీ కలిసి ఒక విరక్తి ఏర్పడ్డందునా ? .... ఏదైనానూ ఇంత హఠాత్తుగా ఇలా చెయ్యడానికి కారణమేమిటి ?

ఆ యింటిలో ఉన్నవా రెవ్వరికీ ఏదీ అర్థం కాలేదు. దైవవశాత్తు ఆమె ఈ పనికి పూనుకున్నది అని తెలిసి వైద్యునికి కబురు పంపారు.

“అత్తా కోడళ్ల గొడవ లేమయినా ఉన్నాయా?” అని వైద్యుడు రహస్యంగా ప్రశ్నించాడు.

“అది నోరుతెరచి మాట్లాడితే కదా దెబ్బలాటలకి ? అవేమీ లేని కుటుంబం అండీ ఇది” అన్నారు సింగారంపిళ్లై.

“అయితే వేరే కారణం లేదు.మీ రెండో కొడుకుని చూడనందువల్ల కల్గిన బెంగే ఇది. వెంటు కేవా మంచిది. పిల్ల లందరికి ఒకసారి వ్రాయండి. వచ్చి చూస్తే, ఆవిడ మనస్సు మారుతుంది” అని చెప్పి వెళ్లాడు వైద్యుడు.

సింగారంపిళ్లై భార్య మౌనానికి అర్థాలు తీసుకుని, ఆమె మనస్సును అర్థం చేసుకోనందుకు తన్ను తాము తిట్టుకున్నారు. ఆమె ఈ చర్యకి కారణం, రవిని ఆమెనించి దూరం చేసినందువలన అని అనుకుని “దానికోసరం” అని ఆఖర్న రవికి ఒక ఉత్తరం వ్రాసి ప్రక్క ఊళ్లలో ఉన్న కూతుళ్లను స్వయంగా పిలుచుకు వచ్చారు. ఇప్పుడా ఇల్లంతా పిల్లలూ, అల్లుళ్లూ, మనవలూ, మనవరాళ్లతో నిండి ఉంది.

తెలివి రాగానే, అలిమేలు “అయ్యో” అని ముఖంమీద కొట్టుకుని ఏడ్చింది: “ఇదంతా ఏమిటి? అందర్నీ పిలుచుకువచ్చి నా పరువు ఎందుకు తీస్తారు. అయ్యో నా రాతా .... ” అని ఏడ్చింది.

భర్త ఎలా ఓదార్చినా ఆవిడ ఊరుకోలేదు. అతన్ని తిట్టనేరముకదా అన్నట్లు తన్ని తానే శపించుకుంది.

ఇప్పుడు రవి వచ్చాడు. వాడికి ఉత్తరం వ్రాసిన విషయం ఆమెకి తెలియదు. వాడి రాక ఆమెకి

37—వ పేజీ చూడండి

గోపాలా

పా. వి. సాగర్

వేణువు నూదర గోపాలా
వందిత మురళీ గానవిలోలా
ఉప్పొంగిన హృదయవీణలు
వేన వేలుగా పల్లవి పాడ
పులకరించి నయమున
కెరటములు
తీరము తాకుచు తాండవమాడ
తరువులు నీ గానామృతమును
గ్రోల
ఔనౌనగునని శిరము లూపగా
పక్షిగణములు-పారవశ్యమున
ఆలకింప నిజ-గానమువీడి
పాడ వేలరా గోపాలా
పీడితజన సంతోషకరా!
మలయ మలయ మారుతము
మెల్ల మెల్లగ వీవగా
పులకించిన పుష్పాంగన పుప్పొడి
పెదజల్లగా
బీటలువారిన హృదయ
క్షేత్రములు
సస్యశ్యామలములై విలసిల్ల
॥వేణువు॥
వేణునాదమును విని నయంత నే
కోటిరాధలు నాట్యమాడగా
కాలియందెల ఘలఘల ధ్వనులే
కొండ చరియలలో మారు
మ్రోగగా ॥పాడవేల॥
వేణునాదమే నీలమేఘమై
రసమయధారలుగా కురియ
గానజలధిలో జగము తేలగా
అణువణువున నవరాగము చింద
కణకణమున నవజీవము వెలయ
వేణువు నూదర గోపాలా
వందిత మురళీ గానవిలోలా!

గ్రహస్థితి

మేషంలో శుక్రుడు, వృషభంలో సూర్య—బుధులు, కర్కాటక మిధునాలలో రాహువు, కర్కాటక సింహాలలో అంగారకుడు, మకర ధనుస్సులలో కేతువు, మకరంలో శని, మీనంలో గురువు, కుంభ మీన మేష వృషభాలలో చంద్రుడు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం గ్రహబలం బాగున్నది. వృత్తి ఉద్యోగాలలో మీ ప్రయత్నాలు సులభంగా కలిసివస్తాయి. చక్కగా ఆలోచించి పనులు సాగించగలుగుతారు. ప్రస్తుతం మీ ఆరోగ్యం బాగుంటుంది. కుటుంబంలో శుభసంతోషకార్యాలు జరుగుతవి. సంఘంలో మంచి పేరు వస్తుంది. బంధు మిత్రుల వలన ఖర్చులు పెరగగలవు. ఒకానొక సమయంలో వివాదాలు రాగల అవకాశాలున్నవి. శ్రమను పెంచుకొనకుండా పనులు సాగించగలుగుతారు. వారాంతంలో ప్రయాణావకాశాలున్నవి. ధనాదాయం మామూలుగా ఉంటుంది. పిల్లల ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవటం అవసరం. వ్యవహార కార్యాలలో విదాపం కనుపిస్తుంది. 19, 20తేదులలో ధర్మకార్యాలు, అభివృద్ధి ప్రయత్నాలు, బంధువుల రాక.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

ముందుగా తెలుసుకుని కూడా శ్రమను మీద వేసుకోవటం జరుగుతుంది. మీరు ఎవరి విషయంలో జాలి—దయతో వారి మిమ్మలను ఇబ్బంది పెడతారు. మనస్సులో పరస్పర విరుద్ధమైన ఆలోచనలు వస్తూ ఉండటంవల్ల ఏ వ్యవహారంలోను ముందుగా ప్రవేశించలేకపోతారు. స్నేహితులవల్ల మీరు ఎదురుచూస్తున్నంత ఉపకారం లభించదు. అయితే ఆదరాభిమానాలు బాగుంటవి. భూములు, ఇండ్లు మొదలయినవాటి మీద ఎక్కువగా ధనం వినియోగిస్తారు. నౌకరులతో కలహ ప్రసంగాలు రాగలవు. ముఖ్యమైన పుస్తకాలు, విలువగల వస్తువులు—వీటి విషయంలో జాగ్రత్తగా ఉండండి. ఆడంబరముతోపాటు విరువయోగమైన బాధ్యతలు ఎక్కువ అవుతవి. అధికారుల వలన చల్లగా పని జరుపుకోండి.


* * *

మిధునం :

(మృగశిర 3, 4 పా., ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ధన విషయంలో జాగ్రత్త అవసరం. తలవని తలంపుగా అవసరం ఏర్పడగల సమయం. పది మందిలో గౌరవం లభిస్తుంది. కుటుంబ విషయాలలో అభిప్రాయభేదాలు, అసంతృప్తులు కనుపిస్తూ ఉంటవి. మనోనిబ్బరం అవసరం. కోర్టు కచేరీలలో సమయానుకూలంగా ఒక మార్గాన్ని అనుసరించవలసిన సమయం. వృత్తి వ్యాపారాలలో ఒక పని సానుకూలం అయిందని అనుకొనే సమయంలో మరొక వ్యవహారం మెలికపడుతుంది. విలువగల వస్తువులు పోగొట్టుకుంటారు. ఈ వారం శుభవార్తలు, ఆందోళనకరమైన వార్తలు కూడా తెలుస్తవి. బంధువుల రాకపోకలు ఎక్కువ. వైశ్య ప్రకోపంవల్ల అనారోగ్యం చేస్తుంది. పౌరుషము, పట్టుదలలు—పీటివల్ల భారం — వహించవలసిన స్థితి ఏర్పడుతుంది.

* * *



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

17-5-1963 శుక్రవారము మొదలు 23-5-1963 గురువారము వరకు

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

అనుకున్న పనిని నిష్పంకోచంగా చేస్తారు. అనుక్షణము పోటీ కనుపిస్తూ ఉంటుంది. అయితే మీ ఉత్సాహం బాగా పనిచేస్తుంది. శరీర శ్రమ అధికం అవుతుంది. మీ బుద్ధిబలంవల్ల వృత్తి ఉద్యోగాలలో రానున్న ఇబ్బందులను గురించి ముందుగా జాగ్రత్తపడగలుగుతారు. గతకాలంలో ఇతరుల చేతికి పోయినధనం కోసం ప్రయాసపడవలసి వస్తుంది. తలవని తలంపుగా దేహబాధలు ఏర్పడుతవి. పెద్దమనుష్యుల సంపర్కం, గౌరవం లభిస్తవి. ప్రయాణాలు చేస్తారు. ముందుగా మీ శక్తి, అవకాశము చూచుకొని ఇతరులకు మాట ఈయవలసిన సమయం. మీ ఆరోగ్యం వారం చివరలో దెబ్బతినే అవకాశాలున్నవి. వివరం తెలియక ఉత్సాహంతో ఆరంభించిన ఒక కార్యక్రమం చివరకు విసుగుదలను కలిగిస్తుంది.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

మీ ఉత్సాహంలో మీరు మాట్లాడితే, ఎదటివారు దానిని అపార్థం చేసుకుంటారు. ముందు ముందు కాలం కలిసి వస్తున్న సూచనలు తెలుస్తవి. ఈ సమయంలో తోటివారిని కూడా కలుపుకొని వ్యవహారాలలో జయం పొందగలుగుతారు. ఎదురు చూడని ప్రయాణాలు, ధనవ్యయం జరుగుతవి. ఆరోగ్యం గురించి ముందు—జాగ్రత్త తీసుకోవండి. కంఠము, గుండెలు— ఈ భాగాలలో బాధ కలుగవచ్చు. మీ విద్యను, బుద్ధి బలమును బాగా వినియోగించుకొనే అవకాశం లభిస్తుంది. తూర్పు, దక్షిణ దిశల నుంచి వచ్చే వార్తలు మీ నిరుత్సాహమును పోగొట్టి నూతన ప్రయత్నాలను ప్రోత్సహిస్తవి. విలువగల వస్తువులు కొనే సందర్భాలలో పశ్చాత్తాపపడవలసిన అవసరం రాకుండా చూడండి.

* * *

ఈ వారము ధరలు

ప్రత్తి ధర నిలకడగా ఉంటుంది. నూనెలకు కొంత గిరాకి తగులుతుంది. రంగుల ధరలో తేజీ వస్తుంది. వేరుశనగపప్పుధర వారం ఆరంభంలో పెరిగి క్రమంగా తగ్గుతుంది. బెల్లం ధర పెరిగే అవకాశాలున్నవి. పట్టు, పట్టువస్త్రాల ధరలో తాత్కాలికంగా మందీ వస్తుంది. మిర్చి ధర మందిలో నిలుస్తుంది.

కన్య :

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

గత కాలంలో చేసిన ప్రయత్నం కలిసివస్తుంది. మీపైన ఉన్న బరువు—బాధ్యతలను చల్లగా దించుకొన గలుగుతారు. ఆదాయం కూడా పెరిగే అవకాశాలున్నవి. దైవ కార్యములయందు, ఆధ్యాత్మిక విషయములయందు ఆసక్తి కలుగుతుంది. ఆత్మీయులతో వచ్చిన కలతలు అణగిపోతవి. వస్త్రాలు, అలంకారాలు మొదలయినవి కొంటారు. నౌకరులు మొదలయినవారితో సౌమ్యముగా పనులు జరుపుకొనవలసి ఉంటుంది. మీ వృత్తికి సంబంధించిన క్రొత్త ప్రయత్నాలకు ఒక రూపం ఏర్పడటానికి ఇంకా ఆలస్యం అవుతుంది. సంఘంలో మీ నాణ్యము, నమ్మకము కాపాడుకొనగలుగుతారు. రాజకీయాలలో ప్రోత్సాహం లభిస్తుంది అయితే స్థిర—సంకల్పంతో ఉండటం అవసరం. ఈ సమయంలో శుభకార్యాలు, ప్రయాణాలు అనుకూల మార్గంలో ఆలస్యాన్ని సూచిస్తవి.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

మీరు ఎంత నమ్మకంగా పనిచేసినా, ఎదటివారిని ఒప్పించటం కష్టం. పట్టుదలలు, పోటీలు పెట్టుకొని దండగలను భరించవలసిన అవసరం రాకుండా చూచుకొనండి. ఈ సమయంలో సంతోషంతో శ్రమను భరిస్తారు. ఒకరిద్దరు ఆప్త మిత్రులు మీకు దూరం కావలసిన స్థితి ఏర్పడుతుంది. వృత్తిలో ఫలితం బాగుంటుంది. కుటుంబంలో సుఖం తక్కువ కావచ్చు. కాని, ఖర్చులు

మాత్రం యథాప్రకారంగానే ఉంటవి. ఇంతక ముందు ఆశ వదలుకొన్న పనులు నెరవేరుతవి. అదే విధంగా ధనంకూడా చేతికి వస్తుంది. బంధు మిత్రులు నిష్కరంగాను, చులకనగాను మాట్లాడుతారు. సాధ్యమైనంతవరకు తటస్థ పద్ధతిని అవలంబించటం మంచిది. 21, 22 తేదీలలో వస్త్రాలంకార ప్రాప్తి, శుభవార్తలు.

* * *

వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

మీ ప్రయత్నం కన్నాముందుగా కార్యం కలిసిరాగల సమయం. మనోవికాసం బాగుంటుంది. పదిమందినీ సంతృప్తి పరచగల మార్గంలో మీ కార్యక్రమాలను సాగించగలుగుతారు. అధికారులు బంధుమిత్రులు కూడా మిమ్ములను ఆదరాభిమానాలతో చూస్తారు. మీ వృత్తి వ్యాపారాలలో ఏ పని ఎలా సాగిస్తే ఏ విధంగా ఫలితాన్ని ఇస్తుందో తెలిసి ప్రవర్తించ గలుగుతారు. కలహాలువచ్చి మంచితనంగా సర్దుబాటు అవుతవి. విలువగల వస్తువులమీద ధనం వినియోగించే ప్రయత్నాలు, చేస్తారు. అధికారులను కలిసి సంప్రదించటం జరుగుతుంది. ఇతరులకు ఇచ్చిన—మాట క్రమక్రమంగా నెరవేరుతుంది. ప్రయాణం చేయగల అవకాశాలున్నవి.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

డబ్బు దుబారా కాగల సమయం. చిన్నచిన్న కలతలు వస్తూపోతూ ఉంటవి. పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది. బాహ్య విషయాలలో పైకి కనుపించే గొప్పతనం యథార్థంగా కనుపించదు. మీ శక్తిమీద మీరు నిలిచినా, ఇతరులు ఏమను కొంటారోననే ధోరణి మిమ్ములను విడువదు. ఆదాయం బాగానే ఉంటుంది. క్రొత్తవారిని కలుసుకొంటారు. ఉత్తర దిశనుంచి లాభవార్తలు తెలుస్తవి. శుభకార్య ప్రయత్నాలలో స్నేహితుల సహాయం లభిస్తుంది. వారం రెండవభాగంలో ఉపాయంతో అపాయంనుంచి తప్పించుకొనగలుగుతారు. పుండ్లు, కురుపులు, గాయము., మొదలయినవానివల్ల బాధ కలుగుతుంది. మీ వద్దనుంచి ఇతరుల రహస్యాలను సేకరించటానికి ప్రయత్నంచేవారుంటారు. జాగ్రత్తగా ఉండండి.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

గత రెండుమూడు వారాలలో కనుపించిన చిక్కులు క్రమంగా తగ్గుతవి. మానసికంగా కలిగిన అలసట తొలగుతుంది. వృత్తిలో ఉత్సాహం కలుగుతుంది. స్నేహితులతో కూడా మితంగా మాట్లాడటం అవసరం. మీ సొమ్ము తిని మిమ్ములనే వెక్కిరించేవారుంటారు. ధనవ్యయం అవుతుంది. కాని, చిక్కులు లేకుండా వ్యవహారాలనుంచి బయటపడతారు. ఇంతకుముందు అనుకున్న పనులు కొన్ని ఆరంభంలోనే ఆగిపోగలవు. బంధువులు వస్తారు. కుటుంబంలో ప్రశాంతత కనుపిస్తుంది. సుఖం నిమిత్తం ఖర్చులు పెరుగుతవి. అధికారులతో మంచితనంగా ఉండి, కార్యం సాధించుకొంటారు. క్రొత్త విషయాలు తెలుసుకొంటారు. మీ వ్రాతలలో పొరపాట్లు రాకుండా చూచుకొనండి.

* * *

కుంభం:

(ధనిష 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)


ప్రస్తుతం ముందుగా యోచించలేకపోతారు. దైవికంగా ఆ యా సమయానికి తగిన హంగులు లభిస్తూ ఉంటవి. కొంతాపాయం తప్పించే వార్తలు వస్తవి. కంటిముందు కార్యభారం కనుపిస్తున్నా అశ్రద్ధగా ఊరుకొంటారు. బంధువుల సహాయం అక్కరకు వస్తుంది. శుభకార్య ప్రయత్నాలు నెరవేరుతవి. భాగస్తులతో కలిసి చేయు పనులు లాభదాయకంగానే ఉంటవి. అయితే మనశ్శాంతి మాత్రం తక్కువ. విలాస వస్తువులు, అలంకరాలు— పీటిమీద మోజు కలుగుతుంది. ప్రయాణాలు చేస్తారు. ఈ సమయంలో ఇతరుల మాటను త్రోసిపుచ్చటానికి మనస్కరించదు. అనుసరించటానికి అవకాశం ఉండదు.

* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

ఈ వారంలో మీ కార్యక్రమాలు కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంటవి. ముందు సన్నాహం మాత్రం అధికం. కుటుంబ విషయాలలో చాలా హాయిగా ఉంటుంది. అవకాశం ఉన్నంతలో ఇతరులకు వాక్సహాయం చేస్తారు. మీ అంచనాలు, మీ సలహాలు ఇతరులు బాగా వినియోగించుకొంటారు. సభా—గౌరవం లభిస్తుంది. పుణ్యస్థలాలకు ప్రయాణం చేస్తారు. ఋణ, శత్రుబాధల నుంచి తప్పించుకొనే ప్రయత్నాలు అనుకూలిస్తవి. మీ నమ్మకాన్ని, ధైర్యస్థైర్యాలను తగ్గించే ప్రయత్నాలు చేస్తారు. మీ కార్యక్రమాలను చాలా జాగ్రత్తతో సకాలంలో సాగించగలుగుతారు. వారాంతంలో సంతోషవార్తలు తెలుస్తవి. జీర్ణకోశాలలో బాధ కనుపిస్తుంది. ఇతరుల పనులు పైన వేసుకొని బాధపడతారు. ★



కాశ్మీర్ బొకె టాల్క్‌తో గంటలుతరబడి సువాసనగా తాజాగావుండండి



అత్యద్భుతమైన, నాణ్యమైన కాశ్మీర్ బుకె కాన్కలు ఒక సౌందర్య టాల్క్...ఒక బేబీ పౌడరు

పూల గుచ్ఛంలోనికి చొచ్చినట్టుగావుంటుంది, కాశ్మీర్ బుకె టాల్క్ యొక్క చల్లని, పూలరేకు వంటి మెత్తదనాన్ని అనుభవిస్తే. వొళ్లు అంతా రాసుకొనండి, నవ వసంతపు ఘుమఘుమలతో రాజిల్లుతారు.



శిశువును సంతోషంగా హాయిగా వుంచండి! కాశ్మీర్ బుకె ప్రతి యితర ప్రత్యేక బేబీ పౌడరువలె మెత్తగా, సున్నితంగా వుంటుంది. మీ ఇద్దరూ ఉపయోగించదగిన ఒకే పౌడరు అందు బాటులో వుండటం ఎంత మేలు!



కాశ్మీర్ బొకె

పురుషులు వాంఛించే సువాసనగల టాల్కం పౌడరు

CB-6-19-TEL.

తల్లిచాటుపిల్లడు

లెఫ్టినెంట్ - జాన్ ఫ్లానిగాన్ (చికాగో - యు. యస్. ఎ)

అర్ధరాత్రి రెండుగంట లయింది. చికాగో ప్రిసింక్టు స్టేషనులో డ్యూటీలో ఉన్న సార్జంటు—వైట్‌వుడ్ ఎవెన్యూలో ఉన్న ఒక హోటల్లో జరిగిన దోపిడీ గురించి "ఇంటర్‌కామ్" (Inter-com) లో తెలియజేశాడు. నేను కారులో దూకి అక్కడకు వెళ్ళేసరికి మార్టిన్ చెవాస్కీ (హోటలు యజమాని) ఆయాస పడుతున్నాడు. ప్రాణాపాయం జరగలేదని సంతోషించాను. నన్ను చూస్తూనే జరిగిన సంఘటన చెప్పడం ప్రారంభించాడు.

"—అప్పటికి యింకా రెండవ్వలేదు. టైము. నేను హోటలు మూయబోతుండగా ఎవరో ఒక వ్యక్తి లోపలకు వచ్చాడు. నేను లేచి, రండి! రండి! కూర్చోండి. ఇంకా మూసెయ్యలేదు. అంటూ అతన్ని ఆహ్వానించాను. ఆ సమయంలో ఇంకా ఎవరో యిద్దరు ముగ్గురున్నట్టున్నారు. హోటల్లో — వాళ్ళల్లో మెడార్డ్ బుసాకె—అతనే—పోలీసు ఉద్యోగి బహుశా మీకూ తెలిసుండాలి- -అతనూ ఉన్నాడు" అని కంఠం సవరించుకుని మళ్ళీ ప్రారంభించాడు.

'—సరే ! ఆ వ్యక్తి ఏమీ మాట్లాడలేదు. జేబులోంచి రెండు పిస్టల్స్ తీసి, నాకేసి కఠినంగా చూస్తూ "డబ్బు సంగతి చెప్పు" అని గర్జించాడు.

"పక్కనే కూర్చున్న బుసాకె గమ్మున లేచి, పిస్టల్ మీద చెయ్యి వెయ్యబోయేసరికి—మర్యాదగా చేతులు పైకెత్తండి—లేకపోతే ఎవరో ఒకళ్ళు చావవలసివస్తుంది" అన్నాడు.

"నాకు ఖంగారు పుట్టి—వద్దు మిస్టర్ బుసాకే ! మీ పిస్టల్ వదిలెయ్యండి. అనవసరంగా చావులు, హత్యలు ఎందుకు అన్నాను నేను. నా మాటమీద విలువుంచి బుసాకే పిస్టలు వదిలేశాడు. ఆ వ్యక్తి అతని పిస్టలు స్వాధీనపరుచుకుంటూ 'అదీ అలా ఉండాలి తెలివంటే—ఊ—ఇహ గమ్మున డబ్బిచ్చెయ్యండి—చిల్లరొద్దు—నోట్లిస్తే చాలు—ఊ' అన్నాడు— నేను ఆనాడు సంపాదించిన 60 డాలర్లూ అతని చేతిలో పెట్టేసరికి—ఊ అని తల తాటించి, మరో క్షణంలో మెరుపులా మాయమైపోయాడు బుసాకే లేచి, ఆ వ్యక్తి వెంట పడ్డాడు గానీ—మరో నిముషానికి బుర్ర గోక్కుంటూ తిరిగొచ్చేసి ప్చ్—ఇట్టే అంతర్ధానమైపోయాడు. పైగా బైట కటిక చీకటి—ప్చ్ అంటూ కూర్చున్నాడు." అంటూ మార్టిన్ చెవాస్కీ ఆయాసంతో చెప్పి ఆగాడు

ఆ వ్యక్తిని గురించిన వివరాలు చెప్పడానికి ఆ సమయానికి బుసాకె అక్కడ లేకపోయినా, చెవాస్కీ అన్ని వివరాలు చక్కగా చెప్పాడు. అతను చాలా చిన్నవాడులా ఉన్నాడనీ, నల్లటి జుట్టుతో—సన్నగా—ఓ మోస్తరుగా అందంగానే ఉన్నాడనీ, జేబులోని పిస్టల్సు కనబడనంత పొడుగాటి, నల్లటి చొక్కా వేసుకున్నాడనీ చెప్పాడు.

బుసాకే వచ్చేలోగానే—ఆ వ్యక్తి ఎవరైనదీ నేను చూచాయగా ఊహించాను. ఆనక అతను వచ్చి మరికొన్ని వివరా లిచ్చి—అంత గమ్మున అంతర్ధానమై పోయే వ్యక్తిని తనెక్కడా చూడలేదని చెప్పాడు. ప్రిసింక్టు స్టేషనులో మే మిద్దరం ఈ విషయంమీద మరి కాస్సేపు మాట్లాడుకున్నాము. ఏప్రియల్ మొదటి తేదీన (1955) నా రిపోర్టు చూసి, లెఫ్టినెంట్ ఫ్రాంక్‌పేప్ సాలోచనగా తలూపి, "జాను యిది నిజంగా అతని పనే—కార్పెంటర్—అతను తప్ప ఇలా ఎవ్వరూ చెయ్యలేరు. ఇది అతని పదిహేడో దోపిడీ ! ఈసారితో అతని ఆటలు కట్టాలి" అన్నాడు.

ఫ్రాంక్ పేప్ ముఖం కోపంతో ఎఱ్ఱబడింది. అతను చాలా నికార్సయిన పోలీసు ఉద్యోగి. చికాగోలో అతన్ని ద్వేషించని నేరస్థులు, ద్వేషించే 'మంచివారూ' లేరు.

ఫ్రాంక్‌పేప్‌తో మాట్లాడాక నేను స్టేషనుకు వచ్చి—రిచర్డ్ కార్పెంటర్— ఫైలు తీశాను. అతన్ని గురించిన ఆరాలు 1953 డిశంబరునుంచీ ప్రారంభం అయ్యాయి. అతని ఎత్తు అయిదడుగుల పదకొండు అంగుళాలు—బరువు 165 పౌన్లు—ఒక్కోసారి మీసం కూడా ఉంటూంటుంది. అతని వయస్సు 26 సంవత్సరాలు. చాలా దోపిడీలు చేసిన ఘనత ఉంది. ఇటీవల ఆ ఘనత మరీ విజృంభించింది. రిచర్డు సామాన్యంగా బైట ఊళ్ళకి వెళ్ళి దోచడు. చివరికి చికాగోలో కూడా పెద్ద పెద్ద చోట్లకి వెళ్ళనే వెళ్ళడు. చిన్న చిన్న కొట్లూ, 'బార్' లూ, లాండ్రీ—షాపులూ, సందర్శిస్తూ బుల్లిబుల్లి దొంగతనాలు చేస్తూంటాడు. ఎన్నడూ మారువేషం గానీ, ముఖానికో ముసుగు కాని వేసుకోలేదు. 'ఇంతవరకు' ఎవర్నీ చంపినట్టు లేకపోయినా, ఇకముందలాటి పని చెయ్యడని అట్టే నమ్మకం కూడా లేదు.

అతను చేసిన దోపిడీలు—వాటి రికార్డులూ చూస్తే—అతను సామాన్యంగా కారుమీద పారిపోడనీ, కుక్కున వచ్చి తక్కున అంతర్ధానమైపోతాడనీ, రెండు చేతులలో రెండు పిస్టల్సుతో ప్రత్యక్షమై 'ఆ షాపువాళ్ళని' భయపెట్టడానికి తుపాకీ హేమర్ను (తుపాకీ చెవియందలి గుర్రము) టిక్ టిక్ మనిపిస్తాడనీ, మనోవేగంతో సమానంగా పరుగెత్తుతాడనీ—నికరంగా ఇరవై అయిదు డాలర్లే రోజుకు దొంగతనం చేస్తాడనీ, తీరా వంద డాలర్లు దొరికితే, గ్రాలోజు బావని జోలికి పోనే పోడనీ—తెలుస్తుంది. నికరంగా షాపులూ, అంగళ్ళూ మూసుకునేవేళకి, పగలల్లా సంపాదించిన డబ్బు లెక్కలు కట్టుకునే సమయంలో ఠంచనుగా వచ్చి ఆ లెక్క 'జమ' కట్టించుకుని యిట్టే అంతర్ధానమై పోతాడు. తన ఆనవాళ్ళూ, వేలిముద్రలూ ఎవరికీ అందకూడదని, ఎప్పుడైనా సారా దుకాణాల కెళితే, తను తాగిన గ్లాసు బద్దలకొట్టి మరీ పోతాడు.

"—భయపడకండి ! ఎందుకలా గాభరా—పడతారు ! నే చూడండి— గాభరా పడుతున్నానా ? స్థిమితంగా కూర్చుని, లెక్కంతా నాకు జమ కట్టెయ్యండి. నా కేదీ ద్రోహం తలపెట్టకపోతే మీకేం భయంలేదు—" అని తనను రిచర్డు కార్పెంటర్ బుజ్జగించినట్టు కొట్టు యజమాని చెప్పాడు.

తన గల్లాపెట్టెలో ఉన్న 300 డాలర్లు, ఇట్టే తీసుకుని, అట్టే మాయమయ్యాడనీ, తను ఆ విషయం గ్రహించేసరికి అతను ఆ ప్రాంతాల్లోనే లేడనీ—అంతా క్షణాలమీద చేస్తాడని మరో హోటలు యజమాని తెలియజేశాడు.

ఓసారి రిచర్డు ఓ యింటికి దోపిడీకి వెళ్ళేసరికి—అంతలో యజమాని వచ్చి అతన్ని— ఇంటి ఆవిణ్ణి చూసి ఉగ్రుడైపోయాడని, అతను చంపేస్తాడేమో అనే భయంతో పరుగెట్టి అప్పుడే వస్తున్న ఓ టాక్సీలో ఎక్కి, యీ విషయము చెప్పి వేగంగా పొమ్మని హెచ్చరించాడట. డ్రైవరు చచ్చీ చెడీ జనసమ్మర్దంలేని సురక్షితమైన ప్రదేశానికి తీసుకువెళ్ళేసరికి అతనికో 20 సెంట్లు మాత్రమే యిచ్చి పారిపోయాడని—ఆ కారు—డ్రైవరు చెప్పాడు. రిచర్డ్ కార్పెంటర్ తన కష్టార్జితంలో అయినవాళ్ళకు తప్ప మరెవ్వరికీ, ఏ స్థితిలోనూ ఎర్రని పైసా కూడా యివ్వడు. చాలామంది దోపిడీదార్లలా అతను బీదసాదలకు ఏమీ పంచిచ్చినట్టు లేదు.

ఓసారి—కొన్ని నెలలపాటు -ఉత్తర కరోలినా ఎవెన్యూలో—చెవిటి, మూగల "కార్నోవర్ హోమ్" శరణాలయం వంటిది) లో దాక్కున్నట్టు మాకు ఆచూకీ తెలిసి, ఆ యింటిని చుట్టుముట్టి సోదా చేసేసరికి—రిచర్డ్ ఆనాటికి పదిహేను రోజుల క్రితమే పరారీ అయినట్టు తెలిసింది.

వైట్‌వుడ్ హోటల్లో దోపిడీ జరిగిన రెండు నెలలపాటు మేమతనికోసం ఆరాలు తీస్తూనే

33-వ పేజీ చూడండి



"ఆశ(యా)లు పండినతోట ఆమె జీవితం"

తెర మీద తెర వెనుక

పిరాజీ

వెనుకటి కథ

శ్రీమతి సావిత్రి 'కెరీర్' చాలా పెద్దదేగాని, వయస్సుమాత్రం చాలా తక్కువ. పుట్టిన ఊరు బెజవాడ (ముప్ఫైఆరులో కాబోలు) చిన్నప్పట్నించి నాట్యం నేర్చుకుంది. నటించాలనుకోకపోయినా, డ్యాన్సు చేయాలనుకున్నది. వాస్తవానికి అరుణోదయా నాట్యమండలిలో చాలా ప్రదర్శనలిచ్చిందట కూడా.

"చిన్నప్పుడు అంజలీదేవిగారి, నాగేశ్వరరావుగారి సినిమాలు చూసేదాన్ని ఎక్కువగా .... అసలు సినిమాలు ఎక్కువగా చూసేదాన్ని" అన్నది. 14 వ ఏట తెరమీద అగుపించిన శ్రీమతి సావిత్రి.

ఇవాళ సావిత్రి పైన పేర్కొన్న యిద్దరు అగ్రస్థాయి తారలతోను సమాన స్థాయికి వచ్చేసిందనే చెప్పాలి. ఐతే నే నిదివరకే పేర్కొన్నట్లు యిది యిక్కడ చెప్పినంత సులువుగా జరిగినది కాదు. నిరంతర నిర్విరామ కృషి, ప్రయత్నమూ ఉన్నాయి ఇందులో.

శరవేగం: అతివేగం

ఆమాటకొస్తే "ఫెల్యూర్ యీజ్ ది స్టెప్పింగ్ స్టోన్" అన్నమాట కూడా ఈమెపట్ల రుజువైంది.

'సంసారం' లో "ఈ అమ్మాయి పనికిరా"దన్నారు. అనుకున్న వేషంగాక మరో "చిన్న" వేషం యిచ్చారు. అయితే ఆ "ఫెల్యూర్" యింత పెద్ద "మందిరా"నికి పెద్ద మెట్టు అవుతుంది అని ఎవరూ అనుకోలేదు—సావిత్రి తెలుగు, తమిళ "పాతాళ భైరవి" లలో కూడా ఒక నృత్య సన్నివేశంలో అగుపించింది. కాని, యీ రెండు సందర్భాలలోను ఆమె టాలెంట్‌గాని, అద్భుతమైన నటనాశక్తిగాని కనిపించలేదు. ("1951 నవంబర్ 5"ట—ఆమెకున్న జ్ఞాపకశక్తి నన్ను చకితుణ్ణి చేసింది.)

'శాంతి' అనే సినిమాలో 'సావిత్రి ముసలి మొగుడు ప్రక్కన పడుచు పెళ్లాం వేషం వేసింది—ఆ ముసలి మొగుడు వేషం ఎవరో తెలుసా? కీ. శే. గోవిందరాజుల సుబ్బారావు—నిజంగా అది క్రెడిటే!

కాని, అసలు "సావిత్రి" ని 'ఓహో' అన్న సందర్భం "అమ్మయ్యో! ఈ అమ్మాయి ఫీల్డేలుతుంది. ఏ వేషమేనా సరే యింకేముంది" అని అందరూ గొప్పగా చెప్పుకున్నదీ, మెచ్చుకున్నదీ ఐన కీర్తి పార్వతి 'పాత్ర' వల్లనే వచ్చింది.



'మాగజీనులు చదవడం నా హాబీ' సావిత్రి

ప్రేక్షకుల కంట తడి పెట్టించిన చిత్రం "దేవదాసు" లోని పార్వతి. సావిత్రిని నటిగా ఒక స్థాయికి తెచ్చి "ఇక ఈ రాజ్యంలో భవిష్యత్తు నీది—ఏలుకో" మన్నదనే చెప్పాలి. శరత్ "పార్వతి" కామె ప్రశంసనీయమైన రూప మిచ్చింది.

శ్రీమతి సావిత్రిని విజయావారి "పెళ్లిచేసి చూడు" చిత్రంలో చూసినవారు కొందరేనా గంభీరమైన పాత్రలలో రాణిస్తుందని తీర్మానించి ఉంటారు. ఆమె కా చిత్రం ఒక మంచి "మలుపు."

మైలురాళ్లు గీటురాళ్లు

ఆ తర్వాత "అర్ధాంగి", "మిస్సమ్మ", "కన్యాశుల్కం" యివి మచ్చుతునకలు.

వాస్తవానికి దరిమిలాన ఆటా, పాటా తెరకు తగ్గ గ్లామర్—అన్నీ అభ్యాసంవల్లా స్వతస్సిద్ధంగానూ, పుష్కలంగానూ ఉన్న ఈమెను కూడా "మధురవాణి" పాత్రకు అతుకుతుందా? లేదా? అని చాలామంది అప్పట్లో అనుమానించారు. 'కన్యాశుల్కం' నాటకాన్ని తెర కెక్కించడమే ఒక ప్రయత్నమైతే, అందులోని 'మధురవాణి' పాత్రను ధరించడం ఒక "పరీక్ష".

సావిత్రి ఆ పాత్రను అర్థం చేసుకున్నది. అప్పారావుగారి భక్తులలో కొందరికి ఆమె 'నటన' నాటకంలోని "మధురవాణిని" స్ఫురింపజేసింది. చురుకైన పాత్రలలో ఉషారుగా రాణించిన శ్రీమతి సావిత్రికిది ఒక తురాయి'—'మిస్సమ్మ' లో కూడా ఈమె నటన — అప్పటికే అందరినీ విరివిగా ఆకర్షించిన ఆమె గ్లామర్‌ను కాదని రాణించింది.

"గ్లామర్ సాధారణంగా తారలను తయారు చేస్తుంది గాని, ప్రతిభ వారిని ఆ తారాపథాన నిలుపుతుంది" అని మనం భావిస్తే—శ్రీమతి సావిత్రిపట్ల ఈ వాక్యం నిజమవుతున్నది.



శ్రీమతి సావిత్రి నటనలో ఒక పరిణతి వచ్చిన తర్వాత—ఆమె స్థిరపడి అగ్రస్థాయి నందుకున్న తర్వాత ఏ చిత్రంలోను చెడ్డపేరూ, బాగా చెయ్యలేదన్న అపవాదూ రాలేదు. 'దొంగరాముడు', 'భలేరాముడు' మొదలు 'మాయాబజార్' 'తోడికోడళ్ళు' వరకూ ఆమెకు విజయపరంపరగా చిత్రాలు ఉన్నాయి.

ఈమె రెండు భాషల్లోను అగ్రస్థాయికి వచ్చిన తర్వాత తెనుగులో వచ్చిన చిత్రాలలో "వెలుగు నీడలు", "మంచి మనసులు", 'మాబాబు' మొదలైనవి "హైక్లాస్"గా చెప్పుకున్న చిత్రాలు అందరూ ఒప్పుకున్న చిత్రాలు.

"ఈమె నటించిన "పాశమలర్", "పావమన్నిప్పు", 'కప్పలోట్టియ తమిళన్' చిత్రాలన్నీ ఒకే ఏడాది కాబోలు ఘన విజయాన్ని సాధించాయి.


"పాశమలర్"ను రక్తసంబంధంగా తెలుగులో తీశారు. ఆమె అదే పాత్రను నిర్వహించింది. (తమిళంలో శ్రీ శివాజీ, తెలుగులో మీకు తెలుసుగా "శ్రీ ఎన్. టి. ఆర్" నటించారు.) ఈ చిత్రంలో ఈమె నటన అఖిలభారత స్థాయిని నిలిచింది. శ్రీమతి సావిత్రికి ఈ చిత్రంలోని "రాధ" పాత్ర తెచ్చినంత పేరు మరో చిత్రం తేలేదేమో.

ఆమెను హిందీ సినిమాల గురించి అడిగినప్పుడు "నా తమిళ చిత్రాలు హిందీలో తీస్తే—అందులో నేను నటించి ఉదాత్తంగానూ, ఉత్తమంగానూ పాత్రపోషణ చేయగలను గనుక వాటినే ఒప్పుకుందా మనుకుంటున్నా" నన్నది. ఆమె ఆకాంక్ష, ఆశయమూ కూడా బలంగానే ఉన్నాయి.

అందువల్ల తనకు పూర్తి స్వాధీనంలోను, ధైర్యంగానూ ఉన్న పాత్రలను ధరించగల అవకాశ మొకటే వస్తుంది. ఆమె ఇటీవల తన హిందీ సినిమాలకు బొంబాయి వెళ్ళింది. 'అక్కడి లైఫ్' అంతా కాస్మాపాలిటన్‌గాను—కొత్త మన మద్రాసు తీరుకు భిన్నంగాను ఉంటుంది—అన్నది.

మద్రాసులో నిర్మాణమయ్యే హిందీ చిత్రాలైతే ఆ దారి వేరు—లేకపోతే బొంబాయిలో తనకు వచ్చిన పాత్రలు రావడం—వాటి నిర్వహణకై అక్కడికీ యిక్కడికీ రావడం, పోవడం అనేవి అనేక వ్యయప్రయాసలకు చెందినవి" అని ఆమె అభిప్రాయం.

"బొంబాయిలో ఉన్నప్పుడు కూడా ఈ



'సన్మానాలు, సత్కారాలు సావిత్రి జీవితంలో మంచి మైలు రాళ్ళు'

తెరమీద-తెరవెనుక

మద్రాసు భోజనమే తెప్పించుకు తిన్నాను" అన్నదామె.

శ్రీమతి సావిత్రికి తమిళ సినీరంగం నిజంగా బంగారు సోపానాలు కట్టింది. ఆమె యివాళ పేటెంటుగా ధరించిన పాత్రలు కూడా తమిళ కథలనుంచి వచ్చినవే.

"మీరు సినిమాల పూర్తి అయ్యాక ఏం చేశారు—ఏదేనా ఉత్సవం లాంటిది.... ..."

"శతచిత్ర యాత్ర పూర్తవగానే తిరుపతి యాత్ర చేశా" నన్న దామె—ఆమెకు గల దైవభక్తి, ఆత్మవిశ్వాసం—రెండూ ఆ మాటల్లో ధ్వనిస్తాయి.

ఇంత కొంచెం కాలంలో, ఊర్ధ్వస్థాయి నందుకున్న ఈ తారకు చాలా విషయాలలో నిర్దుష్టమైన భావాలున్నాయి.

(మురిపించే మువ్వ అనుకుంటాను ఆమె నూరో చిత్రం, లేదా ఈ చిత్రం తాలూకు అటువంటి చిత్రమో అయ్యుండాలి.)



చిలిపిగా సావిత్రి జోరుగా కారు నడపడం ఆమె హాబీ

తెరమీద - తెరవెనుక

శ్రీమతి సావిత్రిని "మీరు బెంగాలీ సినిమాల్లో నటించరాదా ? అని అడిగాను.

"వద్దు బాబూ ! మళ్లీ అదో కొత్తభాష; కొత్త గోల" అన్నదామె.

సాధారణంగా ఆమె పాత్రను పూర్తిగా జీర్ణం చేసుకుని, బాగా స్టడీచేసి అందులో లీనమై నటిస్తుంది. రక్తసంబంధం తాటాకు మాతృక అన పాశమలర్‌లో ఒక ఘట్టంలో ఆమెకు 'హిట్' లాంటిది వచ్చింది. తరువాత పాలు కోల్పోలో గంభీరమైన సన్నివేశాలలో ఆమెకు ఇటువంటిది వస్తూనే ఉన్నది పూర్తిగా స్టడీచేసి ఆమె తాదాత్మ్యం పొందుతుంది పాత్రలో.

సాధారణంగా ఇటీవల శ్రీమతి సావిత్రి గణేశన్ ప్రేక్షకులు తనను యెటువంటి ఉదాత్తమైన పాత్రలలో ఇష్టపడుతున్నారో అటువంటి చిత్రాలలోనే నటిస్తున్నది. "డ్యూయట్‌లలో వచ్చే డాన్సుల్లాంటివి కాదు గాని" పెద్దపెద్ద నృత్యాలూ, నృత్య నాట్యాదులు నిండిన పాత్రలనూ ఆమె అంగీకరించడంలేదు. అలాగే ప్రత్యేకమైన తత్వంగల పాత్రలను తప్ప ఆమె ఒప్పుకోడంలేదుట.



ఫొటోజెనిక్ 'సావిత్రి'

శ్రీమతి సావిత్రి సెట్‌ల మీద పాత్ర నైజాన్ని, తత్వాన్ని తాను అర్థం చేసుకున్న విధంగా మననం చేసుకున్న తీరుగా, ఆకళింపు చేసుకున్న తర్వాత, సలహాల నివ్వడానికి వెనుకాడదు.

వెనుకటికి "ఒక చిత్రంలో ఈ డైలాగును ఇలా కాదు ఇలా చెప్తానన్నదిట ఆమె" కాని ఆ దర్శకుడు "మేం చాలా కృషిచేసి తయారు చేశాం ఆ డైలాగును నువ్వు మార్చ నక్కరలేదమ్మా" అన్నాడట.

ఇందువల్ల ముంచుకుపోయేదేమీ లేదు గాని తరువాత ఆ దర్శకుడు వచ్చినప్పుడు, మరో తన చిత్రంలో నటించమని కోరినప్పుడు ఈమె అంగీకరించకపోవడం జరిగిందట. "పేర్లెందుకు లెండి, సాధారణంగా జరుగుతున్న తీరు యిలా ఉంటుంది" అన్నదామె.

శ్రీమతి సావిత్రి ఈనాడు తనకు నచ్చిన, ప్రేక్షకులు మెచ్చిన పాత్రల నెన్నుకోగల స్థాయి నార్జించుకున్నది. ఇది ఎంతైనా ప్రశంసించగల సంగతి. ఆమెకు ఇవాళ అన్ని కోర్కెలూ, ఆశయాలూ ఫలించాయి.

"ఇంతవరకూ నిర్మాణ రంగంలో దిగుదామని" అనుకోడం లేదామె.

మి త భా షి ణి

శ్రీమతి సావిత్రికి గల సుగుణాలలో మితభాషణ మొకటి పేర్కొన దగ్గది. ఆమె చాలా తక్కువ మాటలలో ఎక్కువ భావాలను ఇమిడ్చి మాట్లాడుతుంది.

ఆమెకు కార్ డ్రైవింగ్‌లో థ్రిల్ ఎక్కువే గాని ఇటీవల శ్రీవారి మాటమీద అది కాస్త తగ్గించుకున్నది. "తలకాయ నొప్పి వస్తే మాత్రం మాత్రలు మింగదామె...." అవి 'ఎల్లర్జీ' ఆమెకు—వేసుకోదు.

ప్రస్తుతం ఆమె చాలా తెలుగు చిత్రాలలో నటిస్తున్నది. పరిణతి చెందిన ఈమె నటన ఉత్తరాది రెండు చిత్రాలలోనూ రాణించాలని కోరుతున్నాను. అంతేగాదు; ఇదే స్థాయిన ఈమె మరిన్ని చిత్రాల్లో నటించి పేరూ ప్రఖ్యాతీ గడించాలని ఆశిస్తున్నాను. ★

తల్లిచాటు పిల్లడు

27-వ పేజీ తరువాయి

ఉన్నాము. చివరికి తేలిందేమీ లేకపోడంవల్ల మేమంతా ఒకచోట పోగై—ఏదైనా ఉపాయం వలనో, ఆడవాళ్ల సహాయంతోనో, అతన్ని పట్టుకో వచ్చుని తీర్మానించాము. ఆ పథకం ప్రకారం అతని ఫోటోలు—దారిలో కనిపించిన ప్రతి స్త్రీకి, ప్రతి వ్యక్తికి—షాపు షాపులకూ చూపిస్తూ తిరిగాము. కానీ, అతని విషయం రవ్వంత కూడా తెలియ లేదు. బహుశా అతగాడి కెవరూ స్నేహితులూ, హితులూ, సన్నిహితులూ లేరేమో! నక్కలా ఒంటరి వాడే అయ్యుంటాడనే మా అనుమానం తీర్మానం అయింది.

ఇహ అతన్ని గురించి ఆరాలు తెలుసుకోవా లంటే—ఓ మనస్తత్వశాస్త్రజ్ఞుణ్ణి కలవాలేమో అని, మాలో కొంద రభిప్రాయ పడ్డారు. అతను చికాగోలో కొంచెం దూరంలో ఉన్న ఒక ఆసామీ ఇంట్లో పనిచేసేవాడిలా ఉంటూ—రాత్రివేళల్లో తన పనులు చూసుకుంటున్నట్లు అచూకీ తెలి సింది

*　　*　　*

కార్పెన్టర్ 1929 లో పుట్టాడు. అతని పదోఏట అతని తలిదండ్రులు పోట్లాడుకుని, విడా కులు పుచ్చుకున్నారు. ఇది జరిగిన కొన్నాళ్లకు అతని తండ్రి కారు—ప్రమాదంలో చనిపోయాడు. అతను చివరికి తన జీవితం భీమా కూడా చెయ్య నందువల్ల వాళ్లకి ఆర్థికంగా ఏమీ మిగల్లేదు. కార్పెన్టర్ తల్లి తన కొడుకు భవిష్యత్తుకోసం అధిక శ్రమపడి గమ్మున రోగిష్ఠి మనిషై కూర్చుంది. ఆమెకు ఒక పూరిపాక—రిచర్డుగాక మరో యిద్దరు ఆడపిల్ల లున్నారు. వాళ్ల ముగ్గురూ చాలా అన్యోన్యంగా ఉండేవారు. రిచర్డ్ మాత్రం స్వతహాగా 'తల్లి బెంగ' మనిషి. రోజూ తల్లి ఒళ్లో కూర్చోడం అలవాటు చేసుకుని, ఏనాడైనా అలా జరక్కపోతే, ఎలుగెత్తి "అమ్మా! నన్నొం టరి జేశావా" అని కంట నీరు పెట్టుకునేవాడు. ఆమె గత్యంతరంలేక, అతన్ని చివరికి అనాథ శరణా లయంలో జేర్చింది. అనాథ శరణాలయం జీవితంలో అతను చదువు సంధ్యలమీద, స్కూలు పనులమీద శ్రద్ధ చూపక, ముద్దుగా, మొద్దుగా బొద్దుగా పెరిగాడు.

పదహారోఏట తన యీడు కుర్రాళ్లతో చదవ లేక, పదోఏడున్న పిల్లల జట్టుతో కలిసి చదువుకి కూర్చునేవాడు. ఆనక—చదువయ్యాక, అతను చెయ్యని ఉద్యోగం లేదు. ఓడ గుమాస్తా, లారీ డ్రైవరు, సర్వరు, క్లీనరు మొదలు చివరి పనుల వరకు చేశాడు. ఎటొచ్చీ ఏ ఆసామీ మాత్రం అతన్ని పట్టుమనో నెలైనా తన దగ్గరుణ్ణిచ్చు కునేవారుకాదు. ప్రతీ ఉద్యోగం ఊడాక ఎలుగెత్తి తల్లిని తల్చుకుని ఏడ్చేవాడు.

ఎద్దెనిమిదోఏట అతన్ని 'మిలిటరీ' భరించింది. కాని, అక్కడ కూడా అతను బుద్ధిమంతుడు కాలేదు. వీలైనప్పుడల్లా, మిలిటరీ సామగ్రి, వీలైన యితర వస్తువులూ, శక్తివంచనలేకుండా సర్వ నాశనం చేసి పెద్దవారిచేత 'ఛీ—ఛీ' అనిపించు కుని, డిస్మిస్ చెయ్యబడి, బైటపడ్డాడు. కానీ సైన్యంలో పనిచేసి, బయటికి రావడంవల్ల తనకి తుపాకీ అతి నేర్పుగా ఉపయోగించడం వచ్చిందని మహా సంబరపడ్డాడు. రిచర్డ్ మంచి సంగీతమన్నా, పాటకాలన్నా ప్రాణం పెట్టేవాడు. తన తల్లి ఒడిలో తన చిన్నతనం గుర్తుకు తెచ్చుకుంటూ—ఆదివారాలు సంగీతం వింటూఉండేవాడు. అతని కష్టార్జితంలో చాలా భాగం రికార్డులకే అయిందని అనేవారు. అతను కొత్తగా దోపిడీలు ప్రారంభిం చిన రోజుల్లో—తుపాకీ పట్టికున పట్టుకెళు తున ందుకు పట్టుకుని—ఓ చిన్నవార్నింగ్ ఇచ్చి వదలిపెట్టారు. ఆనక మరో పదకొండు నెల లయ్యాక—అతను తన రెండు తుపాకీలూ తుడుచు కుంటుండగా పేలి, అతని తల్లికి తగిలాయని పట్టుకున్నారు. కానీ, ఆమెకు పెద్దగా గాయాలు తగలలేదు. తన అల్లారుముద్దు కొడుకును నిర్బం ధించినందు కావిడ పోలీసులను దుమ్మెత్తిపోసింది.

ఆనక 1951 లో ఒక టాక్సీ డ్రైవరువద్ద నుంచి 8 డాలర్లు లాక్కుని, అతన్ని తుపాకీతో బెదిరించిన నేరానికి పట్టుకున్నారు. ఆ సమయంలో

ఒక పెద్దమనిషికి నారింజ తోట ఉండేది. పళ్ళన్నీ కోసి బజారుకు పంపిద్దామని దాచి పెట్టాడు. ఇంతలో ఆయన ఇంటికి చాలామంది అతిథులు వచ్చారు. వీరిలో కొందరు బావున్నాయని సగం పళ్ళు తినేశారు. ఇది విన్న పెద్దమనిషికి కోపం వచ్చి అతిథు లలో కొందరిని నిలదీసి అడి గేశాడు:

"ఏమిటిదంతా! పళ్లేమయినా చెట్లమీద కాస్తున్నాయను కున్నారా?"

కె. వి. ఎస్.

అతన్నెవరూ చూడకపోయినా—పోలీసు లతన్ని అనుమానించి, పట్టుకుని, సోదాచేసి, అతన్ని జేబులో ఉన్న 8 డాలర్లు స్వాధీనపరచు కుని, కోర్టుకు హాజరు పెట్టారు. ఈసారి అతన్నో సంవత్సరం జైల్లో పెట్టమంది కోర్టు.

జైల్లో ఉన్నంతకాలం అతను సోదరబృందంతో కలవక, ఎప్పుడూ వేరుగా, ఒంటిగా కూర్చునే వాడు. అతని తల్లి మాత్రం అతన్ని చూడడానికి తరుచు వచ్చేది. వచ్చేటప్పుడు బిస్కట్లు, కేకులు కొని తెచ్చేది. కార్పెన్టర్ అవి ఎవ్వరికీ పెట్ట కుండా, తనొక్కడే తినేవాడు. సోదరబృందం అతన్ని "తల్లిచాటు పిల్లడు" అని ఎగతాళి చేసేవారు.

జైలునుంచి వచ్చాక—ఎన్నడూ తుపాకీ పట్ట నని శపథం చేసి, ఓ టాక్సీడ్రైవరుగా జేరి వారానికో ఎనభై డాలర్లు సంపాదించేవాడు. మద్య పాన మైకంతో మత్తెక్కి ఆటలాడే హోటళ్లకు గాని, అలాటివాళ్లని గానీ, అతను తన టాక్సీ ఎక్క నిచ్చేవాడు కాదు. ఎప్పుడూ వంటరిగానే ఉండే వాడు. చాలా అరుదుగా, ఎప్పుడైనా ఒకసారి తో బుట్టువులతో "స్కేటింగ్ రింక్" (Skating Rink) కి వెళ్లేవాడు.

"అతనికి నిజంగా స్కేటింగ్ రాకపోయినా ఆడవాళ్లం మేము ఒంటరిగా వెళ్లడం యిష్టంలేక, తనూ వచ్చేవాడు. విసుగులేని మనిషి—కార్పెన్టర్ నిజంగా చాలా మంచివాడు" అని అతని మేనగోడలు ఓసారి చెప్పింది.

కార్పెన్టర్—తనకి కొత్త బట్టలు లేకపోయినా ఆ ముగ్గు రాడవాళ్లకి మాత్రం మంచి బట్టలు కొని తెచ్చేవాడు. జీర్ణావస్థలో ఉన్న బూట్లూ, అంతకి ఏమాత్రం తీసిపోని సూటూ, అత నెప్పుడూ వదిలేవాడు కాదు. నేరస్థుడతో అతను మంచిపేరు గడించుకున్నప్పుడు కూడా — అతని తాత తేలిగ్గా నవ్వేసి, "ఛచ్ఛా—మా వాడుట్టి అమా యకుడు—పాపం—ఎన్ని చిక్కు లొచ్చినా రోజుకి రెండు చుట్టలు తెచ్చి యిస్తాడు నాకు" అంటూ ఆనందించాడు.

రిచర్డ్ కార్పెన్టర్ 'యిలా' ఐపోడానికి కేవలం పోలీసులే కారణం అని అతనివాళ్లంతా నమ్మేవారు. 1953 వ సంవత్సరం—డిశంబరు 4 నుంచీ మళ్లీ అతను విజృంభించాడు. చేతివాటులో ఉన్న ఓకారు తస్కరించి, దాన్నో ప్రమాదానికి గురిచేసి, ఆ పక్క నున్న ఒక హోటల్లోకి జొరపడి 100 డాలర్లు బిమకట్టించుకు చక్కా పోయాడు. ఆనాటినుంచీ అతను మళ్లీ వాళ్ల వాళ్ల దరికి రానేలేదు.

చేతుల్లో రెండు పిస్టల్సుతో యథోచితంగా దోపిడీలు చేస్తూ చట్టున మాయమవ్వడం ప్రారం భించాడు.

ఇదేవిధంగా పద్దెనిమిది నెలలు పోలీసుల కళ్లల్లో కారంజల్లి తప్పించుకు తిరిగాడు. అతన్ని పట్టుకునే ఉత్సాహం పోలీసుల్లో ఎక్కువైనా, ఫలితమేం కనుపించలేదు. కానీ 1955 లో ఓ విచిత్ర సంఘటన జరిగింది. నా స్నేహితుడు పోలీసు డిటెక్టివ్ మర్ఫీ — ఆరోజు తన యింటి నుంచి రైల్లో వస్తున్నాడు. అతను అనాడు మేము పెట్టిన మీటింగుకి హాజరై, రిచర్డ్ కార్పెన్టర్ని గురించి తెలిసున్నవా డవడంవల్ల—అదే ట్రైనులో ఓమూల పిస్టలు పుచ్చుకు కూర్చున్న 'అతన్ని' చూసి చూచాయగా అనుమాలు పట్టి అరెస్టు చేశాడు. చేసి, రూజ్ వెల్టు రోడ్ ప్లాట్‌ఫారం మీదుగా తీసుకెళుతూ, తన జేబులో ఉన్న 'ఆ' వ్యక్తి ఫోటోతో 'ఇతని' పోలికలు కలుస్తాయేమో అని చూడబోయాడు. అదే సమ యంలోకోసం వెయ్యికళ్లతో చూస్తున్న రిచర్డ్ సమయాన్ని పసిగట్టి అతన్ని కాల్చే శాడు. మర్ఫీ చేతిలో ఫొటో గాలిలో ఎగిరి పోయింది. రిచర్డ్ పోగైన జనంవైపు తుపాకీ గురిపెడుతూ పక్కనే ఉన్న 'లిమోసైన్' (డ్రైవరుకి వేరే ఏర్పాటుండే ఓ రకం పెద్ద కారు) తలుపు తీసుకుని, అందులో ఎక్కి, "ప్రాణాలమీద ఆశుంటే—నా ప్రాణాలు కాపాడు" అని భయపెట్టాడు. భయపడిన డ్రైవర్ కూపర్ కారుని చికాగో జనసమ్మర్ధమైన రోడ్లనుండి నిర్మానుష్యమైన డెర్బోరాన్ వీధులవైపు తోలుకు

తల్లిచాటు పిల్లడు

వెళ్లేసరికి ఆ మధ్యలో ఎక్కడో రిచర్డు కారు దూకి పారిపోయాడు.

కూపర్ స్టేషనుకు వచ్చి జరిగిన సంగతంతా చెప్పాడు. అతని టాక్సీని వేలు ముద్రల కోసం పరీక్షించగా దొరికిన ముద్రలు కార్పెన్టర్‌వేనని తేలింది.

చిట్టచివరికి రిచర్డ్ కార్పెన్టర్ హంతకుడై పోలీసధికారినే చంపాడు. అతని పట్టాలి; పట్టి తీరాలనే కోర్కె మాలో మరోసారి రేకెత్తింది. అతన్ని పట్టుకోలేక, పట్టుకుతీరాలని ప్రమాణాలు చేసుకున్నాము. రిచర్డ్ చాలా అలిసి ఉన్నాడనీ, కనుక స్నానం చెయ్యొచ్చనీ, కూపర్ చెప్పడంవల్ల— ఆనాడంతా స్నానాలు చేసేచోట, బీచిలలో, లేక్ మిచ్‌గాన్ ప్రాంతాల్లోనూ దొరుకుతాడేమో అని మాటు వేశాము. కానీ, ఫలితం సర్వశూన్య మయింది.

దినపత్రికలు, వార్తాపత్రికలు విజృంభించాయి. శరీరం గగుర్పొడిచే రంగు — హంగుల కథలు పుట్టాయి. 'అతన్ని' పట్టుకున్నవారికి 5,000 డాలర్లు బహుమతి అనో పేపరు ప్రకటించింది. "యఫ్—బి—ఐ" సంస్థ మాకు సహాయం చేద్దామని ఉబలాటపడి, చేతకాక, ఆట్టే ఊరుకుంది.

* * *

డిటెక్టివ్ మర్ఫీ హత్యచెయ్యబడి ఆనాటికి మూడోరోజు! మరో సంఘటన జరిగింది. క్లారెన్సు కర్ అనే పోలీసు ఉద్యోగి చికాగో వేడి భరించలేక భార్యాసమేతంగా "కాల్ మీ లక్కీ" (నన్ను అదృష్ట వంతుడనండి) అనే సినిమా కెళ్లాడు.

అతని అదృష్టం పండింది.

అప్పటికే ఆట మొదలు పెట్టారు. క్లారెన్స్ హాల్లో ప్రవేశించేసరికి అతని దృష్టి వెనక వరసలో ఓ కుర్చీలోని నిద్రపోతున్న ఓ వ్యక్తి మీద పడింది. క్లారెన్సు గంతేసి సరిగ్గా చూశాడు. అతను రిచర్డ్ కార్పెన్టర్. క్లారెన్సులో ఉత్సాహం పొంగి, వెనక్కు గంతేసి, తన భార్యకు ఈ సంగతి చెప్పి, కార్లో కూర్చోమన్నాడు. ఆవిడ వినలేదు. మారాముడివేసి— మీ రొక్కరే వద్దు— స్టేషనుకు ఫోను చెయ్యండి అని వచ్చిచెప్పింది. క్లారెన్స్ వినక ఆమెను గదమాయించి, 'కాల్ మీ లక్కీ' అనుకుంటూ హాల్లో నిద్రపోతున్న రిచర్డ్‌ని తట్టి లేపుతూ "నిద్రపోడాని కిదేనా తగిన చోటు?" అని గదమాయించాడు.

"నువ్వెవరోయ్ నన్నడగడానికి" అన్నాడు రిచర్డ్ మగత నిద్రలోనే.

క్లారెన్సు సంతోషంలో తన హోదా తెలియపరిచి "మిమ్మల్ని అరెస్టు చేస్తున్నా — నా కూడా రండి" అన్నాడు. రిచర్డ్‌కి మగత పోయింది. తేరబారి చూస్తూ "కాస్త హాయిగా — ఎండ తగలదని యిక్కడ పడుకోడం నేరమా" అన్నాడు అమాయకత్వం ఉట్టిపడేలాగ.

క్లారెన్సు మారు మాట్లాడకుండా అతన్ని లేవతీశాడు. కార్పెన్టర్ కూడా కిరుక్కుమనకుండా అతన్ని అనుసరించి, హాలుదాటి నడవలోకి వచ్చే సరికి అతని గుండెల్లో నేరుగా కాల్చి, శైటార్పి అంతర్థానమైపోయాడు. క్లారెన్సు కూడా తన పిస్తోలు గాలిలో 'ఢాం ఢాం' అని పేల్చాడు. హాలంతా

దీకొక్కే తిరిగి వెళ్లేసరికి 250 మంది జనం మాత్రం మూగి ఉన్నారు.

ఈ శబ్దాలు విని కార్లో కూర్చున్న అతని భార్య పరుగున వచ్చి ఘొల్లున ఏడ్పు ప్రారంభించింది. సినిమా కొచ్చిన ఒక 'ప్రీస్ట్' (Priest) అక్కడికి హాజరై ప్రార్థన ప్రారంభించాడు. అదే సినిమాకి వచ్చిన థామస్ బ్రాండ్ అనే మెడికల్ స్టూడెంటు ప్రథమ చికిత్స చేశాడు.

"అతనే రిచర్డ్ కార్పెన్టర్ — నేనూ అతన్ని కాల్చాను" అని మూల్గాడు క్లారెన్స్.

అతన్ని నాజరేత్ సైంట్ మేరీ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. ఐదు గంటల కాలం క్లారెన్సు ఆపరేషన్ థియేటరులో ఉన్నాడు. చికాగోలో ప్రఖ్యాత శస్త్ర నిపుణుడు డా. ఎడ్వర్డ్ ఎ. ఎవరీ అనే ఆయన చికిత్స పూర్తిచేసి, తుపాకీ క్లారెన్సుకి తగిలిన సమయంలో అదృష్టంకొద్దీ అతని గుండె ముడుచుకుందనీ, లేకపోతే క్లారెన్స్ బ్రతక వలసినవాడు కానేకాదనీ చెప్పాడు.

రిచర్డ్ కార్పెన్టర్ హింసాకాండలు బహుముఖ వ్యాప్తి అయ్యాయి. రేడియోలు, దినపత్రికలు, టెలివిజన్లు,వేళ్లతో చాటు వారంభించాయి. పోలీసులు మెరకువతో ఉంటే అలాటి ఆటలు సాగవని చెప్పుకున్నారు. మళ్లీ మాకు తిక్క రేగింది. ఈసారి నాలో చిన్న ఆశ పుట్టింది. రిచర్డ్ కార్పెన్టర్‌కి గనుక నిజంగా క్లారెన్సు ప్రేల్చిన గుండ్లు తగిలితే, దెబ్బతిన్న మనిషి ఆట్టే దూరం పారిపోలేడు. పైగా చికిత్స పొంద కుండా ఉండలేడని ఆలోచించాను. నా ఆలోచనకి కార్యరూపం యిచ్చి పోలీసువాళ్లను అరవై గ్రూపులుగా విడదీసి ఈ పనిమీద పెట్టాను. ఎవరైనా దెబ్బకి కట్టు కట్టించుకోడానికి రావచ్చునీ, వాళ్లను పట్టిఉంచి పోలీసులకు తెలియజెయ్యాలనీ ఆసుపత్రులకు, చిన్న చిన్న ప్రథమ—చికిత్సాలయాలకూ హెచ్చరించాము. రైలు స్టేషన్లలోనూ, బస్ స్టాపులవద్దా కాపలా పెట్టాము. అదిగో పులంటే ఇదిగో తోకనే రకం మనుష్యులు—రిచర్డు అక్కడ కనుపించాడంటే, యిక్కడే కనుపించాడా అని ఖంగారుపడడం ప్రారంభించారు. మరికొందరు విడివిడిగా రిచర్డ్ కార్పెన్టర్ అని అనుమానించిన ఆరుగురు వ్యక్తుల్ని స్టేషనుకి లాక్కొచ్చి—జాడని తెల్సుకు చక్కా పోయారు.

ఓనాడు—"అడుగో రిచర్డ్! ఆ సినిమాహాలు టాపుమీద ఉన్నాడు" అని ఒకతను అరిచేసరికి పోలీసులు ఆ హాలు టాపెక్కి, అక్కడ కూర్చుని, కబుర్లు చెప్పుకుంటున్న యిద్దరాడపిల్లల్ని చూసి నాలిక్కరుచుకుని చటుక్కున దిగి వచ్చేశారు.

కానీ—చాలా అభూతకల్పన కథల్లో జరిగినట్టు కార్పెన్టర్ కథ కూడా జరిగింది.

ఆనాడు—క్లారెన్స్‌ను కాల్చిన నాటి రాత్రి రిచర్డ్ కార్పెన్టర్ తన సొంత గాయాన్ని ఈడ్చుకుంటూ పరిగెట్టి చివరికో ఇంటి వెనక భాగానికి చేరాడు.

ఆ ఇల్లు లియొనార్డ్ పవెల్ అనే అతనిది. అతనికో భార్య, రాబర్ట్ అనే ఏడేళ్ల కుర్రాడు, డయానీ అనే మూడేళ్ల పిల్లా ఉన్నారు. వారిల్లు పడమరగా ఉన్న సాటవెక్ ఎవెన్యూలో ఉంది.

ఆనాడు పవెల్ తన తొమ్మిదో సంవత్సర వివాహ దినం జరుపుకొన్నాడు. ఆహూతులంతా పది యిరవై దాటాక వెళ్లిపోయారు. అతని కొడుకు టెలివిజన్ వింటూ కూర్చున్నాడు. కూతురు మాత్రం పక్కగదిలో చక్కగా నిద్రపోతోంది. రాత్రి బాగా వేడిగా ఉంది. లియొనార్డ్ పవెల్ కాసిన్ని చల్లని మంచినీళ్లు త్రాగుదామన్న ఉద్దేశ్యంతో వంటింట్లోకి వెళ్లాడు. ఇంతలో వంటింటి తలుపు శబ్దమయ్యేసరికి తలుపు తెరిచాడు. కార్పెన్టర్ గుమ్మంలో తుపాకి ఎత్తి పట్టుకుని గుమ్మం దగ్గర ప్రత్యక్షమై "నే నెవరన్నో పరిచయం చేసుకో నక్కరలే దనుకుంటాను" అన్నాడు తాపీగా.

పవెల్ ఓ నిముషం కొయ్యబారి తేరుకొని తల ఊపాడు.

"నే నిప్పుడే మరో పోలీసతన్ని కాల్చి యిలా వస్తున్నాను. అలాని మీరేం ఖంగారు పడక్కర్లేదు. ఈరాత్రి తలదాచుకోడానికి కాస్త చోటిస్తే

'క్రితంవారం పత్రికలో ప్రచురింపబడ్డ "మతిమరపు" అనే వ్యాసం పాఠకులకింకా జ్ఞాపకం ఉందని భావిస్తున్నాము. వ్యాస రచయిత వ్యాసం పంపిన తరువాత వ్యాసంతోపాటు తాము పంపటం మరిచిపోయిన 'సవరణలు' పంపారు. ఆ సవరణలు వ్యాసం క్రింద ప్రచురింప నిశ్చయించి పొరపాటున వాటి విషయం మేము మరచిపోడం జరిగింది. ఈ వారం పత్రికలో ఆ సవరణలు ప్రచురిస్తున్నాము. ఈ పొరబాటు జరిగినందుకు చింతిస్తున్నాము —సంపాదకుడు.'

పోకల చంతల పద్మకుమార్ (ఒంక)

నావల్ల మీకేం భయంలేదు—కానీ, నిరాకరిస్తే—చంపెయ్యవలసివస్తుంది. కనుక నన్ను లోనికి రానివ్వండి" అన్నాడు కార్పెన్టర్ హొంగురుస్తూ. అతని చేతిలో ఉన్న పిస్టలు వైట్‌ఫుడ్ ఎవెన్యూ దోపిడీలో మెడార్ల్ బుసాకె నుంచి స్వాధీనపరచుకున్న పిస్టలు.

ఈ రాద్ధాంతానికి పవెల్—భార్య అక్కడికి వచ్చి కొయ్యబారి—పోయింది. రానున్న ఆపద గ్రహించి, పవెల్ భార్యను పట్టుకుని "ఆట్టే కంగారుపడక ఇతను రిచర్డ్ కార్పెన్టర్. ఈ రాత్రి మనింట్లో ఉంటాడట—మన్నేమీ చెయ్యనన్నాడు" అంటూ నచ్చచెప్పాడు.

పక్క—గదిలో మాటలు విని "ఇంకా ఎవరెవ రున్నారు ?" అన్నాడు కార్పెన్టర్.

"ఎవ్వరూ లేరు. నా కిద్దరు పిల్ల లున్నారు. పెద్దవాడు టెలివిజను వింటున్నాడు. దయచేసి మీ తుపాకీ దాచెయ్యండి. వా డొస్తున్నట్టున్నాడు. తుపాకీతో మిమ్మల్ని చూస్తే భయపడి అరిచే గలడు" అన్నాడు పవెల్. రిచర్డ్ తుపాకి తన వెనకాల పెట్టుకున్నాడు. ఇంతలో పవెల్ కొడుకొచ్చి "గుడ్‌నైట్" అని తలిదండ్రులకు చెప్పి వెళ్లిపోయాడు.

ఓ గ్లాసెడు మంచినీళ్లడిగి, కార్పెన్టర్ రెండు గ్లాసుల నీళ్లు త్రాగాడు. ఓ పాత గుడ్డ అడిగి, తన గాయానికి కట్టుకున్నాడు. "పక్క షాపుకి వెళ్లి ఏదైనా మందు తేనా" అని పవెల్ అడిగితే—"అదీ వొద్దు. అంతకన్నా పెద్ద యత్నమూ వద్దు" అని హెచ్చరించాడు.

క్లారెన్స్‌కెర్ పేల్చిన రెండుగుళ్ళూ అతని తొడను చీల్చుకుపోయాయి. ఆ గాయాలు చూసుకుని అతను బాధపడుతుంటే, పవెల్—భార్య రొట్టె, కాఫీ చేసి అతని ముందు పెట్టింది. రిచర్డ్ బాధతో ఆట్టే తినలేకపోయాడు.

ఆనక ముగ్గురూ టెలివిజన్ వింటూ అక్కడే చాలాసేపు కూర్చున్నారు. తనని గురించిన అచూకీల ప్రసారాలు విని, రిచర్డ్ పళ్లు పటపట లాడించాడు. పవెల్ ఆరడుగుల నాలు గంగుళాలు ఎత్తు, మంచి బలమైన శరీరం కలవాడు. అదే సంగతి పవెల్ అనుకుంటుండగా రిచర్డ్ అనుమానించి "నీ శరీరం చూసి మోసపోవద్దు. అతి—తెలివికి వెళితే పెళ్లాం పిల్లల గతేమవుతుందో చూసో." అని చిన్నగా ఓ హెచ్చరిక చేశాడు..

లైట్లార్పెయ్యకపోతే యిరుగు పొరుగులకు అనుమానం వస్తుందని పవెల్—భార్య నచ్చచెప్పి లైట్లు తీసేసింది. రిచర్డు వెంటిలేటర్లు, కిటికీలు కూడా వేయించేశాడు. బయట పోలీసు కార్ల సైరను శబ్దాలు వినిపిస్తూనే ఉన్నాయి. రిచర్డ్‌కి అనుమానం వచ్చి—"బహుశా మరోసారి చెప్పక్కర్లే దనుకుంటా. చంపవలసివస్తే—నాఅంత ముందంజవేసేవాడు మరొకడుండడు" అని పవెల్‌కి వినబడేలా గొణుక్కున్నాడు. ఇనస్పెక్టర్ క్లారెన్స్‌కెర్ యింకా జీవించే ఉన్నట్టు టెలివిజన్ తెలియజేసింది. తుపాకి చేతిలోనే పట్టుకుని బాధపడడం ప్రారంభించాడు.

"ఛచ్చ —ఆనుకోకుండా వచ్చిన లోకమే యింత చెడ్డవాణ్ణి చేసింది. నన్ను రెట్టించింది. నాచేత చెడ్డపనులు చేయించింది. నే చేసిన ఏ పనీ నా వాళ్ళకి గౌరవం తెచ్చి పెట్టదని నాకు తెలుసు—న్—చివరికి హత్యలు కూడా చెయ్యవలసివచ్చింది. నా జీవితం ఎలా అంతం అవుతుందో — చచ్చిపోయేలోగా అమ్మ నోసారి చూస్తే బావుణ్ణు" అంటూ గొణుక్కున్నాడు.

ఈ మాటలు పవెల్ విని జాలిపడి, అతన్ని సమీపించి, "స్వతహాగా మంచివాడివై యిలా పరిస్థితులకు బానిస వైనందుకు నాకు చాలా విచారంగా ఉంది" అని ఓదార్చాడు.

మనో వైకల్యంలో ఉన్న రిచర్డ్ కి మాటలు ప్రాణం పోశాయి. కుర్చీలోంచి ముందుకు వంగుతూ "మీ కభ్యంతరం లేకపోతే—ఈ రాత్రి— రేపు కూడా ఉండి—రేపు రాత్రి వెళ్లిపోతాను. అసాటికి కాపలాలు ఆట్టే ఉండవు" అన్నాడు. పవెల్ తల ఆడించి ఊరుక్కున్నాడు.

పై కెళ్ళి పడుకుంటానని రిచర్డ్ అంటే, పవెల్

తల్లిచాటు పిల్లడు

భార్య భయపడి, పైన పిల్లలు పడుకున్నారనీ, కొత్త ముఖం చూస్తే వాళ్లు గోల చేస్తారనీ నచ్చచెప్పింది. పవెల్, రిచర్డ్ ఆరాత్రి ఆ గదిలోనే గడిపారు. రిచర్డ్ తన రక్తం—బట్టలు తడిపి ఆరేసి తువ్వాలు కట్టుకుని, తుపాకి చేతోపుచ్చుకుని రాత్రంతా గడిపాడు.

* * *

తెల్లారాక పవెల్ లేచి, తను డ్యూటీలోకి వెళ్లాలనీ, లేకపోతే మిగతా ట్రక్—డ్రయివర్లు వస్తారనీ తెలియజేశాడు. రిచర్డ్ ఓ నిముషం ఆలోచించి, "ధారాళంగా వెళ్లండి. కానీ, మీ భార్యా పిల్లలు మాత్రం నా దగ్గరే ఉంటారన్నది మర్చిపోకుండా ఉంటే చాలు" అన్నాడు భయపెట్టే ధోరణిలో.

పవెల్ మధ్యాహ్నం తన భార్యకు ఫోను—చేసి, యోగక్షేమా లడిగి స్థిమితపడ్డాడు. ఆరాత్రి రిచర్డ్ వెళ్ళేలోగానే పోలీసులకు తెలియజేస్తే బావుణ్ణనుకున్నాడు.

రిచర్డ్ కాస్సేపు పగలు నిద్రపోయి, మీసాలు తీసేసి, రూపం మార్చుకున్నాడు. ఈలోగా పవెల్ అత్తగారు వచ్చేసరికి, పవెల్—భార్య ఆవిణ్ణి హాల్లోనే కూర్చోపెట్టి సాగనంపింది.

సాయంత్రం పవెల్ తిరిగి వచ్చాక, తనను గురించిన విశేషాలు తెలుసుకుని తనింకా రెండు రోజు లుండదలుచుకున్నట్టూ, తనకయ్యే ఖర్చు తను తర్వాత పంపుతాననీ రిచర్డ్ చెప్పాడు. ఈలోగా పవెల్ — భార్య డిన్నర్ తయారుచేసింది. పిల్లలు రిచర్డ్‌ని చూసి భయపడ్డంవల్ల రిచర్డ్‌కి వేరే గదిలో వడ్డించారు. భోజనాల సమయంలో భార్యాభర్తల గుసగుసలు విని, రిచర్డ్—వాళ్ల దగ్గరే కూర్చున్నాడు. భోజనా లయ్యాక—తనుకి రోజూ ఆరుబైట కూర్చునే అలవాటుందనీ, అలా జరగకపోతే యిరుగు పొరుగులు అనుమానిస్తారనీ రిచర్డ్‌తో పవెల్ చెప్పాడు. రిచర్డ్ ఓ క్షణం ఆలోచించి, "అలాగే కానివ్వండి" అన్నాడు.

పవెల్ భార్యా పిల్లలతో ఓ నిముషం అలా కూర్చుని అనక లేచి, రిచర్డ్ వద్దకు వెళ్లి, తన కాపూట తన మావగారితో పనున్నట్టూ, తను వెళ్లకపోతే ఆయనే వస్తాడేమో అని భయం ఉన్నట్టూ తెలియజేశాడు. రిచర్డ్ ఓ లిప్త ఆలోచించి, "ఓకే! అలాగే వెళ్లండి. పది నిముషాల్లో తిరిగి రావాలి. మీ భార్యా పిల్లలు మాత్రం నాదగ్గరే ఉంటారన్న సంగతి మరవద్దు" అని చెప్పాడు.

పవెల్ అలాగే అని చెప్పి, మెట్లు దిగి కిందికి వచ్చి భార్యకు సౌంజ్ఞ చేశాడు. పవెల్—భార్యకు జరగనున్న పథకం ముందే తెలిసి ఉండడంవల్ల అట్నుండే పిల్లలనూ, తల్లినీ తీసుకుని ఇల్లుదాటి వెళ్లిపోయింది.

పవెల్ రోడ్డుమీద నడుస్తూ బయట ఆడుకుంటున్న పిల్లల్ని గదమాయించి లోపలకు పొమ్మని చెప్పాడు. తుపాకీ—మనిషి వస్తున్నాడని హెచ్చరించాడు. చివరికి మాకు ఫోన్ చేశాడు. అప్పుడు టైము తొమ్మిది దాటి ఒక నిమిషం అయింది. డిటెక్టివ్ డెప్యూటీ చీఫ్ ఫ్రాంకో సల్లివాన్ ఫోన్ రిసీవ్ చేసుకుని, పోలీసు బలగానికి రేడియో—మెసేజి యిచ్చాడు. ఉత్తర క్షణంలో మే మా యింటిని చుట్టూముట్టాము.

"మిస్టర్ కార్పెంటర్! వృథాశ్రమ పడకండి. మీ పిస్తోలు పారేసి, చేతులు పైకెత్తి బయటకు రండి. మీరు తప్పించుకోలేరు—ఇంటిచుట్టూ సాయుధబలగం ఉంది" అంటూ పోలీసు సార్జంటు మెక్లాస్ హెచ్చరించాడు.

కార్పెంటర్ కిటికీ దగ్గర ప్రత్యక్షమై ఢాం ఢాం అని తుపాకి పేల్చి అంతర్ధానమైపోయాడు.

ఆ బిల్డింగులో క్రింది వాటాలవాళన్ను పైకి రావద్దనీ, రిచర్డ్‌మీద కాల్పులు ప్రారంభ మవుతున్నాయనీ హెచ్చరించాము. అప్పటికప్పుడే యీ వింత చూడ్డానికో రెండువేల మంది హాజరయ్యారు. చూస్తుండగా, కార్పెంటర్ కిటికీలోంచి ఎగిరి—నాలు గడుగుల దూరంలో ఉన్న పక్క మేడమీదికి దూకాడు. దూకడంలో అవతల కిటికీ అద్దాలు విరిగి, బాగా గాయాలై పడిపోయాడు. అక్కడ నుంచి లేచి, యింకో పక్కకి మెట్లవైపు పరుగెట్టాడు. ఆ యింట్లోవారంతా అప్పటికే రోడ్డు చేరుకున్నారు. ఆనక మెట్లమీంచి కిటికీ దగ్గరకు వచ్చి బైట ఏం జరుగుతుందో అని చూడబోయేసరికి గమ్మున మేము తుపాకులు కాల్చాము. కొంతమంది స్క్వాడ్ ఆఫీసర్లు ధైర్యంగా ఆ మేడలో ప్రవేశించారు. నేలమీద పడున్న రిచర్డ్ వాళ్లని చూసి గమ్మున లేచి, తన తుపాకీ అందుకోబోయాడు. "మాయింటి కెందు కొచ్చారు? ఎవరు కావాలి?" అని బొంకి చూశాడు.

కాని, వాళ్లతని మాటలకు మోసపోలేదు. తుపాకీ ఊడలాక్కున్నారు. పెడ— రెక్కలు విరిచికట్టి రోడ్డుమీదికి లాక్కొచ్చేసరికి—"చంపండేస్ నరకం డేస్" అని జనం నినాదాలు చేశారు. అతన్ని పోలిస్—వేన్ లోపల పడేసి స్టేషనుకు లాక్కొచ్చి సోదా చేశాము. రెండు పిస్టల్సు—38 తూటాలు, కీళ్ల నొప్పులకు మందు, రిస్టువాచీ, ఐదు తాళం చెవులు, ఐదు డాలర్ల బిల్లుల రెండు, ఎనభై సెంట్ల చిల్లర అతని జేబుల్లో దొరికాయి.

కోర్టుకు హాజరు—పరిచినపుడు అతని చేతులు తోలు— పటకాలతో వెనక్కు విరిచి కట్టారు. పాలిపోయిన ముఖంతో, పీక్కుపోయిన కళ్లతో, బాగా మాసిన గెడ్డంతో, రేగి, సంస్కారంలేని జుట్టుతో, చిరిగి పేలికలైపోయిన బట్టలతో సుగాగ్రీ భవించిన 'జైలు' లా ఉన్నాడు. అతను అక్కడకు వచ్చాక, ఒక స్త్రీతో మాత్రం కాస్సేపు మాట్లాడాడు.

కార్పెంటర్‌కి పిచ్చిలాటి దేదీ లేదని, కావాలనే చట్టంతో తన యిష్టం వచ్చినట్టు చెలగాటం ఆడాడనీ ప్రాసిక్యూటరు నిరూపించాడు.

డిటెక్టివ్ విలియమ్స్ మర్ఫీని కాల్చి చంపినందుకు "తల్లిచాటు పిల్లడు" రిచర్డ్ కార్పెంటర్‌కు మార్చి 16, 1956 న మరణశిక్ష పడింది. ఎలక్ట్రిక్ చైర్ (కరెంటు కుర్చీ) లో కూర్చోపెట్టి శిక్ష అమలు జరిపిననాడు ఎవ్వరికీ అతని చావు ఆశ్చర్యకరం కాలేదు. ★

సిదార్నగా ఉంటుందని భావించారు సింగారంపేట్లో.

రవి ఇంట్లోకి అడుగు పెట్టేసరికి లోపల రవి గుర్తుపట్టలేనటువంటి పెద్ద పిల్లలూ, రవి చూసే ఎరుగని చిన్న పిల్లలూ ఆడుకుంటూన్నవారల్లా రవిని చూసి భయపడి "అమ్మా! ఎవరో వచ్చారు" అని అరుస్తూ లోపలికి వెళ్ళిపోయారు. తనని చూసి పరిగెడుతున్న పిల్లలకేసి చిరునవ్వుతో చూశాడు రవి. తల్లి ప్రక్కనే రెండు రోజులుగా ఉంటూన్న చెల్లెలు సుశీల అప్పుడు తలుపు దగ్గరగా వచ్చింది. తీరగా చూసి "రవి అన్నయ్యా" అని మాట పైకి రాకుండా పెదిమలు మాత్రం కదల్చి పరిగెత్తుకుని వచ్చింది. ఆమె పెదిమలు కదల్చటానికీ, కళ్ళు చెమర్చటానికీ రవిని చూడకపోవటం ఒక్కటే కారణమా ? .... అతని చేతిలోని సూటుకేసు తీసుకుంది.

"సుశీ! ఓ యబ్బో! గుర్తే తెలియటంలేదే ? అమ్మకెలా ఉంది ?" అని తల్లి పడుకున్న గదిలోకి వెళ్ళబోతుంటే "అన్నయ్యా! అమ్మకి ఇప్పుడే నిద్ర పట్టింది. లేపవద్దు. లేస్తే ఒకటే రాగాలు పెడుతుంది..... లోపలికి రా. మన తోటలో పంపు పెట్టించాం. వచ్చి చూడు; నీరు ఎలా వస్తూందో! అందులో స్నానం చేస్తే రైల్లో వచ్చిన అలసట అంతా పోతుంది" అని రవి—చేయి పట్టుకుని లాగి, ఇంకో చేతో సూటుకేసు పట్టుకుని నడిచింది సుశీల. సుశీల వెనకే పెరట్లోకి వెళ్తూ, మధ్యలో ఆగి, నిద్రపోతున్న తల్లిని తొంగిచూసి వెళ్ళాడు రవి

అతను పెరట్లోకి వెళ్ళుతుంటే అన్న సుందరం భార్య రాజ్యం మందహాసంతో విప్పారిన ముఖంతో "రండి మరదిగారూ! దారి తెలిసిందా ?" అని స్వాగతం పలికింది.

"పిల్లలే లేరన్న దిగులువల్లో, మరే కారణం వల్లో ఆమె ఇలా లావయిపోయిందని" అనుకున్నాడు రవి.

"ఏం వదినా ? ఒంట్లో కులాసావేనా" అని వేళాకోళంగా నవ్వాడు.

"శరీరానికేం కొరత లేదు" అని నవ్వుతూనే చెప్పింది వదిన.

"అలాగంటే ఎలా సరిపోతుంది. డాక్టరుగా అడుగుతున్నాను !"

"ఒకసారి పట్నానికి వచ్చి నీ ఆస్పత్రిలో చూపించ కోమని మీ అన్నగారు చెప్తూనే ఉన్నారు."

"ఈసారి నేను వెళ్ళేటప్పుడు నాతో మీరు రండి వదినా" అని అంటుండగానే పిల్లలతో ఇందిరా, పంకజం లోపలికి వచ్చారు.

"రవి అన్నయ్యా ! ఎవరో వచ్చారని పిల్లలు అరుస్తున్నారు .... మీ మేనమామ రవిని చూడండిరా" అని పిల్లలతో అని, పెద్దకొడుకుని రవికి దగ్గరగా లాగింది పంకజం. వాడు భయంతో తల్లి వెనకాల దాక్కున్నాడు.

"ఏమిటన్నయ్యా! వదిన్ని తీసుకురాలేదూ?" అని కొంటెగా అడిగింది ఇందిర. ఇందిర ప్రశ్న విని నాలుక్కరుచుకుంది సుశీల.

"తీసుకువచ్చి ఉండొచ్చు. కానీ, నాన్న గెంటేస్తే ?" అని ఎర్రటి ముఖంతోటి నవ్వాడు రవి

"ఆ .... ఎలా గెంటుతారు ? అది మాత్రం ఈ యింటి కోడలు కాదా ! మేం అడగమా ఏమిటి" అని దర్పాలు పలికింది వదిన,

మౌనం ఒకభాషే

23—పేజీ తరువాయి

"ఊఁ : నన్ను గెంటినందుకే అడగలేదు. దాని కోసరం మీరు అడుగుతారా ?" అని వదిన్ని దబాయించాడు.

ఆ సమయంలో పక్క కిటికీలోంచి క్రొత్త ముఖం కన్పడ్డందున "సరి సరి. రానివాళ్ళ గూర్చి ఎందుక్కాని, వచ్చినవాళ్ళని చూపండి" అన్నాడు రవి. అప్పుడు ముత్తు భార్య కాఫీ తీసుకువచ్చింది.

"ఇది మీనాక్షి! ముత్తు—పెళ్ళాం" అని పరిచయం చేసింది రాజ్యం. కిటికీ దగ్గర నుంచి వచ్చి వాకిట్లో నిలుచున్న పిల్లని చూపించి "ఇది నళిని. సోము—భార్య" అని చెప్పేసి, రవికి వాళ్ళని పరిచయం చేయాల్సిన స్థితి వచ్చింది అన్నట్లు నిట్టూర్చింది.

మీనాక్షి—చేతుల్లోంచి కాఫీ కప్పు తీసుకుని ఆమెను చూసి కడుపుతో ఉన్నట్లు గ్రహించాడ రవి.

"అయితే గాజు తొడ్పాడు" అని అడిగేసరికి మీనా వచ్చే నవ్వుని ఆపుకుంటూ లోపలికి వెళ్ళిపోయింది.

"ఏం! దొరసాన్లు ప్రతీ పిల్లకి సీమంతం చేస్తారా? గాజులు పెడ్తారా? ఇది రెండోది. పెద్దవాడు కృష్ణుడేడి" అని పంకజం తిరిగింది. అంత

సముద్రపొడ్డున ఒక పాపాయి ఏదో వెతుక్కుంటున్నది. 'ఏం పాపా! నీ బంతినా వెతుక్కుంటున్నావు?' అన్నాడు పెద్ద మనిషి.

పాప: కాదు; అది మా కుక్క మింగేసింది. ఆ కుక్కను వెతుక్కుంటున్నాను.

నాగేశ్వరరావు, (హైదరాబాదు)

లోగా తన్ని అంటిపెట్టుకున్న పిల్లవాడి చొంగ తుడుస్తూ తీసుకువచ్చింది మీనాక్షి. వాడికి ఒకటిన్నర ఏడాది ఉండొచ్చు.

కాఫీ త్రాగాక, షర్టు విప్పి దండెంమీద పడేసి పెరటి అరుగుమీద కూర్చున్నాడు రవి. అతని చుట్టూరా అందరూ కూర్చున్నారు.

"అవును గాని, అక్కయ్య, అన్నయ్య తమ్ముడిద్దరూ ఏరి? బావ లేరి ?" అని అడుగుతూండగానే తోటలోంచి రవి విధవ — అక్కగారు కామాక్షి వచ్చింది.

"హరే! రవా ? వచ్చావా ! మా అందర్నీ మరిచిపోయావా ? ...." అని రవి ప్రక్కనే కూర్చుంది. అన్ని సంగతులూ విచారించింది. ఆమెని చూస్తుంటే రవి కేదోలా అయింది. కాని, దాన్ని కప్పిపెట్టి చిరునవ్వుతోటే మాట్లాడాడు.

ఒక గంటకి పైగా, వాళ్ళంతా తమ కష్టాల్ని చెప్పుకున్నారు. రవి అందరికీ తగిన విధంగా సమాధానం చెప్పాడు. ఎప్పుడూ కూడా, ఎక్కువ చదువుకున్నవాడని అందరికీ రవిమీద అనురాగం, గౌరవం ఎక్కువ. అన్నయ్య, తండ్రి కూడా రవి మాటకి విలువ యిస్తారు. అలాంటి గౌరవానికి తగ్గ రవి, చివర్న అందర్నీ ఎదిరించి, ఆ పిల్ల దొరసాన్ని ఎవరికీ తెలియకుండా పెళ్ళాడాడు. ఇందువల్ల అందరికీ కొంచెం కోపం, విచారం కల్గినా ఇంటి ఆడువారికి మాత్రం అదేం అంత పెద్ద తప్పిదంగా కనపడలేదు.

ఏదో ఆశపడ్డాడు; పెళ్ళాడాడు. ఎవరికి ఎవరో బ్రహ్మదేవుడు ముందరే లిఖించినందున అలాగే జరిగిందనే వేదాంతం వాళ్లకి తోచిందో ఏమో ?

"సరే గానీ ! నాకు తెలీనందువల్ల అడుగుతున్నాను. తప్పుగా తీసుకోకు ..... మన స్త్రీల లోగా అణకువగా ఉండి, నీ మనస్సుకి తగ్గట్లు నడుచుకోవడం దానికి తెలుసా ?" అని కామాక్షి అడిగింది. అక్కడున్న మిగతావారికీ ఈ సందేహం కల్గినా—కామాక్షి ఏదో అడగకూడనిది అడిగిందని వేళాకోళంగా నవ్వారు.

"ఎందుకు నవ్వుతారు ? అక్కయ్య అడగటంలో తప్పేముంది. నాకేమో అది వేషభాషల్లో మనవాళ్ళలా లేదు గానీ, గుణంలో మనవాళ్ళలాగే ఉందనిపిస్తోంది. ఇంకా చూస్తే, మన ఆడవాళ్ళలాగా సణగడం, సాధించడం, ముక్కు చీదడం, తప్పు లెన్నడం అవీ దానికి తెలీదు. అక్కయ్యా! నువ్వు నాతో వచ్చి చూస్తే ...." రవి సిగ్గు, సంకోచం లేకుండా తన భార్యని గురించి పొగుడుతుంటే అక్కడుండే ఆడవారందరికీ ఆశ్చర్యం వేసింది.

"పిల్లా జెల్లా" అని కామాక్షి అడిగేలోగానే, "లేరు" అని బదులు చెప్పాడు రవి.


"అదేమిట్రా !"

"ఇంతట్లోగా వద్దనుకుని ...." అని అతను అనేసరికి వాళ్ళంతా రహస్యంగా తమలో తాము నవ్వుకున్నారు.

అతన్ని చూసి ఆనందిస్తున్న కామాక్షి చెప్పింది: "అమ్మ—గన్నేరు వేరు నూరుకుని త్రాగ చూసినందున నిన్ను చూసే భాగ్యం కల్గింది మాకు .... లేకపోతే ఈ నాన్నేనా నిన్ను రమ్మని వ్రాసేవారు ? నీవేనా మమ్మల్ని చూడ్డానికి వచ్చేవాడివి ?"

"సరే గాని, అసలు విషయం ఏమిటి ? అమ్మకేం కొరత ? ఎందుకు ఇలా చేసింది?" అని అడిగాడు రవి.

"కొరతకేం తక్కువ ! నీ బెంగా, నా బెంగా చాలదా ? అమ్మ గుణం నీకు తెలిసినదేగా ! మూగదానిలాగా అన్ని మనసులోనే పెట్టుకొని క్రుళ్ళింది. అయిదేళ్ళుగా చూడని నిన్ను షష్ఠిపూర్తినాడేనా చూద్దాం అనుకుంది. కానీ, నాన్నగారు రాయవద్దన్నారు. నాన్నకి నీమీద కోపం పోతుందనుకున్న నమ్మకమూ పోయింది. ఇలా ఏదైనా అఘాయిత్యం తలపెడితేనన్నా, నాన్న మనసు మారదా అని చేసి ఉంటుంది. నాన్నమీద అమ్మకి మనస్సు విరిగిపోయింది.... ఇప్పుడు కూడా ఆయన్ని చూస్తేనే రాగాలు, శోకాలు ఎక్కువవుతున్నాయి. పాపం, నాన్న, ఏమంటే అమ్మ—ప్రాణం పోతుందోనని భయపడుతున్నారు. అసలు వీధరుగుమీద నుంచి లోపలికే రావటంలేదు. అమ్మ ఉండే గదిలోకి వెళ్ళటానికే భయపడుతున్నారు. ఏమైనా గానీ అమ్మ యిలాంటి అఘాయిత్యం చేసి ఉండకూడదు. ఊరి వాళ్ళు ఏమనుకుంటున్నారో





మౌనం ఒక శాపం

తెలుసా 'కోడళ్ళు ఆంళ్ళు ఎలా ఉన్నారు' అని ప్రారంభించారు. మనింటి కోడళ్ళు ఎవరు గయ్యాళులు చెప్పు. అత్త మామ లిద్దరి విషయంలో ఎంత చక్కగా నడుచుకుంటున్నారు అది అందరికీ తెలిసినదేగా కానీ, ఏదో అవాలి అని అపవాదు వేస్తున్నారే కాని, దేవుడి దయవల్ల అమ్మ ప్రతి సంది నిందలకి స్థానం లేకుండా ...." అని కామాక్షి చెప్తుంటూ ఉంటే 'వీటన్నిటికీ నేనా కారణం' అని నిశ్చేష్టుడయ్యాడు. రవి.

"సరి, సరి. ఎండెక్కకుండా మీరు స్నానం చేయండి" అని మరదిని హెచ్చరించింది సదివ. సుశీల తయారుగా ఉంచిన సబ్బుబిళ్ళ, తువ్వాలు తీసుకుని పెరట్లోకి వెళ్ళి ఈ అయిదేళ్ళలో తోట లోని మార్పుల్ని గమనించాడు రవి అతని మనసాని మారగొన్నది ఆ పనసచెట్టు ఒక్కటే.

అయిదు సంవత్సరాల క్రితం ఆకులతో మాత్రం ఉన్న ఆ చెట్టు అడుగుభాగమంతా అనేక కొమ్మల తోటి కాయలతోటి బ్రహ్మాండంగా నిలుచుంది. ఆ చెట్టు కొమ్మలలో కన్నా మొదట్లో కాయ లెక్కువగా ఉన్నాయి. కాయల్ని చేత్తో తడిమిచూసి తొనల తీపిని గురించి ఆలోచించుకున్నాడు. రవి

"వెళ్ళేటప్పుడు తీసుకు వెళ్ళొచ్చు. దానికి పనస తొనలంటే చాలా ఇష్టం" అని తన భార్యని గురించి ఆలోచించుకున్నాడు.

తన అన్నగారికి, తమ్ముళ్ళకి, బావలకి తనమీద కోపం లేదని అందరూ కలిసి భోజనం చేస్తుంటే రవి తెలుసుకున్నాడు. అతనితో మాట్లాడ్డం గాని. పంక్తి భోజనం చెయ్యడానికి గాని ఒప్పుకోనందువల తండ్రికి తనమీద కోపం ఇంకా తగ్గలేదని గ్రహిం చాడు మధ్యాహ్నం భోజనాలయ్యాక అందరూ తల్లి దగ్గరికి చేరారు ఇద్దరు అల్లుళ్ళూ మామ గారితో వీధి అరుగుమీదకి వెళ్ళి కూర్చున్నారు

"ఆ మనిషి నిన్ను కూడా పిలిపించారా ? అయ్యో నా రాత ! నన్ను ఎందుకు ఇలా అణుపణు వుగా చిత్రవధ చేస్తున్నారు ?" అని గట్టిగా రాగాలు పెట్టిన అలమేలు గొంతుక విని, సింగారం పిన్నీ, అల్లుళ్ళు ఇద్దరితో లోపలికి వచ్చారు.

రవి వస్తే, అతను తిరిగి కుటుంబంలో ఒకడుగా తిరగడం చూస్తే, ఆమె మనస్సు మారు తుందనుకున్న అందరు నిర్ఘాంతపోయి నిల్చున్నారు. రవిని చూడగానే ఆమె తనని తాను కొట్టుకుని, ఏడ్వడం చూసి ఏమి చెయ్యాలో తెలియక నిశ్చేష్టు లైనారు

"అమ్మా ! నేను ఎక్కడున్నా, నామీద నీ ప్రేమ తరగదన్న ధైర్యంతోటే నేను దూరంగా ఉన్నాను అప్పుడంతా మౌనంగా ఉండి, ఇప్పుడెందుకమ్మా నీ ప్రాణాల్ని తీసుకోవటానికి ప్రయత్నించావు ? అమ్మా ! నే రావటం నీకు నచ్చలేదా ? నన్ను చూడ్డానికే నీకు ఇష్టంలేదా ?" అని ఆమె పక్కనే కూర్చుని చేతులు పట్టుకుని ప్రాధేయ పడ్డాడు రవి.

అతని మాటలకు ఆమె రాగాన్ని తగ్గించినవి. చంటిపిల్లలా వెక్కివెక్కి ఏడ్చింది. కళ్ళు నీటిని కారుస్తుంటగా, అతన్ని చూసి హీనస్వరంతో "మీ ఎవరిమీదా నాకు కోపమూ, విచారమూ

లేదు. నేనే పిసినిీ" అని కొడుకు—చేయి పట్టుకుని ఏడ్చింది.

ఆమె—రాగాలు తగ్గేవరకూ ఆమె ప్రక్కనే మౌనంగా కూర్చున్నాడు రవి. ఆమె—మనస్సుని మార్చి కుటుంబంలోని అశాంతిని మాపుతాడని తండ్రితో సహా అందరూ వేచిఉన్నారు.

"అమ్మా—ఇప్పుడు నేను నీ కొడుకునన్న సంగతి మరచిపోయి, డాక్టరునన్న విధంగా మాట్లాడాలి. ఏది, చేయి చాచు" అని నాడి పరీక్షించడానికి ప్రయత్నించేసరికి:

"వద్దురా రవి" అని ఏడ్చింది తల్లి.

"ఉస్ ...... నన్ను నీవు వృధాగా శ్రమ పెట్టకోకు" అని హెచ్చరించి నాడి పరీక్షించాడు. చిరునవ్వుతో సుశీలని వెళ్లిపొమ్మని సైగ చేశాడు. గది తలుపులు మూసి తల్లి దగ్గరగా వచ్చి రహస్యంగా ఏవో అడిగాడు. గదిలోంచి నిట్టూర్పులు, ఏడ్పు, రవి శాంతవచనం బయటికి వినిపించింది.

"రవీ! నా పరువు కాపాడాలిరా! దేవుడే నిన్ను ఇక్కడికి పంపాడు."

"ఊరుకో అమ్మా! ఇష్టం వచ్చినట్లు అనకూడదు. ఇప్పుడు పరువు ఏమి పోయింది. పిచ్చిదానిలా దీనికోసరం ప్రాణం తీసుకుంటారా! ఓ! ఇదే వేరే దేశంలో అయితే ఎంత గౌరవానికి, ఈర్ష్యకి కారణం అవుతుందో తెలుసా. నువ్వు చాలా పుణ్యం చేసుకుని ఉండాలి. ఈర్ష్యవల్ల ఎవరైనా వేళాకోళకం చేస్తే చేయనివ్వు.... అమ్మా! ఈ మాతృత్వం చాలా పవిత్రమైనది. దీనికోసరం ఇలా చెయ్యొచ్చా! అయ్యో, అమ్మా! అమ్మా ...." అని నవ్వుతూ రవి బయటికి వచ్చాడు. అంతలోగా హాల్లోంచి అతని తండ్రి తోటలోనికి వెళ్లిపోయారు.

అందరికీ సంగతి అర్థమయిందో లేదోనని రెండు చేతులు కలిపి "ఒక గుడ్ న్యూస్ .... మన అమ్మ మనకి ఒక తమ్ముణ్ణో చెల్లెల్నో ఇవ్వబోతోంది" అని చెప్పగానే, అక్కడ నిశ్శబ్దం నిలయం చేసింది. హాల్లో కూర్చున్న అల్లుళ్లిద్దరూ నవ్వారు. ఆ నవ్వు రవి—తల్లి దేహంలో సూదుల్లా పొడిచింది. అందులో ఒకరు "సరే! పెళ్లయి రెండు నెల అయిందో లేదో కొన్ని రోజులలో గాజులు పెడ్తారన్నమాట ....."

"ఇందులో నవ్వుకూ, వేళాకోళానికీ ఏమీ లేదు. ఎన్నో కుటుంబాలలో తల్లి, కూతురు ఒకేసారి పురుడు పోసుకోవటంలేదూ? అమ్మ పదహారు సంవత్సరాలుగా సుశీలకి తర్వాత కాన్పు లేకుండా ఉన్నందున, ఇప్పుడు ఇలా వచ్చినందున మీకు ఆశ్చర్యంగాను, అవమానంగానూ ఉండొచ్చు. ఆవిడా, మీరు "ఇంకమీదట ఏంలేదు" అని నిర్ధారణకి వచ్చినందున ఇది ఒక ఆశ్చర్యకరమైన విషయంగా ఉంది. మన నిర్ధారణ తప్పయితే, మనం సిగ్గుపడాలి. నన్ను కన్నతల్లి ఇంకా స్త్రీత్వంతో ఈ వయస్సులోనూ ఉండి, తిరిగి తల్లి కాబోతోందని నాకు చెప్ప నలవికానంత గర్వంగానూ ఉంది ...." అని ఆనందోత్సాహంతో రవి చెప్పుతూ, వదిన ముఖం మాడ్చుకుని వెళ్లటం గమనించాడు

"ఆవిడకి ఆవిడ బెంగ."

"ఒరేయ్. నా దగ్గర ఆడితే కర్ర పిపులమీద వస్తుంది" అని సోమూని, మనవంని చేతికర్రతో తరుముతున్నాడు తండ్రి.

"ఎంతలేదన్నా సోమూ నాన్న దగ్గర చనువుగా ఉంటాడు. ఎంతైనామా ....

"సోమూ .... ఏమిట్రా నాన్న దగ్గర గంభా" అని రవి అరిచాడు

"ఏమీలేదు....? అని సోము తండ్రిదగ్గరనుండి వెనక్కు వచ్చేశాడు.

రెండురోజు లయ్యాయి.

ఇంట్లో హఠాత్తుగా ఒక విధమైన నిశ్శబ్దం తాండవమాడింది. ఎవరూ ఒకరితో ఒకరు మాట్లాడుకోలేదు. ఆ నిశ్శబ్దంలో ఒక్కొక్కరి చూపులోనూ, ఓ లక్ష నిందారోపణలు, అపార్థాలు ప్రతిఫలించాయి. తనలో తాము నవ్వుకున్న చిన్న కోడళ్లని రవి గమనించాడు. తల్లి కంటె కూడా

కొత్తగా అత్తగారింటికి వెళ్లిన అమ్మాయి, సలహా కోసం డాక్టరు దగ్గరికి వెళ్ళింది:

"డక్టరుగారూ! నాకు రాత్రిళ్లు నిద్రపట్టడం లేదండి?"

"రాత్రిపూట పడుకోబోయే ముందు ఓగ్లాసెడు పాలూ-రెండు మూడు బిస్కట్లు తిని కొన్నాళ్లు చూడండి!" సలహా ఇచ్చాడు డక్టర్.

"అదేమిటండీ! మూడు నెల్ల క్రింద అడిగినప్పుడు రాత్రుళ్ళు ఏమీ తినద్దని చెప్పారుగా!"

డక్టరుకు ఏం చెప్పాలో తోచక "అమ్మాయ్! అప్పటికీ ఇప్పటికీ వైద్యవిధానం మారి పోయింది మరి!'' అన్నాడు.

శివనందన్ (బొంబాయి)

ఎక్కువ వేదన అనుభవిస్తూ సిగ్గుతో కుంచించుకుపోయారు కామాక్షి, సుశీలా—ఇద్దరూ.

మౌనం .... మౌనం ... మౌనం .... అబ్బ! అది ఇంత దారుణమైన భాష ?

"ఊరిని మాత్రం అంటే చాలా ? కావలసిన వారు మాత్రమో ? కన్న కొడుకులు కూడాను . .. ఛీ వీళ్ల నీచబుద్ధి చెప్ప నలవిగాదు. తల్లిని చూసి వేళాకోళంచేసేవారిది ఒక పుట్టుకా ?'' అని మనస్సులో తిట్టుకున్నాడు రవి.

వీటన్నిటికీ భయపడే అమ్మ చావడానికి ప్రయత్నించిందన్న సత్యం కళ్లని చెమర్చింది. ఇంట్లో ఉండే అందరూ తల్లిని మౌనంతో హింసించటం అతను సహించనేరకపోయాడు తండ్రి—దగ్గరికి వచ్చాడు.

"నాన్నా ! నన్ను క్షమించండి . .. అమ్మ మనస్సులోని బాధ నాకు అర్థమవుతూంది. మనవాళ్లింకా పెరగలేదు. మాతృత్వాన్ని గౌరవించనేరనంతటి హీన స్థితిలో ఉన్నారు. ఇక్కడ అమ్మ ఉండడం చాలా కష్టం. ఆవిడని నాతో రానియండి ....." అనేసరికి కొడుకుని చూసి అతని మనసు ప్రేమతోనూ, గర్వంతోనూ నిండినా కూడా, వెనకటి నిరాదరణతో ముఖం త్రిప్పుకుని "నిన్ను కన్నదేగా. నా అనుమతి ఎందుకు ? వస్తే తీసుకెళ్లు" అన్నారు.

రవి ఒకరోజంతా తల్లి దగ్గరగా కూర్చొని స్థితిగతులన్నీ మెల్లగా చెప్పాడు: "అది చాలా మంచిది. అమ్మా! ... నువ్వు వేరేగానే ఉండొచ్చు. వాళ్ల దేశంలో ఇవన్నీ చాలా సాధారణమైన విషయాలు. నువ్వు దానితో మెలగితే ఇంక విడిచి ఉండనేరవు ..."

"ఏమిట్రా భాష తెలియని దాని దగ్గర కూడా అవమానించబడాలా ?" అని ఏడ్చింది తల్లి.

"ఏమిటమ్మా, ఇక్కడ నిన్ను అవమానపరిచే వాళ్లంతా ఏ భాషతో మాట్లాడుతున్నారు ? నోరు విప్పకుండానే కదా అన్నీ జరుగుతున్నాయి ? అదే లాగా అనురాగం, మర్యాద చూపనేరదా ? ఒకర్ని నిందించడానికో ప్రేమించడానికో భాష కావాలా అమ్మా ?" అని రవి చెప్పడంతో ఆవిడకి అర్థమయింది. తల్లి కొడుక్కేసి చూసింది. తర్వాత కొడుకు—చేతులు పట్టుకుని ఏడ్చింది.

వీధిలో బండి వచ్చి నిలుచుంది.

అందరితోటి చెప్పాక, అందరూ బయటికి వచ్చి నిలుచోగా, ఆవిడ బండెక్కింది. ఆవిడ వెనకే వచ్చి, సూటుకేసు బండిలో పెట్టుకుని పదిన రాజ్యాన్ని కెదురుగా నిలిచాడు రవి.

అప్పుడు పాలు—కారుతున్న రెండు పనసపళ్ళు కోసి తీసుకుని వచ్చి: "ఏమిటన్నయ్యా! అడిగి తీసుకోకుండానే వెళ్తున్నావు" అంటూ వచ్చాడు సోము. రవి—మనస్సులో, కాయలుతో నిండిన బ్రహ్మాండంగా ఎదిగిన పనసచెట్టు నిలిచింది.

"వదినా, మన తోటలోని పనసచెట్టు చూశావా? అందులో కొమ్మలు కాకుండా, మొదలులోనే కదా కాయలు కాచింది. అందువల్ల మొదలుకీ, కొమ్మలకీ పగా? కాయలు కాచినందున కొమ్మలకి ఆధారం బోదె అనే నిజం మారుతుందా ?" అని ఏదో చెప్పబోయాడు. కానీ, చెప్పక తల తడుముకుని "సరి; నువ్వు శీఘ్రంగా అన్నని తీసుకుని పట్నానికి రా. వచ్చే సంవత్సరం నేను వచ్చి నిన్ను తీసుకెళ్లాలి. సరే గానీ వదినా! నువ్వనుకున్నట్లు కాదు; అమ్మ అనుకున్నట్లు మాతృత్వం ఏమీ దోషం గాదు" అని నవ్వాడు రవి.

అప్పుడు బండి—దగ్గరకి వెళ్లి, భార్యకి ఏమి చెప్పి వీడ్కోలివ్వడమో తెలియక మౌనంగా నిలుచున్నారు రవి—తండ్రి. ఇద్దరూ ఒకర్నొకరు మౌనంగా చూసుకున్నారు....

"నాన్నా, నే వెళ్తొస్తాను. అమ్మని గురించి మీరేం బెంగ పెట్టుకోకండి నేను చూసుకుంటాను. నే వస్తా !" అని బండెక్కాడు రవి.

కానీ, తండ్రి అప్పుడూ రవితో మాట్లాడలేదు. మాట్లాడ్డానికి నోరో, మాటలో లేవు. హృదయం మాత్రం కళ్లలో ప్రతిఫలించింది. బండి వీధి చివరికి వెళ్లేవరకూ భార్యని, కొడుకుని చూస్తూ వీధిలోనే నిలుచున్నా రాయన. ★

ఆవేశం

19-వ పేజీ తరువాయి

నో ఆడదాని కొంప తియ్యడానికి చూసు న్నాడు. కిలాగైనా బుద్ధి చెప్పాలి"

రఘువరావు 'హుం' అన్నాడు.

"నీ కెలా తెలుసురా ఇదంతా?" అన్నాను.

"చెప్తానిగా మా మేనత్తగారింటో ఉంటున్నాని. అంతకుముందు స్టేషన్ దగ్గర కొండవీడ ఉండేవాట్ట. ఈ కథంతా వాడి తల్లే చెప్పింది మొన్న ఒక రోజున"

"అన్యాయంగా వెళ్లగొట్టాడనా?" అన్నాను తెల్లబోయి.

"నీ బొంద ఎవరైనా అలా చెప్పుకుంటారా? నేపం అంతా ఆ దురదృష్ట వంత రాలిమీద తోసి చెప్పింది. మావయ్య అనటం అందుకు వ్యతిరేకం జరిగి ఉంటుందని ఆ బావగారెవరో వచ్చి, ఆయనతో గోల పెట్టాట్ట. సేతుమాధవరావుని సలక కొస్తే, కన్నుమన్నాట్ట మా మావయ్య. చేసేదేం లేక ఊరుకున్నాడు"

"నువ్వున్నావుగా దేశోద్ధారకుడివి కలుగ చేసుకో" అన్నాడు రాఘవరావు తూస్కారంగా.

"నిజంగానే కలుగజేసుకుందును—ఆవిడ ఎక్కడుందో తెలిస్తే"

"ఇతే విను ఆ కొండవీడ సెంకుటింటిని య్యంలో పట్టుకు వేలాడుతోంది" అన్నాడు రఘువరావు మరింత కటువుగా.

మూర్తి ఒక్కక్షణం ఏమీ మాట్లాడలేదు.

ఒక్కక్షణమూ నా వంకా, రాఘవరావు వంకా గుచ్చి—గుచ్చి చూశాడు. ఆ తర్వాత వాడు ఏమంటాడో వినాలనే ఉత్కంఠ కలగ సాగింది నాలో. చివరికి "హుం పెద్ద " అన్నాడు.

రాఘవరావు పెద్దగా నవ్వి, "పెద్ద కబుర్లు చెబితివిగా? వెళ్లవేం?" అన్నాడు వెటకారంగా.

"ఏం వెళ్లక? భయమా?" అన్నాడు మూర్తి.

"మరి వెళ్లు" అన్నాడు రాఘవరావు సవాలు చేస్తున్నట్లు.

"ఇదుగో వెళ్తున్నాను" అని లేచి విసవిసా వెళ్ళిపోయాడు మూర్తి. కొద్ది సేపైంతర్వాత 'మనం కూడా వెళ్దాదా?' అన్నాను.

"ఎక్కడికి? ఆ పిచ్చిముండ కోసమా? నువ్వెళితే వెళ్లు నే రాను" అన్నాడు రాఘవరావు.

నా మనసులో ఆ మాట కలిగించిన కష్టాన్ని దాచుకోలేదు. "మరీ అంత దారుణంగా మాట్లాడకు రాఘవరావ్" అన్నాను.

"లేకపోతే ఏమిటోయ్? మహా ఆదర్శవీరుల లాగా మాటలు"

వాదనలోకి దిగటంవల్ల ప్రయోజనంలేదని ఊరుకున్నాను. మూర్తి అక్కడికి వెళితే ఏం జరుగుతుంది అనే ఆలోచన రావటంవల్ల కూడా మౌనం వహించానేమో! ఆమెను తీసుకురావటం సాధ్యమా? నెలకు నూట పాతిక తెచ్చుకుంటున్న గుమాస్తాగాడు మరో మనిషిని—అందులో వ్యాధిగ్రస్తురాల్ని—పోషించటం ఎలాగ? మూర్తి అక్కడికి అసలు వెళ్లనే వెళ్లడు అనుకో—బుద్ధికాలేదు.

కాని, జరిగిందంతేనని మర్నాడు తెలిసింది రాఘవరావు తన మాటే నెగ్గినట్లుగా ఛాతీ విరుచుకోవటం చూస్తే, వళ్లు మండింది. మూర్తి మీద కూడా కించిత్

కోపం వచ్చింది. చెప్పిన పనిచేసే స్థోమతు లేనప్పుడు బీరాలు పలకటం ఎందుకు? ఒకటిమాత్రం నిజం. ఆమె జీవితం ఎలాగోలాగ చక్కబడాలన్న ఆశ మాత్రం మా ఇద్దరికీ ఉన్నది రాఘవరావుకి అదీ లేదు

ఆ సాయంత్రం ముగ్గురం హోటల్లో కలుసుకున్నాం. కాఫీలు తాగుతుండగా రాఘవరావు, వెర్రి ముండ ఇందాక కనిపించిందోయ్'' అన్నాడు. ఆ పూట నేనామెన అక్కడ (అంటే కొండ దగ్గర) చూడలేదు ఏమైంది అనుకున్నాను

రాఘవరావు ఆ మాట అనేసరికి "ఎక్కడ?" అన్నాను

"రోడ్డుమీద మకాం గాంధీనగర్‌కి మార్చి నట్టుంది'' అన్నాడు

ముగ్గురం కాఫీలు ముగించి బైటికి వచ్చాం సిగరెట్లు వెలిగించుకుని నాలుగడుగులు వేశామో లేదో సేతుమాధవరావుగారు ఎదురైనాడు. మా వాళ్ళిద్దరూ తెలిసినవారే కావటంచేత ఆయన ఆగి పలకరించాడు రాఘవరావు నన్ను పరిచయం చేశాడు

"చాలా సంతోషం ఏం చేస్తూంటారు?'' అన్నాడతను

"ఏం లేదండి ఊరికినే ఉంటున్నాను'' అన్నాను

"ఆయనకేంలెండి! పెట్టి పుట్టినవాడు'' అన్నాడు రాఘవరావు

"అదేమన్నమాట! ఉద్యోగం పురుష లక్షణం అన్నారు''

ఆయన గొంతు కూడా ఆయన ఆకారంలాగే నెమ్మదిగా, శాంతంగా ఉన్నది ఈ మనిషి భార్యను వదిలిపెట్టటం అంటే, అది చాలా అబ్బురం కలిగించే విషయమే ననిపించింది

"ఏమిటి ఏవో పెళ్ళి ప్రయత్నాలు చేస్తున్నార్ట?'' అన్నాడు రాఘవరావు నలుగురం నడుస్తూండగా.

"అవునండీ! అమ్మ ఊరుకోవటంలేదు''

"నిజంగా మీది జాలి—పడవలసిన జీవితం ఈ సారైనా భగవంతుడు చల్లగా చూస్తాడని ఆశిద్దాం'' అన్నాడు రాఘవరావు

"ఏమండీ? మీ అత్తా, మామా లేరా''' అన్నాను

ఆయన నా వంక చిత్రంగా చూసి, "అదేమిటి? అలా అడిగారు ఉన్నారే?'' అన్నాడు

"క్షమించండి మొదటిరోజునే ఇలా అడిగినందుకు ఆమె అంటే, మీ మొదటి భార్యను నేను నాలుగైదు నెలలుగా చూస్తున్నాను ఆమె నలా ఎందుకు వదిలేశారో వాళ్ళు?''

ఈసారి సేతుమాధవరావు ఆగిపోయాడు. ఆయన ముఖంలో కనిపించిన దిగ్భ్రాంతిని చూసి, నేను ఆశ్చర్యపోయాను ఐతే ఈ సంగతి ఆయనకివాళే తెలిసిందా? లేక ఆ వెర్రిది అతడి భార్య అని నాకు తెలిసినందుకు ఆశ్చర్యపోతాడా? సేతుమాధవరావు విస్మయోద్వృతి కొద్దిక్షణాలకు తగ్గింది చిత్రంగా అతని ముఖమంతా చెమట—పట్టేసింది అధరాలు వణకసాగాయి మూర్తీ, నేనూ ముఖ—ముఖాలు చూసుకున్నాము కొద్దిసేపటికి తెప్పరిల్లిన సేతుమాధవరావు "నిజంగా మీరు చూశారా?'' అన్నాడు

"ఆఁ! కావాలంటే రాఘవరావు నడగండి'' అన్నాడు

ఆయన అతనివంక చూశాడు.

"చూసిన మాట నిజమే''

సేతుమాధవరావు తర్వాత ఏమీ మాట్లాడలేదు నిద్రలో నడుస్తున్నట్టుగా మాతో కలిసి నడవసాగాడు ఆయన ముఖంలో మారుతున్న భావాలని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించసాగాను మనిషి లోలోపల ఏదో తీవ్రమైన సంఘర్షణ జరుగుతున్నదనిపించింది విపరీతంగా కదిలిపోతున్నాడతడు

అలాగే నలుగురం పార్కుదాకా వచ్చాము ఒక చోట కూచున్నాము సేతుమాధవరావు కొద్దిసేపటికి కన్నీళ్ళు పెట్టుకోసాగాడు. ఏమనాలో, ఏం చెయ్యాలో దిక్కు తోచక కూచుండి పోయాం. నాక కొంత బాధ కలిగింది కూడా అతడితో ఆమె సంగతి అనకుండా ఉంటే, బాగుండిపోనేమో? అతని మనసుని కెలికిన వాణ్ణైనాను

రెండు—మూడు నిమిషాలు గడిచాయి

సేతుమాధవరావు మెల్లిగా తెప్పరిల్లాడు పై పంచెతో కళ్ళు అద్దుకుంటూ, "నేను చాలా పాపాత్ముణ్ణి'' అన్నాడు.

"ఇందులో మీ పాపం ఏముందిలెండి'' అన్నాడు రాఘవరావు.

"లేదు రాఘవరావుగారూ! ఒక స్త్రీని క్షోభ పెట్టిన పాపం నాదే''

అతని మాటలు అర్థంకావటంలేదు నాకు అతనికి భార్యమీద నిజంగా ప్రేమ ఉంటే, ఎందుకు వదిలిపెట్టాడు?

సేతుమాధవరావు గొంతు సవరించుకుని అన్నాడు "పాపం పుణ్యం భగవంతు డెరుగును మాస్టారూ! ఆమెను చాలా కష్టపెట్టాను నేను రాఘవరావు గారివంటి వారికి తెలుసు కూడా. ఆమె నోరెత్తేది కాదు ఏమో! నేను తప్పు చేశానేమో?''

రాఘవరావు వంక చూశాను అతని ముఖం వివర్ణమై ఉన్నది మామూలుగా ఉండటానికి ప్రయత్నిస్తూ, "మీరు అనవసరంగా బాధపడుతున్నారు మాధవరావుగారూ! ఆమె గుణం మంచిది కాని మాట మీ అమ్మగారికీ బాగా తెలుసు ఆడవాళ్ళు సాధారణంగా పొరపాటు పడరు'' అన్నాడు

"అదే నా బాధ! ఆడవాళ్ళు పొరపాటు చెయ్యరనే''

సేతుమాధవరావు తీరు అనుమానాన్నే కలిగించింది నాకు మనం అసహజం అని కొట్టి పారేసేవన్నీ అసంభవాలు కాదనే కోవలోనివాణ్ణే నేనూను పెళ్ళాన్ని రాచిరంపాన పెట్టి ఇంట్లోంచి ఆమెను వెళ్ళగొట్ట గలిగిన వాడికి కూడా ఆమెయందు ఒక రకమైన అనురాగభావం ఉండడం అబ్బురం కాదు ఐతే అంతమాత్రంచేత ఏం సాధించినట్లు? వూరికే దిగులు పడుతూ కూచోవడంవల్ల ప్రయోజనం ఏమిటి? నిజమే; మనలో ఎవ్వరమూ పూర్తిగా ప్రయోజకులమూ కాము అది జీవిత సమస్యల విషయంలో సాకు కాలేదు కదా?

మరికొంతసేపటికి సేతుమాధవరావు పూర్తిగా తెప్పరిల్లాడు. అప్పటికి చీకటి పడుతోంది రాఘవరావు "ఇహ లేద్దామా?'' అన్నాడు నలుగురం లేచాం నడుస్తూండగా, రాఘవరావు రహస్యంగా "ఉత్త వెర్రి బాగుల వాడు భాయీ! అంతకన్నా మరేంలేదు'' అన్నాడు అది నిజమే! నలుగురం మెయిన్ రోడ్‌దాటి సందులోకి తిరిగాం ఆ సందు దాటితే స్టేషన్‌కు పోయే రోడ్డు మౌనంగా నడుస్తున్నాం. వీధి దీపాలు వెలుగుతున్నా రోడ్డు

ఆమె కథ

మసకమసకగానే ఉన్నది, వీధిలో ఎవరూ నడవటం లేదు. నేను దిక్కులు చూస్తూ నడవసాగాను. ఒక ఇంటి గుమ్మంముందు కూచుని ఏదో తింటున్న ఒక స్త్రీని చూడంగానే నా కళ్లు ఆగిపోయాయి.

ఆమే!

చేతిలో ఏదో తిను బండారం ఉన్నది. ఆత్రంగా తింటోంది. మిగతా ముగ్గుర్లో ఎవరూ అది గమనించినట్లు లేదు. ఇందాక జరిగిన సనంతా గుర్తుకు రావటాన మౌనంగా ఏం జరగనట్లు నడవసాగాను. మేం ఆ దరిదాపుల కొచ్చేసరికి ఆ ఇంట్లోంచి ఒక లావుపాటి వాడు బైటికి వచ్చాడు. ఆమెను చూడగానే ఒక్క ఉదుటునపోయి, "దొంగ ముండా! ఎక్కణ్ణుంచో ఎత్తుకొచ్చి ఇక్కడ కూచుని తింటున్నావా? ఫో అవతలికి" అంటూ, ఒక్క తన్ను తన్నాడు.

అప్పటికి మా వాళ్లకి ఆమె ఉనికి తెలిసింది. ఆ లావాటి ఆయన ఆమెను బండబూతులు తిడుతూ, జుట్టు పట్టుకు లాక్కువచ్చి రోడ్డు మీద పడతోశాడు. వీధిలో నడుస్తున్న ఒకరిద్దరు పోగైనారు. ఆమె చేతిలోని ఆహారం అంత దూరాన పడిపోయింది.

"ఎవరండీ అది? ఏమిటి సంగతి?" అన్నాడు ఒకాయన.

"ఎవరో దొంగ ముండండీ! ఎక్కణ్ణుంచో గారెలు ఎత్తుకొచ్చింది. తింటోంది"

"ఎత్తుకొచ్చిందని ఎలా తెలుసు మీకు?"

ఆ పెద్దమనిషికి ఆ ప్రశ్న చిరాకు కలిగించింది "లేకపోతే ఈ ముండ కొనుక్కుందంటారా" అన్నాడు

మరి నలుగురు పోగైనారు.

"ఎవరైనా ధర్మం చేసి ఉండవచ్చుముగా?"

"ఆ సంగతి మాకూ తెలుసుమ అది వొట్టి దొంగముండ; నాకు తెలుసు."

ఆయనకి 'తెలియుటం' అబద్ధమని మొహమే చెప్పింది. ప్రదర్శించుకోవటానికి అవకాశమూ, ధైర్యమూ లేని అతగాడి పురుషత్వం ఆ పని చేయించిందతడిచేత అంతవరకూ ఖరారు.

చేరిన గుంపులో ఒకాయన నేలమీద బోర్లబొక్కలా పడివున్న ఆమెమీద టార్చిలైటు వేసి, "అరె! రక్తం వస్తున్నట్లుందే?" అన్నాడు అంతా ఆత్రంగా ముందుకు వంగారు.

సేతుమాధవరావు గభాలున ఆమెను లేవనెత్తి, "ఎవరమ్మా నువ్వు?" అనుమాట సగంలోనే ఆగిపోగా ఖిన్నుడై నిలబడిపోయాడు.

రోడ్డుమీద కత్తుల్లా ఉన్న కంకరరాళ్ళు ఆమె ముఖాన్ని అక్కడక్కడా గాయపరిచినా, పెదిమలు చిట్లి రక్తం కారుతున్న ఆమె ముఖాన్ని అతను గుర్తుపట్టాడు నేను సరే, రాఘవరావు కూడా గుర్తుపట్టాడు

చుట్టూ మూగిన వారిలో కొందరు "అయ్యో పాపం" అన్నారు సేతుమాధవరావు ఆమెను మెల్లిగా ఒకచోట కూచోబెట్టి ముఖాన్ని తుడిచాడు నేను రోడ్డుమీద పోతున్న సోడావాణ్ణి కేకేసి ఒకటి కొట్టించి ఇచ్చాను రెండు నిమిషాలకి ఆమె తెప్పరిల్లింది.

వెలుతురు మాసి, చీకటి పుట్టనవేళ ఒకానొక పట్టణంలోని వీధిలో జరిగిన ఆ సంఘటనమ అంత

కన్నా బాగా — మనస్సుకు పొత్తుకుపోగా చెప్పలేక పోవటం నా దురదృష్టం కావచ్చును కాని, జరిగిన సంఘటన మాత్రం చేరిన సంపాన్ని కదిలించింది

'శ్యామసుంద'రుడికి కోపం వచ్చింది అతను తాను చేసింది తప్పని అంగీకరించక, ఆ మాట అన్నవాళ్ళని నాలుగూ దులపటంతో గలభా మరింత ఎక్కువైంది

కొంచెం సేపటికి సేతుమాధవరావు లేచి, నిలబడి, ఆమెను కొట్టిన వ్యక్తివైపు నడిచాడు అతనేం చెయ్యబోతున్నాడోనన్న ఆలోచనింకా రాకముందే, ఆ లావతని చెంప చెళ్ళుమన్నది

మరాగిన వారంతా నివ్వెరపోయారు

జన్మానికొక శివరాత్రి అన్నట్లు, దొరక్క దొరక్క దొరికిన ఈ నిరతప్రదర్శనావకాశం ఆ రీతిగా మారటం చెందటంతో ఆ పెద్దమనిషి దిక్కు మొహం వేసి రోషం తెచ్చుకుందామని విఫలయత్నం చేసి, గుంజుకుంటూ వెళ్ళిపోయాడు సేతుమాధవరావు వెంటనే ఏమీ జరగనట్లుగా రోడ్డుమీద పోతున్న రిక్షాని పిలిచి, అందులో ఆమెను ఎక్కించుకున్నాడు తానూ ఎక్కి కూచుని "వస్తాను" అని వెళ్ళిపోయాడు

ఆ మాటలోనే ఒక వేదాంగం ధ్వనించినట్లైంది నాకు

* * *

మరో వారం రోజుల తర్వాత సేతుమాధవరావు కనిపించాడు మనిషి చాలా మారిపోయాడు ముఖంలో ఎక్కడలేని జీవకళా వచ్చినట్లనిపించింది నే కనిపించగానే, "ఆమె కోలుకుంటున్నది మాష్టారూ! నెల రోజుల్లో పూర్తిగా నయమవుతుందన్నా డాక్టర్‌గారు .... వస్తాను; మందు కొనాలి" అని వెళ్ళిపోయాడు

నా పక్కనే ఉన్న రాఘవరావుని కనీసం పలకరించనందుకు ఆశ్చర్యం వేసింది నాకు. "ఏమిటి సంగతి?" అన్నాను

రాఘవరావు ఒక్క క్షణం ఏమీ మాట్లాడలేదు ఆతర్వాత, "లోకంలో ఇలాంటి వెర్రి పెద్దలుండబట్టే అడ్డమైన వాళ్ళకీ సంసారాలుంటున్నాయి" అన్నాడు

అప్పుడు తెలిసింది ఆమె కథ ఏమిటో! ★

తామర కొలను

1 —వ పేజీ తరువాయి

అంతవరకూ మౌనంగా కూర్చున్న కృష్ణమూర్తి

"నిజమేనమ్మా ఈ వాతావరణంనుండి కొంచెం దూరం పోతేనైనా, కాస్త మామూలు మనిషిగా కాగలడేమో! అన్నట్టు బొంబాయి వెడితే ఏం?" అన్నాడు

"అక్కడెక్కడుంటాడు?"

"మన శేషగిరి ఉన్నాడుగా అమ్మా! రేపే వివరంగా ఉత్తరం రాస్తాను వాడికి కొద్ది రోజులపాటైనా అలా వెళ్ళి రానీ కొత్తచోటు, కొత్త మనుష్యుల మధ్య పాత దుఃఖాన్ని విస్మరించవచ్చు."

"అలాగే కానీ, కాని, రమేశుడివల్ల శేషగిరి కేమైనా కష్టం కలిగేటట్టయితే మాత్రం వద్దు" అన్నారు శేషగిరిరావుగారు

"కష్టమేమిటి? అలా అనుకునే స్వభావం కాదు వాడిది. రోజూ తనతోబాటు 'క్లినిక్' కు తీసుకుని వెడితే, అది ఓ విధంగా మంచిదే అవుతుంది"

ఆరోజు రాత్రి పన్నెండు గంటలకు ఇంటికి వచ్చాడు రమేశ్ ఇంట్లోనివారంతా ఆ వచ్చిన కొత్త మనిషితో కలిసి, తనమీద గూడుపుఠాణి జరుపుతున్న శత్రువులా అన్నట్లు అందరివైపూ చురచురా చూసి తన గదిలోకి వెళ్ళి దభేలున తలుపు వేసేసుకున్నాడు

"భోజనానికి రారా" అన్నారు సుశీలమ్మగారు.

"ఆకల్లేదు" తలుపు తెరవకుండానే సమాధానం వచ్చింది

రమేశుడిని ఎలాగైనా ఆ వాతావరణంనుండి తప్పించి వేరే చోటికి పంపాలని ఇంట్లో అందరూ నిశ్చయించారు ఆ విషయం శేషగిరి నుండి జవాబు వచ్చాకనే చెప్పవచ్చునని ఊరుకున్నారు

కృష్ణమూర్తి - ఉత్తరం చూసుకుని శేషగిరి "రమేశ్‌ని తప్పకుండా పంపు మన్వేం బెంగపెట్టుకోకు ముందుగా ఏ ట్రైనులో వచ్చేది తెలిపితే స్టేషనుకు వస్తాము" అని రాశాడు

కృష్ణమూర్తి తల్లిదండ్రులతో ఈ విషయం చెప్పాడు సాయంకాలం తమ్ముడిని

"రమేశ్! నాలుగు రోజులపాటు ఎక్కడికయినా వెళ్ళి వస్తేనో ఆ నీకూ ఇంట్లో ఏమీ తోచనట్లుంది" అని అడిగాడు

"ఎక్కడికి వెళ్ళమంటావ్? ... నే నెక్కడికీ వెళ్ళను ఇక్కడే ఉంటాను

"అలా కాదు, ఏ [illegible] [illegible] [illegible]. మద్రాసు, బొంబాయి—ఎక్కడికైనా సరే, కొద్ది రోజులు వెళ్ళి రా మనస్సు కాస్త కుదుటబడుతుంది. ఈమారు పరీక్ష పోయిందని బెంగెట్టుకోకు. వచ్చే సంవత్సరం చదువుదగాని నువ్వు సంతోషంగా ఉండటమే మాకు కావలసిందీనూ"

ఏం బదులు చెపుతాడా అని కృష్ణమూర్తి ఎదురుచూస్తున్నాడు కాని, రమేశ్ మాట్లాడకుండా, అక్కడినుండి వెళ్ళిపోయాడు రెండు రోజులు కృష్ణమూర్తి తమ్ముడిని కదిలించలేదు మళ్ళీ మూడోరోజున

"ఏమని నిశ్చయించుకున్నావ్?" అని అడిగాడు

"నే నెక్కడికీ వెళ్ళను" ముక్తసరిగా జవాబిచ్చాడు రమేశ్

"కొన్ని రోజులు ఎక్కడికైనా వెళ్ళి వస్తే బావుంటుంది."

"నేను మీకంత భారంగా ఉన్నానా ఏం?"

తమ్ముడి మొరటు మాటలకు కృష్ణమూర్తి మనస్సు చివుక్కుమంది. అన్నయ్య—మొహం నల్లబడటం చూసి, తను అంతమాట అనకుండా ఉండాల్సింది అనుకున్నాడు రమేశ్

"నువ్వు మాకు భారమని నేను చెప్పలేదురా తమ్ముడూ! నీకు మనస్సేమీ బాగాలేదు అందుకే జ్ఞాపకాలతో బాధపెట్టే ఈ ఇంటి వాతావరణాన్ని వదిలిపెట్టి అలా వెళ్ళి వస్తే మంచిదనిపించింది చెప్పాను, అంతే, ఇష్టంలేకపోతే వద్దులే" అని కృష్ణమూర్తి అక్కడినుండి వెళ్ళిపోయాడు

రమేశ్ రెండు రోజులు ఆలోచించి ఆఖరికి

"అన్నయ్యా! నువ్వు చెప్పిందే నిజం నాలుగు రోజులపాటు ఎక్కడైనా తిరిగి వస్తాను" అన్నాడు

"కృష్ణమూర్తి తమ్ముడిలోని మార్పుకు సంతోషించినా, దాన్ని పైకి కనబడనీయక

"అలాగే; ఎక్కడికి వెళ్ళాలనుకుంటున్నావ్?" అని అడిగాడు

"నా కెక్కడికి వెళ్ళాలనే ఊహ కూడా లేదు మన్నే చెప్పు."

"నన్నడిగితే బొంబాయి వెళ్ళటం మంచిది అక్కడ నా స్నేహితుడు శేషగిరి ఉన్నాడు నీకూ తెలుసుగా వాళ్ళింట్లో ఉండవచ్చు అతనూ [illegible] [illegible] నీకూ బాగా కాలక్షేపం అవుతుందని నా అభిప్రాయం నువ్వూ ఆలోచించుకో నీకు ఇష్టమైతేనే అక్కడికి వెళ్ళు" అని ముగించాడు కృష్ణమూర్తి

రమేశ్ బొంబాయి వెళ్ళటమే నిశ్చయమయింది కాని అతడు రైలు ఎక్కే వరకూ ఎవరికీ నమ్మకంలేదు క్షణక్షణానికి మనసు మారుతూ ఉంటుంది చివరి క్షణంలో "నేను వెళ్ళను" అంటే కూడా ఆశ్చర్యపడక్కర్లేదు అదే ఆరాటపడుతున్నారు అందరూ

కృష్ణమూర్తి, శేషగిరిరావుగారూ స్టేషనుకు వెళ్ళి రైలెక్కించారు రతనిని

"డబ్బు కావాలంటే రాయి సంకోచపడకు" అన్నాడు కృష్ణమూర్తి

"రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్త, అక్కడ చాలా రద్దీగా ఉంటుందిట."

రైలు వెళ్ళాక, "ఇక తిరిగి వచ్చేటప్పటికి రమేశ్ మామూలు మనిషి అయితే చాలు" అనుకుంటూ, ఇంటిమొహం పట్టారు తండ్రీ కొడుకులూ.

రమేశ్ ఇంత దూరపు ప్రయాణాన్ని చేయటం ఇదే మొదటిమారు మెడికల్ కాలేజి చదువు ఇలాంటి ప్రయాణాలను చేసే అవకాశాన్ని ఇవ్వలేదతడికి దసరా, క్రిస్టమస్ శలవుల్లో స్నేహితులతో కలిసి జోగ్, శివసముద్రం—ఇలాంటి ప్రదేశాలకు మాత్రమే వెళ్ళి వచ్చాడు

నిరాశా, నిస్పృహాలు మూర్తీభవించినవాడిలా కనిపిస్తూ, ఒంటరిగా, దిగులుగా ప్రయాణిస్తున్న రమేశుడి రూపం తోటి ప్రయాణికుల్లోని ఓ వృద్ధుడిని ఆకర్షించింది

ఆయన కాఫీ దొరికే ప్రతి స్టేషనులోనూ కాఫీ త్రాగి

"మైసూరు— కాఫీయే కాఫీ, బొంబాయి వెడితే ఇహ ఇంట్లోవాళ్ళు చేసే "చా" యే గతి. కాని, చూశారూ! తెల్లవారి లేవగానే ఓ కప్పు మైసూరు—కాఫీ తాగందే ఉండలేను నేను కాఫీ కోసం సయాన్ నుండి దాదర్ వెళ్ళి ఉడుపి హొటల్లో కాఫీ త్రాగి వస్తాను తరువాతనే నా బిజినెస్ ప్రారంభం " అనేవారు

"ఏం బిజినెస్సూ" అని రమేశ్ అడగాలని ఆయన వాంఛ

కాని, రమేశ్ ఏమాత్రం కుతూహలం కనపర్చలేదు ఇంకో ప్రయాణికుడు అడిగాడు

తామరకొలను

"ఏం బిజినెసు ?

"వజ్రాలు, రత్నాలు, వెండి, బంగారం ఊరి నుండి ఊరికి తీసుకుని వెళ్ళి అమ్ముతాను"

ఆయన మాటలమీద అక్కడున్నవాళ్ళ కెవ్వరికీ నమ్మకం కలగలేదు అతడు వేసుకున్న గుడ్డలు ఇతడేం బంగారు వర్తకుడూ ?' అనిపించేలా ఉన్నాయి

తోటి ప్రయాణీకుల మనసులోని సందేహం పట్టి కనిపెట్టేశాడు

"నేను చెపుతున్నది నిజమేనండోయ్ బిజినెస్‌లో ఇలా తిరుగుతూనే ఉంటాను ఇప్పుడు నా ఒంటిమీద ఐదువేల రూపాయల బంగారానికి తక్కువ ఉండదు చూపిస్తా ఉండండి " అంటూ, తన చొక్కా లోపలి జేబు కుట్లు విప్పసాగారు.

"వద్దులెండి" అన్నా రెవరో

"మా అమ్మాయి నవరసులు ఇలా సంచిలో పెట్టి లోపలి జేబులో పెట్టి గట్టిగా కుట్టేస్తుంది ఆ పిల్లే చిన్నమ్మాయి నాకు. ఆ ఒక్క పిల్లకు పెళ్ళి చేసేస్తే, నా బాధ్యత తీరిపోతుంది. నేనంటే ఎంతో ప్రేమ అమ్మాయికి ఇహ మిగిలినవాళ్ళంతా .. ప్చ్ .. లాభంలేదు ఈ ముసిలాడు ఎప్పుడు చస్తాడా .. ఎప్పుడు ఆస్తి కాజేద్దామా అనే కాచుక్కూర్చున్నారు... " మాట్లాడుతూనే కుట్లు విప్పి సంచిలోని నవరసుల దోసిట్లోకి పోసుకున్నారు

కొత్త నవరసుల సూర్యుడి వెలుగులో తళతళా మెరిశాయి వాటిని ఒక చేతిలో నుండి మరో చేతిలోకి పోసుకుంటూ ఆనందించా డాయన

"నేను తిరిగి వచ్చేదాకా క్షేమంగానే ఉన్నానన్న నమ్మకం ఎవరికీ ఉండదు బంగారం ఉందని తెలిసి ఎవరన్నా నన్ను ఖూనీచేసి బంగారం కాజేస్తారని వాళ్ళ భయం."

"మీరు ఇలా అందరిలోనూ మీ దగ్గర బంగారం ఉందని చెప్పటం మంచిది కాదేమో !" ఎవరో అన్నారు

"అందుకేగా, నే నెప్పుడూ ఫస్టుక్లాసులో ప్రయాణం చెయ్యను ఎక్కువగా మనుష్యులున్న పెట్టెలోనే ఎక్కుతాను అయినా మనలో ధర్మం, న్యాయం ఉన్నంతవరకూ ఏం భయం చెప్పండి "

"మైసూరులో బంగారం బాగా అమ్ముడు పోయిందా ?"

'ఫరవాలేదు—సుమారుగా ఖర్చయింది మహారాష్ట్రలో ముత్యాలు ఎక్కువగా అమ్ముడు బోతాయి. అక్కడ వజ్రాలను కన్నెత్తి కూడా చూడరు ...." అంటూ ఆయన మళ్ళీ నవరసులను సంచిలో పోసి, పెట్టెలో పెట్టి తాళం వేశారు.

ధారవాడ దగ్గర—పడుతూండటం గమనించి ఆయన నిరాశతో

"ఇక కాఫీ దొరకదు" అన్నారు. అక్కడున్న ప్రయాణీకు లందరిలోనూ తన నవరసులను గురించి కొంచెం కూడా ఆసక్తి చూపని రమేశుడిని చూసి:

"ఎక్కడిదాకా వెడుతున్నారు" అని అడిగాడు.

"బొంబాయి."

"ఎవరింటికి వెడుతున్నారు ? ఇల్లెక్కడ ?"

ఆయనతో మాటలు కలపాలని ఆసక్తి లేని రమేశ్

"నాకు తెలియదు. వాళ్ళే వస్తారు స్టేషనుకు."

"అలాగా; చదువుతున్నారా? ఉద్యోగమా ?"

"చదువుతున్నాను."

"ఏం చదువుతున్నారు ?"

"ఎం. బి. బి. ఎస్., ఫైనల్ ఇయర్."

సరి, ఇక ఆయన తన "డయాబిటీస్" జబ్బు గురించి వివరించటానికి మొదలుపెట్టారు.

"నాకు తీపి అంటే ప్రాణం. జబ్బు కేమో తీపి అసలు పడదు. ఏం చెయ్యటమో చెప్పండి...."

ఆయన మాట ముగించటానికి ముందే రమేశ్ అందుకున్నాడు·

"ప్రతి స్టేషనులోనూ పంచదార వేసిన కాఫీ త్రాగితే మరింకేముంది ? తీపిపస్తువులు, పళ్ళు తినకండి. కొంచెం కూరగాయలు ఎక్కువగా వాడండి...."

"ఆ పాడు గోధుమ అన్నానికి ఏం కూరలు కలుపుకున్నా బావుండదు. గడ్డిలా ఉంటుంది."

"మీ కెన్నేళ్ళండి?"

"అరవై నాలుగు."

"సామాన్యంగా నలభై ఏళ్ళు దాటాక ఈ జబ్బు వస్తుంది మీరు ఆ తరువాత ఇరవై నాలుగేళ్ళు బాగానే ఉన్నారుకదా. ఆ మాత్రం చాలదూ ? ఇన్నిరోజులు బాగా బ్రతికారు గాని, ఇహచాల్లెండి."-

ఆయన మనస్ఫూర్తిగా నవ్వారు.

"నిజమే కాని, బ్రతికినంతకాలం తివాలిగా మరి. జిహ్వాచాపల్యం అంత సుళువుగా పోతుందా మరి ?"

"బ్రతకటానికోసం తినండి గాని, తినడానికోసం బ్రతక్కండి."

"మీరు చాలా రసవత్తరంగా మాట్లాడతారు ! బొంబాయిలో మా ఇంటికి తప్పకుండా రండి" అని తన అడ్రసున్న కార్డు రమేశుడికిచ్చాడు.

బొంబాయి చేరేవరకు ఆయన రమేశుడిని వదల్లేదు. ఏకాంతాన్నే కోరుకుంటున్న రమేశుడిని ఆయన మాటలు చాలా చికాకు పరచాయి. అతడి నుండి తప్పించుకుందామని రమేశ్ ఎంత మోటుగా మాట్లాడినా:

"చాలా రసవత్తరంగా మాట్లాడుతారు మీరు" అనే వారాయన.

భోజనం, టిఫిన్ విషయంలో రమేశుడి ఉదాసీన భావాన్ని గమనించి తమతోబాటే భోజనమూ అదీ తెప్పించేవారాయన.

"ఈ వయసులోనయినా బాగా తినాలండి. ఇప్పుడు నన్నే చుడండి, మీ ఈడులో దీనికి మూడింతలు తినేవాడిని ఇప్పుడైనా నేను మీకంటే నయమే."

రమేశ్ ఆయన్నుండి తప్పించుకోలేకపోయాడు మాటకారితనం, గొప్పలుగ చెప్పుకోడం ఎక్కువయినా, ఆయన మనసు మంచిదని గ్రహించాడు రమేశ్.

దాదర్‌స్టేషన్‌లోనే దిగవలసిందిగా రాశాడుశేషగిరి

స్టేషన్ రాగానే, ఆ బంగారు వర్తకుడు రమేశుడి కరస్పర్శచేసి

"ఇక వస్తానండోయ్. మళ్ళీ మా ఇంటికి టరావం మరిచిపోయేరు" అన్నాడు.

రమేశ్ కిటికీలో మొహంపెట్టి శేషగిరికోసం వెతికాడు. కాని, శేషగిరి—మొహం ఎక్కడా కనుపించ లేదు

రైలు ఆగగానే, రమేశ్ తన సూటుకేసు చేతిలో పట్టుకుని క్రిందికి దిగి చుట్టూ చూశాడు శేషగిరి కనిపించలేదు.

రమేశుడి హృదయం బరువెక్కింది. బహుశా తన రాక వాళ్ళకిష్టంలేదేమోనన్న ఆలోచన అతడి మనస్సును కించబరచింది.

అన్నయ్యమాట విని, తను ఇలా రావటం పొరపాటేమో అనుకున్నాడతడు. అయినా కళ్ళు చుట్టూ వెదుకుతూనే ఉన్నాయి. మరాఠీ, హిందీ, గుజరాతీ, తమిళ భాషలు కలగాపులగంగా వినిపిస్తున్నాయి. ఆ జనసాగరంలో ఎక్కడికి వెళ్ళాలో తోచ లేదు రమేశుడికి.

"నమస్కారం" అన్న మాతృభాషలో కంఠం విని, టక్కున వెనుదిరిగి చూశాడు రమేశ్.

అపరిచితులతో నిండిన ఆ జనసమ్మర్దంలో పరిచయమున్న మనిషిని చూసి హాయిగా నిట్టూర్చాడు రమేశ్.

"నమస్కారం."

"ఆయన రావటానికి వీలుపడలేదు. ఫార్మసీకి ఉదయమే వెళ్ళారు. నన్నే స్టేషనుకు వెళ్ళమని చెప్పి వెళ్ళారు. రండి వెడదాం."

రమేశ్ పెట్టె, పరువుకోసం దెబ్బలాడుకుంటున్న "హమాల్"లతో మరాఠీలో మాట్లాడి, ఒకడిని సామాను తీసుకోనిచ్చి ముందుకు నడచింది రత్న.

రమేశ్ ఆమెవెంటనే నడిచాడు.

ఆ గుంపులో చోటుచేసుకుంటూ, రమేశుడిని, ఇంట్లోనివారి క్షేమ సమాచారాలు అడుగుతూ నడుస్తోంది రత్న· రమేశ్ ముక్తసరిగా జవాబు చెబుతున్నాడు అతడి దృష్టి అంతా రత్నమీదనే ఉంది. తను వెనకబడి, రత్న కనిపించకపోతే, తను మళ్ళీ సమూహంలో ఒంటరి—వాడి నయిపోతానన్న భయంతో ఆమెను అనుసరించాడు రమేశ్. రమేశ్ మైసూరులో దసరా ఉత్సవాలప్పుడు మాత్రమే ఇంతటి జనసమూహాన్ని చూసి ఎరిగిన వాడు. దసరాలో మేల్కొన్న మైసూరు మళ్ళీ దసరా వరకు ప్రశాంతంగా నిద్రపోయేది.

రత్న మెట్లు ఎక్కి, దిగింది. రమేశ్ ఆమెను అనుసరించాడు. స్టేషన్ దాటి బయటికి వచ్చి ట్యాక్సీలో కూర్చున్నాక మొదటిమారు రమేశ్ వైపుకు చూసింది రత్న.

"పయాన్.... బన్‌స్టాప్" అని డ్రైవరుతో చెప్పి, మళ్ళీ రమేశ్‌వైపు తిరిగింది.

ఉల్లాసమే మూర్తీభవించినట్లుండే రమేశ్ క్రుంగి, కృశించిపోయాడు. నిండుగా ఉండే బుగ్గలు వాడిన పువ్వులా అయిపోయాయి. కొంటెగా మెరిసే కళ్లలో గాంభీర్యం చోటు—చేసుకుంది

తన దుస్తుల గురించి కూడా అతడికి శ్రద్ధ ఉన్నట్లు కనపడలేదు. తాము మైసూరు వెళ్లినప్పుడు తనకేమీ తోచటంలేదేమోనని పలకరించిన రమేశేనా ఇతడు అనుకుంది రత్న

"కులాసాగా ఉన్నారా మీరు ?"

కిటికీలోనుండి బయటకు చూస్తున్న రమేశ్ ఇటు తిరుగకుండానే సమాధానం చెప్పాడు.

'ఊఁ."

"చిక్కిపోయినట్టున్నారు ?"

"లేదు."

అతడికి మాట్లాడటానికి ఇష్టంలేదని తెలుసు కున్న రత్న ఇహ అతడిని పలకరించే ప్రయత్నం మానుకుని వెనక్కు వాలింది.

సయాన్‌లోని ఓ మేడ రెండవ అంతస్థులోని ఓ ఫ్లాటులోనే ఉంటున్నారు వారు. రత్న ముందుగా వెళ్లి, తలుపులు బార్లా తెరచి:

తామెరకొలను

"లోపలికి రండి" అంది.

రమేశ్ తడబడుతూ లోపలికి అడుగుపెట్టాడు.

రత్న మందులూ, అవీ ఉంచిన ఓ గదికి రమేశుడిని తీసుకుని వెళ్లి:

"ప్రస్తుతానికి ఇదే మీ గది. ఇల్లు చాలా చిన్నది. మీరు దేనికీ సంకోచించకండి. నాకు ఉప చారం చేయటం రాదు. ఇది మీ ఇల్లే అని అను కోండి" అంది.

రమేశ్ మాట్లాడలేదు.

"నీళ్లు కాగాయి. స్నానం చేయువచ్చు" అంటూ రత్న ఇవతలికి వచ్చేసింది.

రమేశ్ స్నానం చేశాడు.



"మీరు భోజనానికి లేవండి" అంది రత్న.

"శేషగిరిని కూడా రానివ్వండి."

"ఆయనకోసం కాచుకుంటే లాభంలేదు. తీరిక చిక్కినపుడే వస్తారు. ఒక్కరోజు రానే రా రసలు. మీరూ రాత్రి రైల్లో సరిగ్గా నిద్రపోయి ఉండరు. భోంచేసి పడుకోండి."

రమేశుడికి ఏం చెప్పాలో తోచలేదు.

"మీరు భోంచేయకపోతే, నేను చెయ్యటానికి వీల్లేదు."

రమేశ్ ఇహ మాట్లాడకుండా భోజనానికి కూర్చున్నాడు.

ఆమె అన్ని మాటలు మాట్లాడినా, తనేమీ మాట్లాడలేకపోతున్నందుకు ఖిడియపడ్డాడు రమేశ్.

ఏమని పలకరించటం ?

ఆమెకో కూతు రుండాలి కదూ ! కూతురో, కొడుకో ?

అనుమానంతో చుట్టూ చూశాడు రమేశ్. బట్టల స్టాండ్‌మీద పువ్వుల ఫ్రాక్ కనిపించింది.

"మీ అమ్మాయేది ?"

"బడికి వెళ్లింది."

అంతే! ఇహ ఏంమాట్లాడాలో అతనికి తోచలా. సంకోచంతో సరిగ్గా భోంచెయ్యలేకపోయాడు. ఆమె మాత్రం:

"నాకు సరిగ్గా మర్యాదలు చెయ్యటం రాదు" అంటూనే వడ్డించింది.

అతడు భోంచేస్తుండగానే హాల్లోని ఫోన్ మోగింది. రత్న వెళ్లి రిసీవర్ తీసుకుంది. మాట్లాడి వచ్చి:

"ఆయనే ఫోన్ చేశారు. మిమ్మల్ని గురించే అడిగారు. ఇంకో అరగంటలో వస్తున్నారట" అంది.

రమేశ్ మాట్లాడలేదు. భోజనానికి ఇంకో అర గంట ఆగితే బావుండేదికదా అనిపించకపోలేదు. భోజనమయ్యాక తన గదిలోకి వెళ్లాడు.

"ఈ గది నిండా మందుల వాసన బాగా నిండిపోయింది. మీరు కాబోయే డాక్టరేగా ! ఏం ఫరవాలే దనుకుంటాను" అంటూ పక్క సరిచేసి బైటికి వెళ్లిపోయింది రత్న.

రమేశ్ పక్కమీద పడుకుని అక్కడే పడిఉన్న మెడికల్ జర్నలొకటి చేతిలోకి తీసుకున్నాడు.

రత్న, రమేష్ క్షేమంగా వచ్చి చేరినట్టు సుశీలమ్మగారికి ఉత్తరం రాసి పనికుర్రాడి చేతికిచ్చి పోస్టు చేయించింది.

అరగంట భర్తకోసం కాచుక్కూర్చుంది. అతడు రాకపోయేసరికి తను భోజనం చేసేసి మళ్లీ మధ్యాహ్నపు టిఫిన్ ప్రయత్నంలో ఉండగా కారు హారన్ వినపడింది.

శేషగిరి లోపలి కొచ్చాడు.

"రమేశ్ ఏడీ ? భోంచేశాడా ?"

"ఆఁ. మీరు కాళ్లు కడుక్కోండి."

"అతడిని పలుకరించి వస్తాను" అంటూ గది తలుపులు తెరిచాడు శేషగిరి.

రమేష్ నిద్రపోతున్నాడు.

"హలో .... " అన్నాడు శేషగిరి.

"నిద్రపోతున్నారు. మీరు భోంచేద్దురుగాని రండి. అతడిని చూస్తే ఎన్నో రోజులుగా నిద్రే లేనట్టుగా ఉంది" అంది రత్న.

శేషగిరి తలుపు ముందుకు వేసుకుని వచ్చేశాడు.

రమేశ్—నిద్ర లేచేసరికి సుమారు ఐదుగంటలయింది. అతడు పడుకున్న గది వీధికి పక్కగా ఉండటంవల్ల కార్లూ, ట్రాములూ, బస్సుల సందడి విపరీతంగా వినిపిస్తోంది. శేషగిరి—ఇల్లు మెయిన్ రోడ్డులో ఉండటంవల్ల బస్సులు ఆగటం, వెళ్లటం అన్నీ తెలుస్తున్నాయి రమేశుడికి.

వెంటనే మైసూరులోని తన గది గుర్తుకొచ్చిందతనికి. ఆ ప్రశాంత వాతావరణాన్ని తల్చుకుంటున్నాడు.

బాల్కనీలో యిద్దరు పిల్లలు మరాఠీలో మాట్లాడుతున్నారు. తన కర్థంకాని భాష వింటూ అలాగే పడుకున్నాడు రమేశ్. క్రమంగా ఆ పిల్లల సంభాషణ తారస్థాయి నందుకుంది.

అంతలోగా లోపలనుండి మధురకంఠ మొకటి వినబడింది.

"ఆశా .... "

"ఏమిటమ్మా ?"

"గట్టిగా కేకలు పెట్టకు. మామయ్య పడుకున్నారు."

"ఏ మామయ్య ?"

"పడుకున్నారుగా, లేచాక చూద్దువుగానిలే."

"ఊహు. ఇపుడే చూడాలి."

"వద్దమ్మా, అరవకుండా ఆడుకోండి."

ఇద్దరు ప్రొఫెసర్లు ఒక సినిమా హాలుముందు తారసపడ్డారు.

వెళ్తున్న ప్రొఫెసర్: సార్! ఎక్కడికి వెళ్తున్నారు.

వస్తున్న ప్రొఫెసర్: సినిమా నించి వస్తున్నాను.

జ్ఞానశేఖరం (మద్రాసు)

వాళ్ల మాటలు మళ్లీ వినిపించలేదు. కాస్సేపు అలాగే పడుకుని, తరువాత లేచి బయటికి వచ్చాడు రమేశ్.

చాలాసేపు నిద్రపోయినందువల్ల అతడి కళ్లు ఎర్రగా, బరువుగా ఉన్నాయి.

రత్న కూతురికి జడవేస్తూ, ఆ చిన్నపిల్లతో మరాఠీలో మాట్లాడుతోంది. రమేశ్ బయటికి రావటం చూసి:

"నిద్ర పట్టిందా ? ఇక్కడంతా ఒకటే గోల" అంది.

"బాగానే నిద్రపోయాను. డాక్టర్ వచ్చారా ?"

"ఆఁ. వచ్చారు. మళ్లీ ఇపుడే పది నిముషా లవుతోంది బయటకు వెళ్లారు. మళ్లీ ఏడు గంటలకు వస్తారట. రండి! మీరు టిఫిన్ తీసుకుందురుగాని."

ఆశా కళ్లు పెద్దగా చేసుకుని రమేశ్‌వైపే చూస్తోంది.

"అమ్మా! మామయ్యేనా ?"

"అవునమ్మా."

ఆశా మళ్లీ కుతూహలంతో మామయ్య వైపు చూస్తోంది. రమేశుడికి పాపతో ఏమైనా మాట్లాడా లనిపించింది. కాని చిన్నపిల్లలతో మాట్లాడే అలవాటే లే దతనికి. ఇంట్లో తనే చిన్న పిల్లాడు కనుక అందరూ తన్నే కుర్రవాడిని చేసి మాట్లాడించేవారు. ఆఖరికి ఎంతో ప్రయత్నంమీద:

"బడి వదిలిపెట్టారా ?" అన్నాడు.

"ఊఁ!"

మళ్లీ ఇంకేం మాట్లాడాలో తోచక రమేశ్ ఊరుకున్నాడు.

రత్నటిఫిన్, టీ తెచ్చి రమేశుడి ముందుంచింది.

"ఎందుకండి, ఇవన్నీ."

"అలా అనకండి. ముందు తీసుకోండి."

రమేశ్ టీ తాగి లేచేసరికి శేషగిరి వచ్చాడు. రాగానే కరస్పర్శ చేసి:

"కృష్ణ ఎలా ఉన్నాడు ? నువ్వేందు కిలా చిక్కిపోయావ్ ? టిఫిన్ తీసుకున్నావా ? బయటి కెక్కడికైనా వెడదామా ?" అంటూ, ప్రశ్నల వర్షాన్నే గుప్పించేశాడు రమేశ్ మీదకు. కాని, వాటికి జవాబులు ఆశించే స్వభావం కా దతనిది.

"వెడదాం. కాని, నావల్ల మీ పనులకు ఆటంకం కలగకుండా ఉండాలి" — రమేశ్ సంకోచంతో అన్నాడు.

"నా పని కెప్పుడూ కష్టం కలిగించుకోను నేను. నా క్లినిక్‌కే పోదాం పద."

"నాన్నా, నేనూ ?" ఆశా రాగం తీసింది.

రమేశ్, శేషగిరి, ఆశా—ముగ్గురూ గిరగావ్‌లో ఉన్న శేషగిరి ఫార్మసీకి బయలుదేరారు.

రమేశ్ కారులో కిటికీ దగ్గర కూర్చుని సంధ్య వెలుగు ఆవహించిన బొంబాయి—వీధులను చూస్తున్నాడు.

మూడు, నాలుగు అంతస్థులు గల ఇళ్లు మొదట కనిపించాయి. ఒకే మూసలో పోసినట్టున్న ఆ భవనాలలో అందం కాని, వైవిధ్యం కాని, విస్పష్టత కాని కనిపించలేదు. చిక్కటి నలుపు నుండి తయారుచేసినట్టున్న పూరిపాకలు, వాళ్ల వంటింట్లోని రేకు డబ్బాలు, జానెడు చోట్లో గాలికోసం బాల్కనీలో కూర్చున్న ఆడవాళ్లు; చెట్టు చేమ— ఆఖరికి గడ్డి కూడా మొలవని, పార్కు అనిపించుకుంటున్న చోట్లలో ఆడుకుంటున్న పిల్లలు—అంతా చూశాడు రమేశ్.

ఎన్ని భాషలు—ఎన్ని వేషాలు ? అక్కడ లేని దేమిటి ? ఓ చిన్న ప్రపంచాన్నే ఇముడ్చుకున్నట్టుంది—బొంబాయి రమేశుడి కళ్లకు.

శేషగిరి—ఫార్మసీ ముందు కారు ఆగినపుడు రమేశ్ ఈ లోకంలోకి పడ్డాడు. డాక్టరు రాక కోసం ఎదురుచూస్తున్న రోగులు శేషగిరిని చూడగానే లేచి నమస్కారం చేశారు.

శేషగిరి రమేశ్‌ని ఓ కుర్చీలో కూర్చోమని తన పనిలో పడ్డాడు. అన్నీ మరిచి తన్మయత్వంతో తన పని చూసుకుంటున్న శేషగిరిని చూడగానే రమేశ్ అనుకున్నాడు: "ఇతను మంచి డాక్టరు."

శేషగిరికి రాని భాష లేదు.. రోగులతో ఎవరి భాషలో వాళ్లతో తడుముకోకుండా మాట్లాడేవాడు. అరగంట కాకమునుపే ఆశకు విసుగెత్తింది. తండ్రిదగ్గరకు వెళ్లి:

"నాన్నా, నేను ఇంటికి వెడతాను" అంది.

"ఎవరితో వెడతావ్ ?"

"మామయ్యతో."

ఇంకా అపుడే బొంబాయిలోకి అడుగుపెట్టిన రమేశుడితో ఆశను పంపేంత ధైర్యం కలగలేదు శేషగిరికి. అదీగాక, రమేశుడి నిరాసక్తి, పరధ్యానాన్ని శేషగిరి కూడా గమనించాడు. (శేషం)

బెలూన్‌లో ద్వీప యాత్ర

21 వ పేజీ తరువాయి

లనం దీనికి గుర్తు. వెనువెంటనే నావ ద్వీపం వైపుగా రావడం మొదలు పెట్టింది!

ద్వీపానికి మైలు దూరంలో నావ మీద నావికులు మూగి తమనే కుతూహలంగా చూస్తున్నట్లు గమనించారు బెలూన్ ప్రయాణీకులు. వీరు కూడా వారి రాకకోసం ఎదురుచూడసాగారు; తోటిమానవులని కలుసుకుని నెలరోజులు దాటింది గదా అప్పటికి!

ద్వీపం సుమారు నాలుగువందల మీటర్ల దూరం ఉండనగా స్టీమర్ ఆగిపోయింది. లంగరు వేసే ప్రయత్నాలు జరగటం చూడగలిగారు బెలూన్ ప్రయాణీకులు.

స్టీమర్‌లోనుంచి చిన్న పడవ నొకదానిని సముద్రంలోకి దింపి నలుగురు నావికులు, వారి కాప్టెన్ (అతని దుస్తులనిబట్టి కాప్టెన్, అని తెలుస్తోంది) తెడ్డు వేసుకుంటూ బెలూన్‌ని సమీపించారు. త్వరలోనే పడవ తీరం చేరుకుంది.

కాప్టెన్‌తోబాటు, ఇద్దరు నావికులు, ఒక 'క్వార్టర్ మాస్టర్' (Quarter Master) పడవ దిగారు ముగ్గురూ ఇంచుమించు ఒకే విధంగా ఉన్నారు; దట్టంగా ఎదిగిన మీసాలూ, జుట్టూ, పెద్ద మొహాలూ బలమయిన శరీరాలతో. కాని వారి 'అధిపతి'ని గురించి ప్రత్యేకంగా చెప్పవలసిఉంటుంది.

తక్కినవారికన్నా పొడుగ్గా ఉన్నాడు. వయస్సు సుమారు నలభై సంవత్సరాలుంటుంది; ఎత్తుకి తగ్గ లావు; నలుపూ ఎరుపూ కాని జుట్టు; చెంపలమీద కూడా ఏపుగా ఎదిగి ఉంది; ముక్కుతోబాటు ముఖం అంతా వెడల్పుగా, చదునుగా ఉంది; కణతలు రెండూ బొడిపెలు వలె ఎత్తుగా ఉన్నాయి - ఈ బొడిపెల శాస్త్రంలో నైపుణ్యం కలవారయితే ఇతనిది నెమ్మది స్వభావం కాదని చెప్పేవారు.

ఫ్రెడరిక్, అతని సహచరులు వారికోసం నీటి ఒడ్డునే నుంచున్నారు. వారి పడవ ఆగగానే వారిని పలకరించారు. పడవ కాప్టెన్, క్వార్టర్ మాస్టర్, ఫ్రెడరిక్‌నీ, తక్కినవారినీ ప్రత్యభినందించారు.

"అయ్యా, ఏ భాషలో మీకు మా కృతజ్ఞత తెలుపుకోవాలో నాకు తెలియటంలేదు," అన్నాడు ఫ్రెడరిక్ డచ్ భాషలో కాప్టెన్‌ని ఉద్దేశించి.

రాము: ఏమయ్యా? నీ పేరు జోకులరావు అన్నావు కదా? ఒక్క విట్టూ వెయ్యవేమ్?

జో. రా.: చెప్పానుగా; నా పేరు జోకుల రావని.

ఎస్. టి. ఆర్. (మద్రాసు)

అతనికి అర్థంకాలేదు కాబోలు, తల ఇటూ అటూ ఆడించి, చేతులు ఎగరవేసి, చివరికి "వీ ఆర్ ఇంగ్లీష్ మెన్" అన్నాడు. (ఇది ఫ్రెంచి భాషలో వ్రాసిన నవలకి అనువాదం కాబట్టి మూలంలో ఉన్న వాక్యమే ఇవ్వబడింది — సం॥)

"మావద్దకి వచ్చినందుకు మీకు మా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము," అన్నాడు పాల్ ఇంగ్లీషులో.

"అయ్యా, ఏదో కష్టంవచ్చి మీరీ ద్వీపంమీద దిగబడిపోయి ఉంటారని అనుకున్నాను..." అన్నాడు కాప్టెన్ బొంగురుపోయిన గొంతుకతో! మీదే దేశం?"

"డచ్ వారం" ఫ్రెడరిక్ చెప్పాడు.

"హాలండ్ నుంచి బెలూన్‌లో ఇంతదూరం వచ్చారా?" అని అరిచాడు కాప్టెన్ "ఆశ్చర్యంగా ఉందే! ..ఎందుకో అడగవచ్చా!"

"మీ ప్రశ్నలన్నిటికీ సమాధానం ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాము కాని ముందు మమ్మల్ని ఒక ప్రశ్న అడగనివ్వండి అన్నాడు ఫ్రెడరిక్. "ఈ ద్వీపం సరిగ్గా ఎక్కడుందో చెప్పగలరా?"

ఫ్రెడరిక్ ప్రశ్నకి జవాబు కాప్టెన్ కాదు ఇచ్చింది - క్వార్టర్ మాస్టర్.

"అయ్యా, మనం 50 డిగ్రీల ఉత్తరం తులాంశము, 60 డిగ్రీలు తూర్పు అక్షాంశము, ఒఖోట్‌స్క్ గల్ఫ్ దగ్గరున్న పరముషిర్ ద్వీపం మీద ఉన్నాము."

అప్పుడు వాన్ ఎగ్‌బర్గ్ 'కాంయిటర్' (బెలూన్ పేరు) యాత్ర వివరాలు టూకీగా చెప్పాడు. అయితే, ఈ పెద్ద కాప్టెన్ బెలూన్‌యాత్ర ఎంత సాహసమయినదో గుర్తించినట్లు కనిపించకపోవడం ఫ్రెడరిక్‌కి కొంచెం ఆశ్చర్యం కలిగించకపోలేదు. అతని సమాధానాలు చాలా చప్పగా ఉన్నాయి; ఒక నావ కాప్టెన్ పదవిలో ఉన్నవాడి మాటలవలె లేవు.

అతను బెలూన్ పరిశీలించి చూశాడు కాని అతని ధోరణి ఏదో కొత్త వస్తువుని వింతగా చూసేట్టుగా ఉన్నదితప్ప లోకజ్ఞానం అట్టే ఉన్నట్టు కనిపించలేదు.

"అయ్యా!" అన్నాడు చివరికి, "మీరు నిజంగా గట్టివారే! కేవలం ఇటువంటి 'మెషిన్' (Machine)లో సముద్రాలను దాటగలిగారంటే ఆశ్చర్యంగానే ఉంది! కానైతే, గాలి వీచినప్పుడు కదా మీరు ప్రయాణాం సాగించగలిగేది?"

"అవును, కాని మేము ఎక్క

దేశ రక్షణకై ఆయుధాలు
ఎంత అవసరమో ఉత్పత్తి కూడా అంత అవసరమే!

బెలూన్‌లో ధ్రువయాత్ర

కున్నామో సరిగ్గా తెలుసుకున్న తర్వాత బయలుదేరుదామను కున్నాము-తూర్పువైపుగా, సైబీరియా మీదుగా పోదామను కుంటున్నాము" అని సమాధానం ఇచ్చాడు ఫ్రెడరిక్.

"వాలకం చూస్తే ఇవాళ కదిలేట్టు లేరనిపిస్తోంది."

"అనిపించటం ఏమిటీ, కదలలేము."

"నేనూ ఈ రోజుకి ఇక్కడే ఆగిపోతాను అదుగో ఆ కనిపించే నావ నాదే! అందులో సరదాకి తిరుగుతూ ఉంటాను. మీరు కూడా కలిశారు కాబట్టి రెండురోజుల దాకా ఉండి పోదామనుకుంటున్నాను. నేను ఇంగ్లీషువాడిని; మా ఊరు అసలు యార్క్ (york) కాని ప్రస్తుతం శాన్‌ఫ్రాన్‌సిస్కోలో ఉంటున్నాను.

"నా పేరు యడ్వర్డ్ బుర్లెట్. ఆస్తిపాస్తుల విషయంలో నాకేవిధమయిన లోటూ లేదు" అని చిరునవ్వు నవ్వు కున్నాడు. "సర్లెండీ, కాని ఇక్కడి నుంచి నికోలెయిన్స్క్ మీదుగా ఇంటికి పోతున్నాను."

"నిజంగా మీ పరిచయం కలిగినందుకు చాలా సంతోషంగా ఉంది," అన్నాడు ఫాన్‌ఎగ్‌బర్గ్.

"నాకూ అలాగే ఉందనుకోండి. మా నావికులందరూ అలసిపోయి ఉన్నారు. ఈ రోజు విశ్రాంతి తీసుకుంటారు. రేపు మాతో భోజనం చేస్తారా ?"

"గాలి వీచకుండా ఇలాగే ఉంటే-అంతకు మించినదేముంది? మీరు చెప్పిన వేళకి మీ నావ మీదికి వచ్చేస్తాము!" అని జవాబిచ్చాడు ఫ్రెడరిక్.

"అలాగే...పోనీ ఇవాళ సాయంత్రమే వస్తారా ... సరే, ఇక్కడే ఉంటాగా, తర్వాత చూసుకుందాము!"

కాప్టెన్‌ని పడవదాకా సాగనంపి, సెలవు తీసుకున్నారు.

"ఈ నావ అధిపతి తమాషా మనిషి!" అన్నాడు ఫ్రెడరిక్ బెలూన్ పెట్టె చేరిన తర్వాత.

"నన్నడిగితే, చదువూ-సంధ్యా లేని వాడిలా ఉన్నాడు" అన్నాడు పాల్.

"కాలిఫోర్నియా పెద్దమనిషి కన్నా జయిలు తప్పించుకు వచ్చిన దొంగలా ఉన్నాడు!"

"ఏమో కాని, అతని పోలిక నచ్చలేదు" అన్నాడు మారిస్.

"అబ్బాయిలూ, బెరడునిబట్టి చెట్టు ఎలా ఉంటుందో చెప్పడం కష్టం అన్నారు. ఈ మనిషి సంస్కారం లేనివాడే కావచ్చు కాని దుర్మార్గుడనటానికి వీల్లేదుకదా! నాకేమో అతని ఆహ్వానంలో దురుద్దేశం కనిపించలేదు. అదీకాక మన మున్న పరిస్థితికి దాన్ని నిరాకరించటం మర్యాద కాదు" అన్నాడు ఫ్రెడరిక్.

"అంతే!" అని సమాధానమిచ్చాడు పాల్.

"ఈ లార్డుగారు మంచి విందే చేసేట్టున్నాడు. ఇంతలోపల గాలి వీచి మనం వెళ్లిపోకపోతే..."

ఆ తర్వాత రెండు గంటలూ విశేషమేమీ లేకుండానే గడిచాయి. నావలో కూడా సంచలనమేమీ కనిపించలేదు. కాని, మన ప్రయాణికులు భోజనం చేస్తూ ఉండగా పెద్ద పెద్ద కేకలు వినిపించాయి. ఇవి సముద్రం వైపు నుంచే వస్తున్నట్లున్నాయి. అతి ప్రమాదంలో ఉన్నవారి ఆర్తనాదాలవలె ఉన్నాయి. అందరూ భోజనం బల్ల వదిలి బయటికి పరుగెత్తారు.!

(ఇంకా ఉంది)

న్యూఢిల్లీ లేఖ

7—వ పేజీ తరువాయి

హోదాతో 'ప్రకటనలూ, ప్రసంగాలూ' చేశామన్నారు.—

అంటే, ప్రతిపక్షంవారు దీనిద్వారా మరొక్క అవకాశాన్ని పుంజుకున్నారు ఈసారినించి వారు ప్రధానిని "అయ్యా! తమరు చేసే ఈ ప్రకటన మీ వ్యక్తిగతమైన హోదాలోనా లేక ప్రభుత్వం తరఫునా ?" అని అడుగవచ్చును

దీన్నిబట్టి హిందీవాదుల ప్రభావం ఎంత గట్టిదో గ్రహించవచ్చును. పదేళ్ళ గడువు మాట అంటారా? ఆ పదేళ్లు అయ్యేవరకు ఇంగ్లీషు స్థాయి పూర్తిగా నీళ్ళుగారిపోయి అదీ హిందీ ప్రమాణంలోకి దిగజారి, పోగలదని ఆశ-ఇంతకంటే ముఖ్యమైన సంగతి ఏమిటీ అంటే "హిందీ భాషేతరులారా! మీరు హిందూదేశపు ఆర్థిక రాజకీయ జీవితంలోని సంచలనాన్ని పంచుకోదల్చుకుంటే హిందీ నేర్చుకోనండి" అని అడగటమే !

ఇక శ్రీ నెహ్రూగారి హామీలు: అవి ప్రభుత్వం తరఫునే అవనీండి లేదా వ్యక్తిగతమే గానీండి, బిల్లులో లేనప్పుడు వాటికి విలువ ఎక్కడ వుంటుంది ? కోర్టుకి వీటితో ప్రసక్తి ఎలా ఉంటుంది ?


ఈ బిల్లును గమనిస్తే నాకు వెనుకటికి ఇంగ్లాండులో ఛాంబర్లేన్ ప్రధాన మంత్రిత్వం జ్ఞాపకం వస్తున్నది.

'మా హయాంలో శాంతి' అన్నాడు ఛాంబర్లేన్ మహాశయుడు. అలాగే మన హోం మంత్రిగారు కూడా హిందీ ఇంపేరియలిస్టులకు తలఒగ్గి తాను వున్న నాలుగు రోజులు శాంతిని సాధించారు కాని, ఈ ప్రశాంతలబోత్సుగా కొద్ది రోజులే నిలుస్తుందని బుజా చేయవచ్చును.

దక్షిణ భారతం మాట అటుంచి—దీనికి అసలు వ్యతిరేకత బెంగాల్ రాష్ట్రంనుంచి వస్తుంది వాళ్ళ నెత్తిన ఈ హిందీ రుద్దుకోరు వెనుక తూర్పు పాకిస్తాను ఉర్దూ విషయంలో చేసిన ఆందోళన లాంటిదే బెంగాల్ చేయవచ్చును

ఒకవంక గాలిబ్‌కు స్మారక చిహ్నాలు కడుతున్నారుగాని, వేరొకప్రక్క 'ఉర్దూ'ను సమాధి చేస్తున్నారు. అదీగాక అధిక సంఖ్యాకంగా ముస్లిములు హిందీ ప్రాంతాలలో ఉంటున్నారు. వారు బ్రతకాలి అంటే హిందీ నేర్చుకోవల్సిందే

ప్రధాని పొగడ్తలతో ప్రాణం పోసుకోలేక ఉర్దూ కొద్ది రోజుల్లోనే అంటే 20 సం. లలో రూపుమాసి పోవచ్చును. ★


STUDIO Roopkala
నేడే చూడండి
వాల్టా ప్రొడక్షన్సు
పరువు-ప్రతిష్ఠ
కథ,స్క్రీన్‌ప్లే,డైరెక్షన్
మానాపురం అప్పారావు
నిర్మాత
జూపూడి వెంకటేశ్వరరావు
ఆంధ్ర, సీడెడ్, నైజాం

అవీ - ఇవీ - అన్నీ

11-వ పేజీ తరువాయి

పెట్టు వేసివుంది. అనిశెట్టి వ్రాసిన "చిగురాకుల— ఊయలలో"— అనే పాట వాహినీ స్టూడియోలో కృష్ణకుమారితో చిత్రీకరించారు. షూటింగ్ పూర్తి అయింది. రీ—రికార్డింగ్ ప్రారంభించారు. బహుశా ఈనెల మూడవ వారంలో విడుదల కావచ్చు.

ఈ చిత్రంలో జగ్గయ్య, కాంతారావు, గుమ్మడి, రమణారెడ్డి, రాజబాబు, కాకరాల, మిక్కిలినేని, వై. వి. రాజా, కృష్ణకుమారి, రాజశ్రీ, శాంత కుమారి, బాలసరస్వతి మొదలగువారు నటించారు.

దర్శకుడు : తాపీ చాణక్య; మాటలు : ఆత్రేయ; పాటలు : ఆత్రేయ, అనిశెట్టి, అంజనేయశాస్త్రి (ఈ చిత్రం అసోసియేట్ దర్శకుడు) సంగీతం : గోవర్ధన్; ఛాయ : అన్నయ్య; నిర్మాతలు : సత్యం, శంజుందన్.

లక్షాధికారి-ఔట్ డోర్

రవీంద్రా ఆర్ట్సు ప్రొడక్షన్సువారు వారి ప్రథమ చిత్రం "లక్షాధికారి"ని త్వరలో పూర్తిచేసి విడుదల చేయనున్నారు. పది రీళ్లకుపైగా పూర్తి అయింది. నాలుగు పాటలు రికార్డింగ్‌చేసి చిత్రీకరించారు. ఇంకో రెండు పాటలకు రికార్డింగ్ జరిపారు.

ఈ చిత్రంలో రామారావు, గుమ్మడి, రేలంగి, కృష్ణకుమారి, గిరిజ, బుష్యేంద్రమణి మొదలగు వారున్నారు. మాటలు : వార్ల చిరంజీవి, పాటలు: ఆరుద్ర, కొసరాజు, సి. నారాయణరెడ్డి; సంగీతం : టి. వి. చలపతిరావు, ఛాయ : సి. నాగేశ్వరరావు, కళ: కృష్ణరావు; నృత్యం : చిన్నిసంపత్, దర్శకుడు: వి. మధుసూదనరావు; నిర్మాత : తమ్మారెడ్డి కృష్ణమూర్తి.

అనురాగం

ఈమధ్య బి. గోపాలం—జమునారాణిల యుగళగీతం ఒకదానిని అనురూపావారు రికార్డుచేశారు. హరనాథ్, వాసంతి చిత్రీకరణలో పాల్గొంటారు.

ఈ చిత్రంలో ఇంకా భానుమతి, జి. వరలక్ష్మి, జానకి, గిరిజ, ఛాయాదేవి, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య, చలం, కె. వి. యస్. శర్మ, వై. వి. రాజా, మోహన్‌దాస్ మొదలగువారు నటిస్తున్నారు.

దర్శకుడు : రామినీడు, సంగీతం : పెండ్యాల; మాటలు : ఆత్రేయ; పాటలు : ఆత్రేయ, మల్లాది రామకృష్ణశాస్త్రి, కొసరాజు, సి. నారాయణరెడ్డి, ఛాయ : సి. నా గే శ్వ ర రా వు; కూర్పు : యం. యస్. ఎస్. మూర్తి; కళ : రాజేంద్రకుమార్, నృత్యం : చిన్నిసంపత్, స్టూడియో : వాహినీ; నిర్మాతలు : డి. సూర్యనారాయణ, టి. హనుమంతరావు.

విష్ణుమాయ

శ్రీ వెంకట్రామా ఫిలింస్‌వారి "విష్ణుమాయ" చిత్రం పూర్తి అయింది. ఈ నెల ఆఖరున విడుదల చేయడానికి నిర్మాతలు కృషిచేస్తున్నారు.

ఈ చిత్రంలో కృష్ణకుమారి, జయంతి, కాంతారావు, రాజనాల, రఘురామయ్య, మిక్కిలినేని, సత్యనారాయణ, కస్తూరి శివరావు, రాజారెడ్డి మొదలగువారు నటించారు.



1963 లో 'మద్రాసు శ్రీ'గా ఎన్నికైన ప్రొఫెసర్ ఎమ్. రాజారావు. ఈయన జన్మస్థలం హైదరాబాద్. ప్రస్తుతం సినిమాలలో నటిస్తున్నారు. పద్మినీ పిక్చర్స్ "పెంపుడు కూతురు"లో స్టంటు మాస్టరుగా పనిచేశారు. ఇంతేకాక అనేక చిత్రాలలో సహాయ పాత్రలనుకూడా పోషిస్తున్నారట.

రచన— గబ్బిట వెంకటరావు; సంగీతం— మల్లేశ్వరరావు; ఛాయ : జాగీర్‌దార్; కళ : వాలి; కూర్పు: యం. బాబు, దర్శకుడు : నందూరి నమ్మాళ్వార్.

గురువును మించిన శిష్యుడు

విఠల్ ప్రొడక్షన్సువారి చిత్రం "గురువును మించిన శిష్యుడు" ఈ నెలాఖరున ప్రారంభిస్తున్నట్లు విఠల్ ప్రొడక్షన్సు అధినేత, నిర్మాత, దర్శకుడు : బి. విఠలాచార్య తెలియజేశారు.

ఈ జానపద చిత్రంలో కాంతారావు, రాజనాల, మొదలగువారుంటారు. రచన : జి. కె. మూర్తి; ఛాయ: రవికాంత నగాయిచ్.

లారీ డ్రైవరు


కౌసల్యా ప్రొడక్షన్సువారు తమచిత్రం "లారీ డ్రైవర్"ను త్వరలో పూర్తిచేసి జూన్‌నెలలో విడుదల చేయనున్నారు. ఇప్పటికి సుమారు ఎనిమిది రీళ్లకు పైగా పూర్తి అయింది.

మాటలు, పాటలు : ఆరుద్ర; సంగీతం : కోదండపాణి, దర్శకులు : విశ్వనాథ్ అండ్ శ్రీ. రామచంద్; నిర్మాతలు : యస్. భావనారాయణ అండ్ పి. సి. బాలకృష్ణరాజు.

ఈ చిత్రంలో జగ్గయ్య, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, బి. సీతారాం, జమున, రాజశ్రీ, జా. శ్రీరంజని, సురభి బాలసరస్వతి, లక్ష్మీకాంతం మొదలగువారున్నారు.

పీటలమీద పెళ్ళి

బి. ఆర్. ప్రొడక్షన్సు పేరిట కీ. శే. ఘంటసాల బలరామయ్యగారి కుమారుడు కృష్ణమూర్తి దర్శకత్వం వహిస్తున్న "పీటలమీద పెళ్ళి" చిత్రం పూర్తికావచ్చింది. ఈ చిత్రంలో జగ్గయ్య, రమణమూర్తి, చలం, గుమ్మడి, రమణారెడ్డి, కృష్ణకుమారి, జానకి మొదలగువారు నటిస్తున్నారు. సంగీతం : అశ్వత్థామ; స్టూడియో : ఫిలింసెంటర్.



జపాన్ నటి మిత్సుకోమాకి.

అవీ ఇవీ అన్నీ

భ క్త రా మ దా సు

వి యస్ ఫిలింవారి "భక్తరామదాసు" చిత్రం తిరిగి ప్రారంభించబడ్డది మొదటిలో యడవల్లి లక్ష్మీనారాయణ రచయితగా ఈ చిత్రానికి పనిచేశారు సముద్రాల పర్యవేక్షణ చేశారు మల్లాది సత్యనారాయణ ప్రస్తుతం మాటలు వ్రాస్తున్నారు

రామదాసు చరిత్రలోని పాటలనే రామదాసుకు కబీర్‌కు ఉంచారు కొన్ని పాటలను సముద్రాల రాఘవాచార్య వ్రాశారు సంగీతం అశ్వత్థామ, కళ తోట; ఛాయ ప్రసాద్, నిర్మాణం—దర్శకత్వం సంగీత పర్యవేక్షణ వి నాగయ్య

కబీర్ పాడవలసిన పాటలను ఇప్పటికి ఆరింటిని మహ్మద్ రఫీ చేత తెలుగులో పాడించడం ఒక ప్రత్యేకత

ఈ చిత్రంలో నాగయ్య, కన్నాంబ, గుమ్మడి, పి యస్ ఆర్, లింగమూర్తి, రమణారెడ్డి, వసల సూర్య చంద్రరావు, రామశర్మ, ఏ వి సుబ్బారావు, సూర్యకుమారి, ప్రభావతి, ఋష్యేంద్రమణి మొదలగువారు నటిస్తున్నారు

వీరుగాక "గెస్టు ఆర్టిస్టులు"గా నాగేశ్వరరావు, రామారావు, శివాజీగణేశన్, రేలంగి, అంజలీదేవి నటిస్తున్నారు

ఈ నెలలో భారీఎత్తున ఒకదాని వెంట ఒకటి సెట్సు వేసి త్వరలో పూర్తిచేసి విడుదల చేయాలని నిర్మాత కృషిచేస్తున్నారు

ఈడూ-జోడూ రీ-రికార్డింగ్

అనుపమావారి తాజా చిత్రం "ఈడూ—జోడూ" సెన్సారు అయింది

ఈ నెలలో విడుదలఅయ్యే చిత్రాలలో ఇదొకటి ఈ చిత్రంలో జగ్గయ్య, జమున, చలం మణిమాల, గుమ్మడి, హేమలత, రమణారెడ్డి, చదలవాడ, సూర్యకాంతం అల్లురామలింగయ్య, మొదలగువారు నటించారు రచన · పినిసెట్టి, సంగీతం : పెండ్యాల, నిర్మాత—దర్శకుడు · తిలక్

కొడైకెనాల్‌కు భానుమతి

వేసవిలో రెండు మాసాలు విశ్రాంతి తీసుకొనుటకుగాను భానుమతి కొడైకెనాల్‌కు ఈ నెల 6వ తేదీని బయలుదేరి వెళ్ళింది


కొడుకులు--కోడళ్లు

మధు పిక్చర్సువారు "కొడుకులు— కోడళ్ళు" చిత్రాన్ని పూర్తిచేస్తున్నారు. ఈ చిత్రంలో శివాజీ గణేశన్, సావిత్రి, రాజసులోచన, కన్నాంబ, యస్ వి రంగారావు మొలదగువారున్నారు.

దర్శకుడు : భీమ్‌సింగ్, సంగీతం : సామర్తి మాటలు, పాటలు : శ్రీశ్రీ

త ల్లి లే ని పి ల్ల లు

పి సుబ్రహ్మణ్యం సమర్పించు రాయల్ ఫిలింస్‌వారి "తల్లిలేని పిల్లలు" చిత్రం పూర్తి అయింది మాటలు, పాటలు అనిశెట్టి, సంగీతం : కె వి మహాదేవన్ అండ్ జీవన్, నిర్వహణ . రావూరి వీరాస్వామి



"చదువుకున్న అమ్మాయిలు"లో పద్మనాభం, ఇ. వి. సరోజ

ఈ చిత్రంలో శ్రీరాం, టి ఆర్ రామచంద్రన్, తంగవేలు, వీరప్ప, టి కె రామచంద్రన్, పండరీబాయి, యం ఎన్. రాజం, రాగిణి, ముత్తులక్ష్మి, హెలెన్, బేబి ఉమ మొదలగువారున్నారు

రాజాధిరాజు కథ

కావ్యశ్రీవారు "రాజాధిరాజు కథ" చిత్రాన్ని పూర్తిచేస్తున్నారు ఈ చిత్రంలో యం. జి, రామచంద్రన్, నంబియార్, వీరప్ప, చక్రపాణి, పద్మిని, లలిత మొదలగు వారున్నారు మాటలు అనిసెట్టి, పాటలు : ములుకుట్ల, రాజశ్రీ, సంగీతం · కళ్యాణం, నిర్వహణ ములుకోట్ల సుబ్రహ్మణ్యం

ము గ్గు రు మి త్రు లు

జోయ్‌శ్రీవారి "ముగ్గురు మిత్రులు" చిత్రం త్వరలో పూర్తిచేసి విడుదల చేయాలని నిర్మాత సంగిన భాస్కరరావు కృషిచేస్తున్నాడు. మాటలు· రామచంద్, పాటలు ఆరుద్ర, సంగీతం · కోదండపాణి

ఈ చిత్రంలో అంజలీదేవి, దేవిక, ఇ వి సరోజ, యస్ వి రంగారావు, జెమిని గణేశన్, యం ఆర్ రాధా మొదలగువారు నటించారు.

పెం చి న ప్రే మ

ఎ. వి ఎం వారు నిర్మించిన "ఒణ్ణా" అనే తమిళ చిత్రాన్ని "పెంచిన ప్రేమ" అను పేరుతో శ్రీ కృష్ణసాయి ఫిలింస్‌వారు తెలుగులోనికి డబ్ చేశారు. తమిళదేశంలో హిట్ అయిన ఈ చిత్రములో ముఖ్య పాత్రధారులు ఎస్ వి. రంగారావు, భానుమతి, జానకి, హరనాథ్ మొదలగువారు. డబ్బింగులో కూడా పై వారే వారివారి పాత్రలకు మాట్లాట్టం, చెప్పుకోతగ్గ విషయం ఈ చిత్రాన్ని త్వరలో విడుదల చేస్తారు

రా జ శ్రీ

బేబి కుసుమకుమారి ప్రస్తుతం తెలుగు, **తమిళ, కన్నడ ఫిలిం పరిశ్రమలో రాజశ్రీ అనే** మారుపేరుతో ఒక స్థాయి సంపాదుకున్న విషయం పాఠకులకు విదితమే ఎం వి రామన్ దర్శకత్వం నిర్వహించబోతున్న ఫిలింస్థాన్ చిత్రంలోను, మరి రెండు హిందీ చిత్రాలలోను కూడా నటించబోతోంది రాజశ్రీ ఈ మధ్య క్రీమ్‌కలర్ అంబాసిడర్ కారు కొన్నది బహుశా ఆ రంగు ఆమెకు ఇష్టమేమో

ఆ ప్త మి త్రు లు

రాజరాజేశ్వరి ఫిలిం కంపెనీవారి తాజా చిత్రం ఆప్తమిత్రులు పూర్తి అయింది. రచన : సముద్రాల (జూ), సంగీతం ఘంటసాల; ఫొటోగ్రఫీ : లక్ష్మణగోరే, దర్శకుడు కె బి నాగభూషణం

ఈ చిత్రంలో ఎన్ టి రామారావు, కాంతారావు, రేలంగి, మిక్కిలినేని, లంక సత్యం, కృష్ణకుమారి, రాజసులోచన, కన్నాంబ, ఋష్యేంద్రమణి మొదలగువారు నటించిన ఈ చిత్రం మే చివరన విడుదల కావచ్చు.

వరలక్ష్మి పిక్చర్స్

'ఆప్తమిత్రులు' విడుదల అయిన వెంటనే ఆ చిత్ర దర్శకుడు కె బి నాగభూషణం వరలక్ష్మి బేనర్ క్రింద తమిళ చిత్రాన్ని నిర్మించడానికి స్క్రిప్టు పని పూర్తిచేశారు ఈ చిత్రంలో ఎం జి రామచంద్రన్, బి సరోజాదేవి మొదలగువారు నటిస్తారని తెలుస్తోంది సంగీతం : కె. వి. మహదేవన్

అరుణాచల ప్రొడక్షన్సు

అరుణాచలం వారి తెలుగు చిత్రం మూడు రీళ్లకు పైగా అయింది ఈమధ్య కొసరాజు వ్రాసిన పాటను సుశీల అండ్ పార్టీతో రికార్డింగ్ జరిపారు. కథ, దర్శకత్వం ఏ కె వేలన్; అసోసియేట్ : గౌతమ్, మాటలు పినిశెట్టి; సంగీతం టి వి. చలపతిరావు, ఫొటోగ్రఫీ వై. వి. సత్యనారాయణ; కళ : ముత్తు



వధువు, చి॥ విశ్వనాధరెడ్డి



సౌ॥ శారద—వరుడ

ఫిలిం ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ బి నాగిరెడ్డి తమ కుమారుడు చి. విశ్వనాధరెడ్డికి ఢిల్లీ వాస్తవ్యుడు యన్ ఆర్ రెడ్డి కుమార్తె సౌ శకుంతలతోను, తమ కుమార్తె సౌ శారదను, ఓరుపత్తూర్ న్యాయవాది కె. జయరామ రెడ్డి కుమారుడు చి కేశవచంద్రారెడ్డికి ఇచ్చి, ఈ నెల ఐదవ తేదీన మద్రాసులో వివాహాలు జరిపారు

ఈ చిత్రంలో ఎన్ టి. రామారావు, పద్మనాభం, రమణారెడ్డి, సీతారాం, వై వి రాజు, దేవిక హేమలత, రమాదేవి, అరుణశ్రీ మొదలగువారు నటిస్తున్నారు ఈ చిత్రాన్ని ఆగస్టు 15 వ తేదీని విడుదల చేయాలని నిర్మాతలు కృషి చేస్తున్నారు

శేఖర్ ఫిలింస్


శేఖర్ ఫిలింస్‌వారు "గొల్లభామ" చిత్రాన్ని నిర్మించబోతున్నారు సుమారు 12 సంవత్సరాల క్రితం హిట్ అయిన చిత్రాన్ని తిరిగి నిర్మిస్తున్నారు నిర్మాత — దర్శకత్వం సోమశేఖర్

ఆవీ ఇవీ అన్నీ

మాటలు *సముద్రాల (జూ), పాటలు సి నారాయణరెడ్డి, సంగీతం టి వి రాజు; కళ నాగేశ్వరరావు; నృత్యం వెంపటి పెదసత్యం, కూర్పు నీరస్వ

ఏప్రిల్ 10 వ తేదీని అరుణాచల స్టూడియోలో పూజజరిగింది సుప్రభాతం ఘంటసాల, భూపతి చంపితిన్ పైరుగాలి వీచింది — పైటకొంగ తొలగింది —సుశీల పాడారు

కథానాయకుడుగాఎన్ టి రామారావు నటిస్తారు సెట్సు మీదకు జూన్ నెల ఆఖరులో వెళ్తారు



'ఏరవు' - ప్రతిజ్ఞలో ఒలం

చక్రధారీ పిక్చర్సు

చక్రధారీ పిక్చర్స్‌వార వారి ప్రథమ చిత్రాన్ని త్వరలో ప్రారంభించనున్నారు కథ, మాటలు కొప్పరి, సంగీతం టి వి రాజు, దర్శకత్వం వేదాంతం రాఘవయ్య, నిర్మాతలు వై వీరయ్య; వై సుబ్బారావు

ఈ చిత్రంలో జగ్గయ్య, కృష్ణకుమారి, పద్మనాభం, మీనాకుమారి మొదలగువారు నటిస్తున్నారు

గోకుల్ ప్రొడక్షన్సు

పై ప్రొడక్షన్స్‌వారు వారి తాజా చిత్రం "తిరుపతమ్మ కథ" ను ఎది రీళ్లకు పైగా తీశారు. షూటింగు జోరుగా జరుగుతూంది మొత్తం ఆరు పాటలను రికార్డింగ్ చేశారు మూడు పాటలను పిక్చరైజ్ చేశారు

కథ, మాటలు బొల్లిముంత శివరామకృష్ణ, సంగీతం . పామర్తి, కెమెరా రామచంద్ర; స్టూడియో ఫిలిం సెంటర్, కూర్పు జి డి జోషి, దర్శకుడు బి ఎస్ నారాయణ; నిర్మాత దోనేపూడి కృష్ణమూర్తి

ఎన్ టి రామారావు, గుమ్మడి, రమణారెడ్డి సత్యన్నారాయణ, చదలవాడ, వై వి రాజు, మిక్కిలినేని, రామకోటి, కృష్ణకుమారి, రాజసులోచన, సూర్యకాంతం, హేమలత, బాలసరస్వతి, ఛాయాదేవి, జయలక్ష్మి మొదలగువారు నటిస్తున్నారు.

పద్మజా ప్రొడక్షన్సు

పద్మజా ప్రొడక్షన్స్‌వారు వారి తొలి చిత్రాన్ని మెజిస్టిక్ స్టూడియోలో ప్రారంభించారు మొదటి సెట్టులో సుమారు 12 కాల్‌షీట్సు పనిపూర్తి చేశారు ఈ సెట్సులో ముక్కామల, చదలవాడ, రాజబాబు, బాలసరస్వతి, కనకం లక్ష్మీకాంతం, సుచిత్ర (దర్శకుని కుమార్తె) పాల్గొన్నారు వీరుగాక, ఎస్ వి రంగారావు, రేలంగి, చలం, సత్యన్నారాయణ, హరనాథ్, గిరిజ మొదలగువారున్నారు

ఇంకా శ్రీమతి పి భానుమతిని విజయాగాను, ఎన్ టి రామారావును శివాజీగాను నిర్మాతలు బుక్ చేయనున్నట్లు తెలుస్తోంది

ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం పెండ్యాల సుబ్బారావు, సంగీతం ఎస్ రాజేశ్వరరావు ఫోటోగ్రఫీ అదీ ... రాసిలు

నాగేంద్రా ప్రొడక్షన్సు

పై ప్రొడక్షన్స్‌వారు "వాసవీ కన్యకాపరమేశ్వరి కథ" ను నిర్మిస్తున్నారు. కథ, మాటలు తాపీ ధర్మారావునాయుడు, పి ఆర్ కౌండిన్య, సంగీతం . టి వి రాజు, కళ వాలి, బి ఎస్ కృష్ణ, ఫొటోగ్రఫీ సి. నాగేశ్వరరావు, కూర్పు కె ఎ మరా డ్; దర్శకుడు తాపీ చాణక్య, నిర్మాత నాగేంద్రరావు.

ఈ చిత్రంలో ఎస్ వి రంగారావు, రేలంగి, రాజనాల, సి ఎస్ ఆర్ , కాంతారావు, హరనాథ్, రామకృష్ణ, పద్మనాభం, ధూళిపాళ, ప్రభాకరరెడ్డి, వంగర, బొడ్డపాటి, రామకోటి, రాజబాబు, మాస్టర్ నాగరాజు, జి వరలక్ష్మి, సంధ్య, గిరిజ, సూర్యకాంతం, బేబి రమా మొదలగువారు నటించనున్నారు.

సి డి. ★

ప్రతివారం ఆంధ్రదేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు



అశోకా శాండల్

అశోకా శాండల్ పుడ - ఫేస్ - టాల్కం -
అల్పర్పస్ - పౌడర్సు చర్మ సౌందర్యమును
బహిర్గత మొనరించును చర్మ వ్యాధులను
నివారించును

విజయా
కెమికల్సు
వేపేరి
మద్రాసు-7



మహాత్ముల వరప్రసాదము

బొల్లికి ఉచిత వైద్యము

స్వ్రతిత నెం 1 మరియు నెం 2 వాడి తెల్లమచ్చలను పోగొట్టండి ప్రజలలో ప్రచార నిమిత్తం వేయి రోగులకు నెం 1 మందు ఉచితముగా ఇవ్వబడును ప్రకటనల ఖర్చుల కొరకు నెం 2 మందుకు రు 3/- తీసుకొనబడును

Pt Shyam Sundar Mathur
Vaidya, P O Lalbhigha(Gaya)

కోమల శరీరమునకు మెరుగు...
మనోరమ్యమైన సువాసన...

పంకజ్
సాండల్ టాయ్‌లెట్ సోప్

పంకజ్ • సాండల్ తన మనోరమ్యమైన సువాసనతో మిమ్మిలిని ఉల్లాసపరిచి మీ కోమల శరీరమునకు మెరుగునిచ్చుచున్నది

పంకజ్ సోప్స్ &
ఆయిల్ మిల్స్, కొచ్చి.



ASP/TI-11 TEL



తుషార్‌తో వండిన పదార్థాల రుచి ఇంట్లో అందరికీ యిష్టమే

తుషార్ వనస్పతిలో వున్న అ ప్రత్యేకమైన రుచి వల్ల అది కుటుంబాని కంతకూ యిష్టమైన పదార్థమైంది తుషార్‌తో చేసిన వంటకాలు ఎక్కువ రుచిగా వుండటమేగాక పుష్టికరం కూడా. ఎందుకంటే తుషార్‌లో ఎ,డి విటమినులు వున్నాయి రుచికరమైన భోజనంకోసం తుషార్‌ను వాడండి!

తుషార్

వనస్పతిలో ఎ, డి,
విటమినులు వున్నాయి.

తుంగభద్రా ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra PatrikaPress 6 & 7, Thambuchetty Street
Madras-1. Chief Editor ; S. Sambhu Prasad.


Remy